Vol: I
No: 5

24th March, 1967.
(Friday).
3rd Chaitra, 1889 S. E.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

CONTENTS


| | Pages |
|---|---|
| Short-notice Question and Answer | 179 |
| Adjournment motions: | |
| *re:* Communal riots in Nizamabad (disallowed.) | 195 |
| *re:* Harrasment of the families of Jan Sangh workers. (disallowed.) | 198 |
| Papers laid on the Table: | |
| *re:* Annual Report of M/s Praga Tools for 1965-66. | 200 |
| *re:* Amendment to the Andhra Irrigation works (Levy of Compulsory Water Cess) Rules, 1956. | 200 |
| *re:* Rules made under Sec. 69 (1) of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Acts, 1959. | 200 |
| Government Bill: | |
| The Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967 (introduced.) | 202 |
| Business of the House. | 203 |
| Motion on Address by the Governor: (discussion-not concluded.) | 203-252 |


PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS, AMIRPET, HYDERABAD-16.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

OFFICIAL REPORT

---

*Fifth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly.*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 24th March, 1967.

The House met at Half Past Eight of the Clock.

*[Mr. Speaker in the Chair]*

### SHORT NOTICE QUESTIONS AND ANSWER.

COLLECTIONS MADE UNDER THE ADDITIONAL LAND REVENUE ASSESSMENT ACT.

S. No. 1–A

S.No.Q. 54–B: Sarvasri P. Subbaiah, Y e r r a g o n d i p a l e m P. Gunnayya (Patapatnam), S. Jagannadham (Narsannapeta), Nicharla Ramulu (Tekkali) and A. Bhagwantha Rao (Kuchinapudi) :– Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :–

(a) Whether the additional Land Revenne, collected by Additional Land Revenue Assessment Act is going to be returned in cash or adjusted against the future dues of land revenue ; and

(b) What is the direction of the Supreme Court, in this regard?

The Minister for Revenue (Sri V. B. Raju) :—

(a) The additional land revenue collected under the Additional Land Revenue Assessment Act will not be returned in cash, but will be adjusted against the future dues of land revenue.

(b) The directive of the Supreme Court to the State Government is to set off the excess amounts collected towards tax payable for the subsequent year or years.

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి)-: ఒక విషయం మనవిచేస్తున్నాను. ఈ విషయంపై నేను ఒక adjournment motion, ఒక call attention motion పంపాను. Call attention motion ను reject చేసాము అన్నాము, Adjourn

ment motion విషయమై ఏమిటెలియదు. అటువంటి పరిస్థితులలో ప్రశ్నవేసిన వారే పర్లిమెంటరీలు అడగాలంటే ఎట్లా? మీ చేతులలో initiative ఉంటుందని call attention motion ఇచ్చాము.

శ్రీ పి. సుబ్బయ్య:—ఈలోపుగా భూములు అమ్ముకున్న వారున్నారు. వారు కట్టినడబ్బు return చేయము అంటే ఎట్లా? వారి పరిస్థితి ఏమిటి?

శ్రీ వి. బి. రాజు:—క్రొత్త ప్రభుత్వం రాగానే మొట్టమొదట చేసినపని additional assessenent కాని old enactments, old laws క్రింద కాని వసూలు చేసే పద్ధతి ఆపాము, ప్రభుత్వం పరిశీలించి ఏ ఏ చిక్కులున్నాయో, ఏమిచేయాలో నిర్ణయంతీసుకునే వరకు ఆపాలని ఆర్డర్లు ఇచ్చారు, ఎవరైతే additional assessment కట్టి పొలాలు అమ్ముకున్నారో అటువంటి cases ఉండవచ్చును. వాటిపై నిర్ణయం తీసుకోబడుతుంది.

శ్రీ పి. సుబ్బయ్య:—1872 ఫసలీ నుంచి 1876 ఫసలీవరకు అయిదు సంవత్సరాలు వసూలుచేసారు, ఈ అయిదు సంవత్సరాలలో ఎన్నో క్రయ విక్రయాలు జరిగిఉంటాయి, వాటినిగురించి ఏమి నిర్ణయాలు తీసుకున్నారు?

శ్రీ వి. బి. రాజు:—ఇటువంటి కేసులలో ప్రభుత్వం ఏమిచేయాలనే విషయం ఆలోచిస్తారని మనవిచేశాను, ఈవిషయంలో కొద్ది రోజులలో నిర్ణయం తీసుకుంటాను. డబ్బు తిరిగిఇచ్చే విషయం కలెక్టర్లకు ఎటువంటి instructions ఇవ్వాలనే విషయంలో ఇంకా ఏమి complications లేకుండా, future dues లో adjust చేయాలనిఅన్నారు. విడివిడిగా రశీదులు ఇవ్వాలని అన్నాము. ఇవి అన్నీ ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రభుత్వానికి ఇంకా కొంత సమయంకావాలి.

శ్రీ ఎస్. జగన్నాథం:—మంత్రిగారు చెప్పేది పాతశిస్తులకు వేరే రసీదులు ఇవ్వాలని అన్నారు, మిగతా జిల్లాల విషయం నాకుతెలియదుకాని మా నరసన్నపేట తాలూకాలో ఇటువంటి రసీదులు ఇంతవరకు ఇవ్వలేదు. దానిపై ఏమి చర్య తీసుకున్నారని అడుగుతున్నాను.

*Sri V. B. Raju:*—The instructions are clear. Separate receipts should be issued for the collections of land revenue according to the previous system and the additional levy under the Andhra Pradesh Land Revenue Additional Assessment Act, 1962.

శ్రీ ఎస్. జగన్నాథం:—ఇవ్వలేదని అంటున్నాముకదా—దానికి ఏమిటి సమాధానం?

శ్రీ వి. బి. రాజు:—Instructions పోయి కొద్ది రోజులైనాయి, 10, 15 రోజుల క్రితం పోయినాయి, అక్కడ అమలులోనికి రాలేదేమో!

శ్రీ ఎస్. జగన్నాథం:—1962 నుంచి సంగతి నేను చెబుతున్నాను. అప్పటి నుంచి వసూలు చేస్తున్నారు. వేరు వేరుగా రసీదులు ఇవ్వలేదని చెబుతున్నాను.

శ్రీ వి. బి. రాజు:—ఆ విషయం పరిశీలిస్తాం.

శ్రీ ఎమ్. వీరరాఘవరావు (ప్రత్తిపాడు):—Additional land revenue క్రింద గత అయిదు సంవత్సరాలలో కలెక్టుచేసిన amount ను రైతులు తక్కావీ loans

వగైరా అప్పుల repayment క్రింద adjust చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ వి. బి. రాజు:- అనేక విషయాలపై ప్రభుత్వం ఆలోచిస్తోంది, ఇంకా నిర్ణయాలు తీసుకోలేదు.

శ్రీ జి. బి. అప్పారావు (జామి):- సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత వసూలు చేసిన శిస్తులు ప్రభుత్వ దృష్టికి వచ్చాయా?

శ్రీ వి. బి. రాజు:- ప్రభుత్వ దృష్టిలోనికి ఎవరూ అటువంటివి తీసుకురాలేదు.

శ్రీ జి. బి. అప్పారావు:- ఏ తేదీనుంచి వసూలు చేసిన శిస్తులు అక్రమమని ప్రభుత్వం గుర్తిస్తోంది?

శ్రీ వి. బి. రాజు:- ప్రభుత్వం సుప్రీంకోర్టు జడ్జిమెంటు రాగానే Law Department ఆఫీసర్లను సలహాతీసుకుని దానిపై ఉత్తర్వులు ఇచ్చింది.

శ్రీ జి. బి. అప్పారావు:- ఏ తేదీనో చెప్పగలరా?

శ్రీ వి. బి. రాజు:- మరల తెలియ జేస్తాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ):- ఈ అదనపు శిస్తును తిరిగి ఇచ్చే సందర్భంలో దానిపై interest కూడా ఇస్తే బాగుంటుందనే విషయం ఆలోచిస్తారా? అది కాకుండా ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి -

మిస్టర్ స్పీకర్:- Principle వచ్చిన తరువాత interest :

శ్రీ సి. వి. కె. రావు:- నష్టాన్ని భర్తీ చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచిస్తున్నాం అని అంటున్నారు. ఆమార్గాలలో ప్రజలపై అదనపు పన్నులు వేయకుండా అక్రమమైన బరువు వేయకుండా చేస్తామని హామీఇస్తారా?

శ్రీ వి. బి. రాజు:— అధ్యక్షా, ఇవి సూచనలు. మొట్టమొదట interest యివ్వమని సూచించారు, అది ఒక సూచన. రెండవది ప్రజలకు ఎక్కువ పన్ను వేయకుండా ఆలోచిస్తారా అని. ఇవన్నీ కూడా భవిష్యత్తులో ఎట్లా ఉంటాయో యిప్పుడు చెప్పడం చాలా కష్టం.

శ్రీ వి. పాలవిల్లి (చోడవరం):— అధ్యక్షా, సుప్రీం కోర్టువారి డైరెక్షను ప్రకారం excess గా వసూలు చేసిన amount, land revenue బకాయిలు క్రింద adjust చేస్తారా లేక గవర్నమెంటుకు బాకీఉన్న loans క్రింద adjust చేస్తారా ఆ విషయం స్పష్టంగా చెబుతారా?

శ్రీ వి. బి. రాజు:— సుప్రీం కోర్టు యొక్క ఆర్డరు 'Having regard to the circumstances of this case, we think the proper course is to direct the appellant to set off the excess amounts collected towards tax payable for the subsequent year or years.'' అని. ఇది పన్ను విషయంలోనే adjust చేయాలని tax అనేమాట clear గా ఉంది. బకాయి విషయంలో వాటన్నిటి విషయం కూడా యీ చర్చలోకి రావు. అది తరువాత ఆలోచిస్తాము.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— అధ్యక్షా, పూర్వం వసూలు చేసిన అదనపు శిస్తును వచ్చే బాకీ క్రింద adjust చేస్తాం అన్నారు. తీర్పు వచ్చిన తరువాత వసూలు చేసిన అదనపు శిస్తునైనా cash రూపంలో తిరిగి యిప్పిస్తారా?

శ్రీ వి. బి. రాజు:— తిరిగి వసూలు చేసినది—ఎంత వసూలు చేశారో ఏమి చేశారో తెలియలేదు. వసూలు చేసినట్లు కంప్లయింటు వస్తే దాని విషయం పరిశీలించబడుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, సుప్రీంకోర్టు తీర్పు రాకపూర్వమే గవర్నమెంటు హైకోర్టునుంచి అప్పీలుకు వెళ్ళే సందర్భంలోనే సుప్రీం కోర్టుకి ఒక undertaking యిచ్చింది, ఏమిటంటే రెండు accounts వేరుగా ఉంచుతాము. రెండింటికీ వేరు రసీదులు యిస్తామని చెప్పారు. ఇప్పుడు మంత్రిగారు తీర్పు వచ్చిన తరువాత instructions యిచ్చామన్నారు. అదికాదు. సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళ్ళినప్పుడు వారు పెట్టినటువంటి కండిషన్సుకు undertaking ఏమని యిచ్చారంటే ఏ account కి ఆ account పెట్టి రెండు రసీదులు యిస్తామన్నారు. ఆ రెండు ఎక్కడా యివ్వలేదు. మేము అనేకచోట్ల అడిగాము. ఎట్లా యివ్వగలము అన్నారు—ఇప్పుడు యిప్పిస్తారా? ఆ accounts ఉన్నాయా? రెండవది సుప్రీం కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత రెండు instructions యిచ్చారు. ఒక instruction ఏమిటంటే additional tax మాత్రం వసూలు చేయవద్దు అని. మళ్లా పది లేక ఎనిమిది రోజులకు యింకొక instruction యే శిస్తు వసూలు చేయవద్దని. ఇప్పుడు అన్నీ వసూలు చేశారు. మొదట యిచ్చిన undertaking ఏమయినది. Account ఎట్లా adjust చేయదలచుకున్నారు; ఎన్నాళ్లలో చేయదలచుకున్నారు?

శ్రీ వి బి. రాజు:— ఇప్పుడు సుప్రీం కోర్టుయొక్క ఆర్డర్సులో Appellant's undertaking that in the event of the dismissal of connected appeals herein, the amounts collected under the head of additional charge realised under the provisions of the aforesaid Acts shall be returned or set off according to further orders of this Court . . . . " అని ఉంది. ఇదే undertaking యివ్వబడినది. ఇప్పుడు చదివిన సుప్రీం కోర్టు ఆర్డరులు "To be set off againt the tax due in the future year or years . . . " అని ఉంది కనుక under taking కు విరుద్ధముగా ప్రభుత్వం యింతవరకు ఏమీ వర్తించినట్లు లేదు, రెండవది. మొట్ట మొదట జడ్జిమెంటు రాగానే యివ్వబడిన ఆర్డర్సు ఏమిటంటే additional assessment ఆపేయవలసినదని, క్రొత్త ప్రభుత్వం ఛార్జి తీసుకున్న తరువాత మొట్టమొదట యిచ్చిన ఆర్డరు ఏమిటంటే సుప్రీం కోర్టు adjust చేయాలని చెప్పింది కనుక old assessment కూడా వసూలు చేయకూడదని రెండో ఆర్డరు యిచ్చినది. ఒకదానికి ఒకటి సప్లిమెంటరీగా ఉన్నాయిగాని పరస్పర విరుద్ధముకాదు: అందుచేత ప్రత్యేకంగా ప్రభుత్వం సుప్రీం కోర్టుయొక్క జడ్జిమెంటుకి విరుద్ధముగా పోయిందని చెప్పడానికి అవకాశంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — First order సుప్రీం కోర్టు జడ్జిమెంటుకి వ్యతిరేకమని చెబుతున్నాను. First order లో ఏముందంటే additional taxes మాత్రం వసూలు చేయవద్దని, సుప్రీం కోర్టు యిచ్చిన directions ఏమిటంటే దానిని మొత్తం adjust చేయాలని ఉంది. " To set off the excess amounts collec-

ted towards tax payable for the subsequent year or years-'' అని ఉన్నది. ఉన్నప్పుడు additional taxes మాత్రం అవుందని ఏ రూల్సు ప్రకారం అడిగారు. సుప్రీం కోర్టుకు యిచ్చిన undertaking లేవు తీసుకువచ్చి చూపించమంటే చూపిస్తాను. రెండింటికి separate accounts ప్రకారం రసీదులు యిస్తామని చెప్పారు. ఇవ్వలేదు. Instruction యిచ్చారుగాని అమలు జరగలేదు. ఆసంగతి జవాబు చెప్పమనండి.

శ్రీ వి. బి. రాజు:— అధ్యక్షా, మొట్టమొదట సుప్రీంకోర్టు యొక్క జడ్జిమెంటు రెండు భాగాలున్నాయి. ఈ కేసుమీద జడ్జిమెంటు యిచ్చింది అడిషనల్ అసిస్మెంటు వసూలు చేయకూడదని. రెస్పాండెంట్సు వెంటనే దరఖాస్తులు పెట్టుకున్నారు. జడ్జిమెంటు దృష్టిలో పెట్టుకొని refund యివ్వవలసినదని, అది refund యివ్వడానికి cash అవసరం లేదు adjust చేయాలని రెండు అర్థద్సున్నాయి. మొట్టమొదట జడ్జిమెంటు కాపీ రాలేదు అప్పటివరకు, జడ్జిమెంటు కాపీ రాగానే వెంటనే రెండవచర్య తీసుకోబడినది. రెండింటికి కాలవ్యవధి జరిగింది తప్ప జడ్జిమెంటుకు విరుద్ధముగా జరుగలేదు. రసీదులు యిచ్చే విషయంలో సభకు పరిశీలిస్తామని ప్రభుత్వం instruction యిచ్చిందని మనవిచేశాను. ఈ instruction అమలు కాకపోతే జరిగేటట్లు వెనుక లోటుపాట్లు సవరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి):— అధ్యక్షా, సుప్రీంకోర్టు జడ్జిమెంటు యొక్క కాపీలు సభకు అందజేస్తే యిప్పుడు ప్రశ్న సందర్భం మాత్రమే కాకుండా బడ్జెటులో అది కొంత ఉపయోగంగా ఉంటుంది. ప్రభుత్వానికి సూచనలు యివ్వవచ్చు, అది చేయడానికి ప్రయత్నం చేస్తారా? రెండవది future కే adjust చేస్తామని మంత్రిగారు జవాబులో చెప్పారు. Future cases లో adjustment చేయడం అంటే ఏ విధముగా చేయాలి. క్రొత్త చట్టం పాసయినప్పుడు పాతవి repeal అవుతాయి కదా ఏ విధముగాను adjustment ఉద్భవించదుకదా దానిని ఏ విధముగా adjust చేయాలని చెబుతున్నారు. మూడవది సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చినా కూడా రాష్ట్ర గవర్నమెంటు instruction పంపించినా కూడా వసూలు జరిగింది. ఆ రోజు నుంచి జరిగిన దానిని immediate గా refund చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. బి. రాజు:— అధ్యక్షా, మూడు అంశాలు వారు చెప్పారు. ఈ House ముందు అందరికి copies యివ్వడం. ప్రభుత్వం ఆపని చేస్తుంది.

Mr. Speaker :— He need not supply copies to all Members He can place it on the Table of the House. He can place some copies in the library. Such of those who are interested can go through.

Sri C. V. K. Rao :— I request you to please permit the supply of copies to all members. It is worthwhile to place it in the library.

Mr. Speaker :— Not necessary. If three or four copies are placed in the library, such of those who are interested can go through.

Sri C. V. K. Rao :— Sir, the Government is after all prepared to supply copies to all Members.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— అధ్యక్షా. పూర్వం వసూలు చేసిన అదనపు శిస్తును వచ్చే బాకీ క్రింద adjust చేస్తాం అన్నారు. తీర్పు వచ్చిన తరువాత వసూలు చేసిన అదనపు శిస్తునైనా cash రూపంలో తిరిగి యిప్పిస్తారా?

శ్రీ వి. బి. రాజు:— తిరిగి వసూలు చేసినది-ఎంత వసూలు చేశారో ఏమి చేశారో తెలియలేదు. వసూలు చేసినట్లు కంప్లయింటు వస్తే దాని విషయం పరిశీలించబడుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా. సుప్రీంకోర్టు తీర్పు రాకపూర్వమే గవర్నమెంటు హైకోర్టునుంచి అప్పీలుకు వెళ్ళే సందర్భంలోనే సుప్రీం కోర్టుకి ఒక undertaking యిచ్చింది. ఏమిటంటే రెండు accounts వేరుగా ఉంచుతాము. రెండింటికీ వేరు రసీదులు యిస్తామని చెప్పారు. ఇప్పుడు మంత్రిగారు తీర్పు వచ్చిన తరువాత instructions యిచ్చామన్నారు. అదికాదు. సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళ్ళినప్పుడు వారు పెట్టినటువంటి కండిషన్సుకు undertaking ఏమని యిచ్చారంటే ఏ account కి ఆ account పెట్టి రెండు రసీదులు యిస్తామన్నారు. ఆ రెండు ఎక్కడా యివ్వలేదు. మేము అనేకచోట్ల అడిగాము. ఎట్లా యివ్వగలము అన్నారు-ఇప్పుడు యిప్పిస్తారా? ఆ accounts ఉన్నాయా? రెండవది సుప్రీం కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత రెండు instructions యిచ్చారు. ఒక instruction ఏమిటంటే additional tax మాత్రం వసూలు చేయవద్దు అని. మళ్లా పది లేక ఎనిమిది రోజులకు యింకొక instruction యే శిస్తు వసూలు చేయవద్దని. ఇప్పుడు అన్నీ వసూలు చేశారు. మొదట యిచ్చిన undertaking ఏమయినది. Account ఎట్లా adjust చేయదలచుకున్నారు; ఎన్నాళ్లలో చేయదలచుకున్నారు?

శ్రీ వి బి. రాజు:— ఇప్పుడు,సుప్రీం కోర్టుయొక్క ఆర్డర్సులో Appellant's undertaking that in the event of the dismissal of connected appeals herein, the amounts collected under the head of additional charge realised under the provisions of the aforesaid Acts shall be returned or set off according to further orders of this Court . . . . " అని ఉంది. ఇదే undertaking యివ్వబడినది. ఇప్పుడు చదివిన సుప్రీం కోర్టు ఆర్డరులు "To be set off againt the tax due in the future year or years . . . " అని ఉంది కనుక under taking కు విరుద్ధముగా ప్రభుత్వం యింతవరకు ఏమీ వర్తించినట్లు లేదు. రెండవది. మొట్ట మొదట జడ్జిమెంటు రాగానే యివ్వబడిన ఆర్డర్సు ఏమిటంటే additional assessment ఆపేయవలసినదని. క్రొత్త ప్రభుత్వం చార్జి తీసుకున్న తరువాత మొట్టమొదట యిచ్చిన ఆర్డరు ఏమిటంటే సుప్రీం కోర్టు adjust చేయాలని చెప్పింది కనుక old assessment కూడా వసూలు చేయకూడదని రెండో ఆర్డరు యిచ్చినది. ఒకదానికి ఒకటి సప్లిమెంటరీగా ఉన్నాయిగాని పరస్పర విరుద్ధముకాదు: అందుచేత ప్రత్యేకంగా ప్రభుత్వం సుప్రీం కోర్టుయొక్క జడ్జిమెంటుకి విరుద్ధముగా పోయిందని చెప్పడానికి అవకాశంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— First order సుప్రీం కోర్టు జడ్జిమెంటుకి వ్యతిరేకమని చెబుతున్నాను. First order లో ఏముందంటే additional taxes మాత్రం-వసూలు చేయవద్దని. సుప్రీం కోర్టు యిచ్చిన directions ఏమిటంటే దానిని మొత్తం adjust చేయాలని ఉంది. "To set off the excess amounts collec-

ted towards tax payable for the subsequent year or years-'' అని ఉన్నది. ఉన్నప్పుడు additional taxes మాత్రం ఆపండని ఏ రూల్సు ప్రకారం అడిగారు. సుప్రీం కోర్టుకు యిచ్చిన undertaking రేపు తీసుకువచ్చి చూపించమంటే చూపిస్తాను. రెండింటికి separate accounts ప్రకారం రసీదులు యిస్తామని చెప్పారు. ఇవ్వలేదు. Instruction యిచ్చారుగాని అమలు జరగలేదు. అసంగతి జవాబు చెప్పమనండి.

శ్రీ వి. బి. రాజు:— అధ్యక్షా, మొట్టమొదట సుప్రీంకోర్టు యొక్క జడ్జిమెంటు రెండు భాగాలున్నాయి. ఈ కేసుమీద జడ్జిమెంటు యిచ్చింది అడిషనల్ అసెస్మెంటు వసూలు చేయకూడదని. రెస్పాండెంట్సు వెంటనే దరఖాస్తులు పెట్టుకున్నారు. జడ్జిమెంటు దృష్టిలో పెట్టుకొని refund యివ్వవలసినదని, అది refund యివ్వడానికి cash అవసరం లేదు adjust చేయాలని రెండు అర్థర్సున్నాయి. మొట్టమొదట జడ్జిమెంటు కాపీ రాలేదు అప్పటివరకు, జడ్జిమెంటు కాపీ రాగానే వెంటనే రెండవచర్య తీసుకోబడినది. రెండింటికి కాలవ్యవధి జరిగింది తప్ప జడ్జిమెంటుకు విరుద్ధముగా జరుగలేదు. రసీదులు యిచ్చే విషయంలో సభకు పరిశీలిస్తామని ప్రభుత్వం instruction యిచ్చిందని మనవిచేశాను. ఈ instruction అమలు కాకపోతే జరిగేటట్లు వెనుక లోటుపాట్లు సవరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి):—అధ్యక్షా, సుప్రీంకోర్టు జడ్జిమెంటుయొక్క కాపీలు సభకు అందజేస్తే యిప్పుడు ప్రశ్న సందర్భం మాత్రమే కాకుండా బడ్జెటులో అది కొంత ఉపయోగంగా ఉంటుంది. ప్రభుత్వానికి సూచనలు యివ్వవచ్చు, అది చేయడానికి ప్రయత్నం చేస్తారా? రెండవది future కే adjust చేస్తామని మంత్రి గారు జవాబులో చెప్పారు. Future cases లో adjustment చేయడం అంటే ఏ విధముగా చేయాలి, క్రొత్త చట్టం పాసయినప్పుడు పాతవి repeal అవుతాయి కదా ఏ విధముగాను adjustment ఉద్భవించదుకదా దానిని ఏ విధముగా adjust చేయాలని చెబుతున్నారు. మూడవది సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చినా కూడా రాష్ట్ర గవర్నమెంటు instruction పంపించినా కూడా వసూలు జరిగింది. ఆ రోజు నుంచి జరిగిన దానిని immediate గా refund చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. బి. రాజు: —అధ్యక్షా, మూడు అంశాలు వారు చెప్పారు. ఈ House ముందు అందరికి copies యివ్వడం. ప్రభుత్వం ఆపని చేస్తుంది.

Mr. Speaker :— He need not supply copies to all Members He can place it on the Table of the House. He can place some copies in the library. Such of those who are interested can go through.

Sri C. V. K. Rao :— I request you to please permit the supply of copies to all members. It is worthwhile to place it in the library.

Mr. Speaker :— Not necessary. If three or four copies are placed in the library, such of those who are interested can go through.

Sri C. V. K. Rao :— Sir, the Government is after all prepared to supply copies to all Members.

Mr. Speaker:— I do not want them to waste time in prepariug 280 copies.

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, అట్లాగే లైబ్రరీలో కాపీలు పెట్టబడతాయి. రెండవ విషయం వేమయ్యగారు మనవిచేశారు, పాతశాసనాలు repeal అయిపోయాయని అది సరియైన వ్యాఖ్యానం కాదు. ఎప్పుడైతే రద్దు చేసిన ఆక్టు రద్దుఅయిపోయిందో, అది రద్దు చేసిన ఆక్టులు బ్రతుకుతాయి. చంపింది చచ్చిపోతే అది చంపిన ఆక్టులన్నీ మరల బ్రతుకుతాయని legal opioin ఉంది.

Sri Vavilala Gopalakrishnayya :— I question it, Sir.

Sri V. B. Raju : Let me complete. అట్టి "legal opinion" ఉంది. ప్రభుత్వానికి పాత Acts క్రింద శాసనాల క్రింద రూల్సు క్రింద procedure క్రింద శిస్తు వసూలు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఆ విషయం మళ్లా కోర్టులో పరిష్కారం అయినప్పుడే ప్రభుత్వం శిరసావహించ గలుగుతుంది. లేకుంటే వేరే మార్గం లేదు. మూడవది యిదివరకే మనవిచేశాను. Instruction యిచ్చిన తరువాత కూడా వసూలు చేయబడినవి ఉంటే వాటి మీద పరిశీలించి చర్యలు తీసుకోబడతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం):— అధ్యక్షా, యిక్కడ మంత్రిగారు యిస్తున్నటువంటి జవాబులలో కొన్ని clear గా ఉండడం లేదు. మొదటిది శిస్తు వసూలు ప్రారంభించినప్పుడు ప్రభుత్వం రెండు accounts ను maintain చేయాలని చెప్పిందా లేదా? అదనపు శిస్తు అంతకు ముందు వసూలు చేస్తున్న శిస్తు రెండు వేరువేరుగా accounts maintain చేయాలని అడిగిందా? పోనీ అడగకపోతే హైకోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత సుప్రీంకోర్టుకు అపీలు చేసినప్పుడు యిలాంటి instructions Village Officers కు యిచ్చారా? ఇవ్వకపోతే మీరు యిప్పుడు యిచ్చినవే మొట్టమొదటి instructions అనుకోవచ్చునా? ఈ instructions ఎప్పుడు యిచ్చారు? ఆ accounts ఎప్పటి నుంచి maintain చేయబడతాయని అనుకొంటున్నారు. మీరు సుప్రీంకోర్టుకే యిచ్చిన హామీ యొక్క కాపీని టేబిలు మీద ఉంచుతారా? ఉంచితే మీరు యిచ్చిన హామీ ఏమిటో చూడడానికి అవకాశం దొరుకుతుంది. దాని మీద చర్యలు ఆధారపడి ఉంటాయి. Will he keep a copy of the assurance which he gave to the Supreme Court on the Table of the House ?

శ్రీ వి. బి. రాజు:—సభ్యులు ఇప్పుడు వేసిన ప్రశ్నలన్నింటికి information తెప్పించి ఇస్తాను. వెనుకయిచ్చిన ఆర్డర్సు వేరే వేరే లెక్కలు వుంచాలనే instructions 1-3-67 న additional assessement చేయవద్దని, 7-3-67 న పాత assessment వసూలు చేయవద్దని ఇచ్చిన instructions వున్నవి. వేరే వేరే accounts వుంచాలని, వేరే రసీదులు ఇవ్వాలనే విషయములో House కు ఆ information ఇస్తాను.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):—అధ్యక్షా, Additional assessment Act ఆమోదించిన తరువాత వెనుకటి ఆక్టులు చెల్లవని ప్రతిపక్షంలవారు చెబుతున్నారు. Additional Assessment Act చెల్లనపుడు excess Amount ఏ పద్ధతిపైన

తీర్చాలి. ఈ amount చేయడానికి అవకాశాలు ఏమైన ప్రతిపక్షం వారు కలవిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఇందులో ఒక presumption వుంది. Future లో పన్నుల నిమిత్తము adjust చేయమని ఎప్పుడైతే కోర్టు చెప్పినదో అసలు ఒక పన్ను అంటూవుందని, అది వసూలు చేయడము సక్రమమైనదని ఆ రకముగా పన్ను వసూలుచేయడానికి అవకాశం వుంది. అది Court clear గా చెప్పకపోయినప్పటికీ ఆ presumption తప్పకుండా వస్తుంది. లా డిపార్టుమెంటు opinion తీసుకొన్నాము. వెనుక పద్ధతి ప్రకారం వసూలు చేయడానికి అవకాశము వుందని లా డిపార్టుమెంటు opinion.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—అధ్యక్షా, 1-3-67 న యిచ్చిన instructions కు 7-3-67 న యిచ్చిన instructions కు తేడా వుంది. మొదట యిచ్చిన instructions లో additional assessment వసూలు చేయవద్దు అన్నారు. రెండవసారి యిచ్చిన దానిలో మొత్తము పన్ను వసూలు చేయవద్దు అన్నారు. ఆ రెండు తేదీల మధ్య వసూలు అయిన మొత్తము సుప్రీమ్‌కోర్టు డైరెక్షనుకు విరుద్ధముగా వసూలు అయిన మొత్తము కాబట్టి రైతులకు refund ఇప్పించడానికి నిర్దుష్టముగా దానిని అంగీకరిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—దీనికి సమాధానము ఇదివరకు చెప్పాను. ఎటువంటి complaint రాలేదు. వసూలు చేసినట్లుగా ఒకవేళ complaint వస్తే ప్రభుత్వము తప్పకుండా ఆలోచిస్తుందని మనవి చేసివున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, సుప్రీమ్‌కోర్టు డైరెక్షనుకు అనుగుణ్యముగా చేస్తారా అని నా ప్రశ్న.

శ్రీ వి. బి. రాజు:—ఇది typographical qnestion. విషయము ప్రభుత్వము ముందులేనిది ప్రభుత్వం ఏమి నిర్ణయము చేస్తుందనేది చెప్పడము కష్టము. ప్రభుత్వము పరిశీలిస్తుందని హామీ ఇస్తున్నాను.

*Sri T. Satyanarayana (Srikakulam)*; According to the Supreme Court direction, what is the excess amount collected and what is the tax payable for the subsequent year or years. Additional Assessment Act వచ్చిన తరువాత అంతకుముందు భూమి పన్నును వసూలు చేసే పద్ధతిని రద్దుచేసుకొన్నారు. అది కోర్టులో క్వాశ్చను చేయలేదు. అదనముగా వేసిన పన్ను విషయము క్వాశ్చను చేయబడింది. ఆ క్లాజు Court వారు void అని చెప్పారు. wnder the Act అసలు పన్ను వసూలు చేసే అధికారము ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను. Entire amount excess amount క్రింద వస్తుంది. అది జమ కట్టాలి. Tax payable అని వున్నది. ఆ ఆక్టు రద్దు అయిన తరువాత ఆ tax వసూలు చేసే అధికారము ప్రభుత్వానికి లేదు. కేవలం ఏ tax క్రింద జమ కడతారో స్పష్టంగా చెప్పాలి.

శ్రీ వి. బి. రాజు :—మరల, మరల చెప్పవలసి వస్తున్నది. పాత లెక్కల ప్రకారం, పాత శాసనము ప్రకారము భూమి మీద పన్ను వసూలు చేసే అధికారం

ప్రభుత్వానికి వుంది. అది తప్పు అయితే అది ఎక్కడ నిర్ణయము కావాలో అక్కడే అవుతుంది అదికానంతవరకు రైటుగానే వుంటుంది.

శ్రీ టి. సత్యనారాయణ :—అదివరకు వున్న పద్ధతిని ప్రభుత్వమే repeal చేసినది.

శ్రీ వి. బి. రాజు :—దానికి సమాధానం చెప్పాను. గౌరవసభ్యులు దృష్టిలోకి తీసుకొనలేదు. Additional assessment క్రింద ప్రతి సంవత్సరం 4 కోట్ల 90 లక్షలవరకు వసూలు అవుతూవచ్చినది. దాదాపు 24, 25 కోట్ల వరకు వచ్చి వుండవచ్చు. ఆ లెఖ్ఖలు విడిగా తీస్తున్నారు. దీనిలో కేవలము assessment వరకే. ఇతర సెస్సులు లేవు. పాత పద్ధతి ప్రకారము ప్రతి సంవత్సరము 8 కోట్లు వసూలు అవుతూ వుండేది. అదనముగా వేసిన పన్ను మొత్తము సంవత్సరానికి 4 కోట్ల 90 లక్షల వరకు అని మనవి చేశాను. సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంటు క్రింద పోయేది అది. ఈ కొద్ది సమయములో లెఖ్ఖలు తీయడానికి వీలు కాలేదు. అసలు ఎంత డబ్బు వసూలు చేయబడింది. ఈ కోర్టు జడ్జిమెంటువల్ల adjust చేయడానికి ఎంత మొత్తము వుంది. దీనికంతా కొంత టైము పడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—అధ్యక్షా, లా డిపార్టుమెంటు opinion తీసుకున్నట్లు మంత్రిగారు అన్నారు. పాత శిస్తు వసూలు చేసే హక్కు వారికి వుందని అనుకొంటున్నాము అన్నారు. జీర్ణించుకొని పోయిన తత్వము అని ఇదివరకే మనవి చేశాను. కోర్టు తేల్చాలి కాని మేము అయితే తేల్చడానికి సిద్ధముగా లేము అనేది మంత్రిగారి సమాధానంవల్ల తేలిపోయింది. కోర్టు తేలుస్తుంది. అదనపుశిస్తులు adjustment కి సిద్ధపడ్డారు. ఈ అదనపు శిస్తు చెల్లించిన రైతులు తమభూములను అమ్మినప్పుడు వారికి ఎలా adjust చేస్తారు. వారికి refund చేయవలసినఅవసరంవుందా లేదా అనేది ఒక ప్రశ్న. మొత్తము అదనపు శిస్తు ఎంత వసూలుచేశారో ఆ మొత్తము సంఖ్య ఇక్కడమనవిచేస్తున్నారు. ఏ ఆసామి దగ్గర అదనపు శిస్తు క్రింద ఎంత, అసలు శిస్తు క్రిందఎంత వసూలు అయినదో లెఖ్ఖలు వున్నవా? లేనపుడు వాటిని తేల్చి, అవి చలామణి అయ్యేవరకు further గా చర్య తీసుకోకుండా వుండగలరా? అనే విషయము ప్రభుత్వము clear చేయవలసివుంటుంది. వారు ఇచ్చిన instruction table మీద పెడతామని శలవిచ్చారు. రేపు శలవు. కనుక ఎల్లుండే టేబిల్ పైన పెట్టించే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు:—ఇది House బయట పరిష్కారమవుతుందని, కోర్టులో పరిష్కారమవుతుందని ఇప్పుడు గౌరవసభ్యులే ఒప్పుకొన్నారు. అది తప్పో, ఒప్పో తెలిసేవరకు ప్రభుత్వము ఆ పద్ధతిలోనే పోవాలి ఎందుకంటె ప్రభుత్వం ఇదంతా కాదని చెప్పి, ఆ డబ్బు అంతా ప్రభుత్వానికి అవసరము లేదని charitable గా వుండే శక్తి ప్రభుత్వానికి లేదు. ఏ instructions యిచ్చారో అవి ఇవ్వడం 2 రోజులలో వీలుకాదు వెనుక High Court ఆ సందర్భములో యిచ్చిన instructions అవి అన్నీ తీసి ఇవ్వవలసివుంటుంది.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, నిన్న, మొన్న యిచ్చిన instructions, G. Os ద్వారా ఇవ్వడానికి ఇబ్బంది వుండదు కదా. రేపు శలవు. ఆదివారం సాయంత్రము

పని చేస్తాము. అందువల్ల సోమవారం కాకుండా ఆదివారంనాడే Table పైన పెట్టించాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు:—1 వ తేదీన, 7వ తేదీన యిచ్చిన instructions Table పైన పెట్టడానికి అభ్యంతరం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—High Court Judgment లో ఒకటి వుంది. Supreme Court Judgment లో ఒకటి వుంది. High Court Judgment లో అసలు basic tax constitution వచ్చిన తరువాత చేయకూడదా అనేది discuss చేసి they left it there. అదే మళ్ళి Supreme Court Judgment చెప్పినది దానిని వారే చూసుకొంటారులే అని చెప్పారు. అదనపు శిస్తు చట్టము సంగతి వారు చెప్పలేదు. 3,4,5 సెక్షనులు ఏవయితే వున్నవో అవి ultra vires, అవి fundamental rights కి వ్యతిరేకముగా వున్నవి కనుక అవి రద్దు అవుతాయని చెప్పారు. కాని Act రద్దు అవుతుందని వారు చెప్పలేదు. అదనపు శిస్తు చట్టములో ఇది వరకు వేసిన సర్చార్జి, Commercial crops కి సంబంధించిన act ఇలాంటివి repeal చేశాము. అవన్నీ రద్దు కాలేదు. రద్దు కాలేదని clear గా వుంది. Act రద్దు అయినట్లు వారు చెప్పలేదు. They specifically said that 3, 4, 5 which are operative sections are null and void. వీరు ఏమి చెబుతున్నారు అంటే అసలు ఆక్టు అంతా రద్దు అయినదని చెబుతున్నారు. Act అంతా రద్దు అయితే అవి పోతాయనేమాట నిజమే. కాని act అంతా రద్దు కాలేదు వీరె సుప్రీమ్ కోర్టుకు ఒక్కటే పాయింటు మీద వెళ్ళారు. High Court ఏదైతే nullify చేసినదో అది చెల్లదు కనుక దానికి పెర్మిషన్ ఇవ్వండని చెప్పారు. అప్పుడే undertaking యిచ్చారు ఆ 3 పాయింట్లు అక్కడ వుంటే ఒక దానికి మరొక దానికి సంబంధము లేకుండా అన్నీ మేము చేస్తాము అని చెబితే ప్రతి దానికి ప్రజలు కోర్టుకు వెళ్ళవలసినదేనా. సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటును, High Court జడ్జిమెంటును అమలు జరపడం ప్రభుత్వమునకు సంబంధించినది కాదా అని మనవిచేస్తున్నాను.

*Mr. Speaker:*—Government may act arbitrarily in these things. They have their own legal experts. They got their own Legal Department, Advocate-General, Government Pleader etc. They will consult all these people and come to an opinion. Mr. Raju himself might be a layman. He may not be up to the mark so far as legal knowledge is concernd. They have got the legal experts whom they cosult.

*Sri V. B. Raju:*—Correct, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— Legal experts వున్నమాట నిజమే. Point clear గా చెప్పి దానిమీద legal opinion తీసుకొన్నాము. అసలు హైకోర్టు ఇలా తీర్పు ఇచ్చింది, సుప్రీం కోర్టు ఇలా తీర్పు ఇచ్చింది అంటున్నారు. అలా wrong information ఇస్తే ఎలా? అనుమానంగా వుందని చెబితే we can understand.

*Mr. Speaker:*—If he has understood the Minister correctly, I think he has informed the House that they have consulted the Legal Department and the Advocate-General in the matter. They obtained opinion of the Advocate-General in this matter. If he wants, I will

send for the Advocate-General to enlighten the House on that point. Of course he and I are lay-men.

శ్రీ జి. లచ్చన్న:— Consult చేసినమాట వాస్తవమే. Legal advice తీసు కొన్నారు. ఆ notes ఆ file మొత్తం table మీద పెట్టిస్తే ఎవరేమి వ్రాశారో అర్థమవుతుంది. Legal opinion తీసికోవటంలో కొన్ని కేసిస్‌లు వున్నాయి. Legal opinion లో ఎవరెవరు ఏమి వ్రాశారో తెల్సుకోటానికి ఆ file table మీద పెట్టిస్తే బాగుంటుంది.

Mr. Speaker:—The Advocate-General is there to comply with the request of the Minister. It is unfair to make allegations against the Ministers. They would ask the Legal Department and the Advocate-General in the matter.

శ్రీ జి. లచ్చన్న:—తమరు file తెప్పించి చూస్తే తమకే అర్థం అవుతుంది. తెప్పించి చదివిస్తారా?

Mr. Speaker:—It does not form a duty on my part.

The Chief Minister (Sri K. Brahmananda Reddy):—The advice given by the Law Department or Advocate-General to the Government is not a subject matter for discussion here.

Mr. Speaker:—What I propose today is that the discussion on Governer's address is going on. Budget was presented yesterday. Again members will have opportunity of expressing their views during the discussion on the Budget also. Let us see the number of members who raised this issue during the course of Governer's address yesterday and who might as well raise it today. Let us hear the reply of the Government. If I am not satisfied with the reply of the Government, I will allow discussion under rule 70 i.e. two hour's discussion. We can call for the Advocate-General and take his opinion if necessary.

శ్రీ జి. లచ్చన్న:— అదనపు శిస్తు చెల్లించిన రైతు దరిమిలా భూమి అమ్ముకొంటే ఆడబ్బు ఎవరికి ఎడ్జస్ట్ చేస్తారు? ఆ డబ్బు వారికి refund చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదా?

Mr. Speaker:—That question was put by Sri Subbiah.

Sri G. Latchanna: What was the answer?

Mr. Speaker:—The answer was, if there are any such instances they will consider and refund the amount.

Sri G. Latchanna:—There is no question of consideration. It is the bounden duty of the Government to refund the amount.

Mr. Speaker:—He is unnecessarily getting excited. They are there to refund the amount. Only thing is they want such instances to be brought to their notice so that they can refund the amount.

శ్రీ కె. ప్రభాకరరావు (బాపట్ల):—భూమి అమ్ముకొన్నప్పుడు దానికి ఎట్టాచ్ ఆయిన ఎసెట్స్, లైయబిలిటీస్ అన్న law ప్రకారం కొన్నవారికి పోతాయి. తాకట్టు వుంటే కొనేవారు తాకట్టుకు లోబడే కొంటారు. రావలసినవి ఏమైనా ఉంటే వారే పుచ్చుకొంటారు. దానిమీద లీగల్ కాంప్లికేషన్స్ వుండవు.

మిస్టర్ స్పీకర్: —మీకు లేకపోవచ్చు.

శ్రీ జి. తిమ్మారెడ్డి (అవనిగడ్డ):—మంత్రిగారు 3 వ తేదిన అదనపు శిస్తును నిలుపుదల చేస్తూ, 7 వ తేదిన మామూలుశిస్తును నిలుపుదలచేస్తూ ఉత్తర్వు ఇచ్చామని చెబుతున్నారు. వసూలు చేసిన మొత్తాలను loans గా adjust చేసుకొనటానికి వీలు లేదని చెబుతున్నారు. భూమి అమ్ముకొని వుంటే ఈ 5 సంవత్సరాల్లో వసూలుచేసిన మొత్తాన్ని refund చేయటానికి ఆలోచిస్తామని చెబుతున్నారు. మామూలు పన్ను adjust చేస్తామంటున్నారు. భూములు అమ్ముకొంటె ఏ విధంగా adjust చేస్తారు? ఎంత అదనపు శిస్తు వసూలు చేసిందీ ఆ వివరాలన్నీ ఆసామీకి తెల్పి మొత్తం refund చేస్తే బాగుంటుంది.

శ్రీ వి. బి. రాజు: —ఈ కొద్ది సమయంలో కలెక్టర్స్ నుండి యింకా రిపోర్టులు రాలేదు. అవి రాగానే భూమి అమ్ముకొంటె ఏమిచేయాలి, ఆ విషయం ఆలోచిస్తాం. ఎక్కువ cases వుంటే policy తీసుకొంటాము. కాని ఆ విషయంలో హామీ ఇచ్చే అవకాశం లేదు.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—అమ్మినవారికి refund ఇవ్వటానికి ఆలోచిస్తాం అని అంటున్నారు. భూమి పూర్తిగా అమ్ముకొంటే ఎలా adjust చేస్తాము. పూర్తిగా అమ్ముకొంటే complete amount refund చేయాలికదా ?

శ్రీ వి. బి. రాజు : —ప్రతి ఆసామికి విడివిడిగా ఓర్డ్ ఎసెస్‌మెంట్ ఎంత కట్టాడు. ఎడిషినల్ ఎసెస్‌మెంట్ ఎంత కట్టాడు అనే లెక్కలు తయారవుతున్నాయి.

శ్రీ ప్రగడ కోటయ్య :—గత అయిదు సంవత్సరాలుగా అసలు శిస్తుతోపాటు అదనపు శిస్తు వసూలు చేయబడింది కాని రైతుల కిచ్చిన రసీదులలో అదనపు శిస్తు అసలు శిస్తు అని నమోదు చేయబడలేదు. అదనపు శిస్తును వచ్చే బకాయిలకే adjust చేస్తామంటున్నారు. రైతు ఏది ఎంతెంత కట్టాడో ఆ లెక్కవారికి అందచేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఆ లెక్కలు విడదీయబడుతాయి. అదనపు శిస్తు ఎంత కట్టింది రైతుకు తెలియపరిచే ఏర్పాట్లు చేయబడతాయి.

Sri A. Madhava Rao :—Has the Law Department advised that the Government has got a right to set off this amount ? Secondly, has the Government consulted in regard to restitution proceedings whenever an Act is enacted ? The party who is aggrieved is entitled to get back the amount which has been wrongly collected ? Were these questions posed to Law Department and did they give any advise ?

శ్రీ వి. బి. రాజు : —Legal Department ఏమి సలహా చెప్పిందో ఇక్కడ చెప్పటం ఆచారానికి విరుద్ధం అవుతుందేమో. 5 సంవత్సరాల్లో వసూలు చేసిన డబ్బును ఏ విధంగా వాడాలి, ఏ విధంగా వాడాలి అనేదానికి కోర్టు తీర్పువుంది. ఆ ప్రకారం నడుస్తున్నాము. ఆ రకమైన instructions ఇచ్చామని చెబుతున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి (పెద్దపల్లి):—వసూళ్ళ సందర్భములలో పటేల్ పట్వారీలకు scale ఇచ్చే పద్ధతివుంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం adjust చేస్తే వారికి ప్రతిఫలం ఇసారా లేదా ?

శ్రీ వి. బి. రాజు :—ఇది కొత్త ప్రశ్న.

శ్రీ ఎస్. జగన్నాధం :—అధ్యక్షా, ఏ రైతునుంచి ఎంత మొత్తం ఎక్కువ వసూలు చేశారు. ఆ మొత్తం రైతుకు తెలియజేయడానికి ప్రభుత్వం ఏమి అయినా చర్య తీసుకుంటోందా ?

శ్రీ వి. బి. రాజు :—ఆ ప్రశ్న ఇప్పటికి ఐదుసార్లు అయింది. అధికంగా వసూలుచేసిన డబ్బు మళ్లీ ఇస్తారా ? ఎట్లా ఇస్తారు ? ఎప్పుడు ఇస్తారు ? అని చాలాసార్లు అడిగారు.

శ్రీ ఎస్. జగన్నాధం :—ఎక్కువ మొత్తం మీ దగ్గరనుండి వసూలుచేశాము అని తెలియజేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటోంది ? అని అడుగుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—నాకు అర్థంకాలేదు ?

Sri T. Nagi Reddy :—The point is, will the Government give the the peasant who has paid the excess amount, a receipt to tell him as to how much amount he has paid ?

శ్రీ వి. బి. రాజు :—అది ఎప్పుడో మనవి చేశాను. ప్రతి ఖాతాలోకూడ ఏ రైతు అదనపుశిస్తు క్రింద ఎంత చెల్లించాడో దాన్ని విడదీయమని, విడదీసిన తరువాత అది ఏ రూపంగా తెలియజేయాలి అనేదికూడ దృష్టిలోవుంది. రశీదు ఇవ్వాలా? పాణీపత్రంలో ఎంటరు చేయాలా, Pass book వున్నదా ? ఇవన్నీ procedure క్రింద వస్తుంది. ఆ విషయం తప్పక House కు తెలియజేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—ఆ Procedure లో Prize bonds, small savings certificates ఇద్దాం అని ఆలోచన చేస్తున్నారా ?

శ్రీ వి. బి. రాజు :—ఈ సూచనను ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Mr. Speaker :—A very constructive suggestion.

శ్రీ సి హెచ్. సత్యనారాయణ (వీరందూరు) :— అధ్యక్షా, ఈ అధికపన్నుల విషయంలో High Court తీర్పుఇచ్చిన తరువాత Supreme Court కు వెళ్ళినపుడు Supreme Court ఒక direction ఇచ్చింది. అధికపన్నులు ఎంత ? పాతశిస్తులు ఎంత ? అట్టి directions గవర్నమెంటు కూడ Village Officers కు, తహశీలుదార్లకు Collectors కు ఇచ్చింది. జమాబందీలో కూడ అధికపన్నులు ఎంత. పాతశిస్తులు ఎంత ? ఇది separate గా తెలియజేయాలి. జమాబందీలుకూడ జరిగిపోతున్నాయి. Govt ఇచ్చిన directions ప్రకారం అధికారులు సక్రమంగా వ్యవహరించడంలేదు ? కాబట్టి అట్టి అధికారులపైన తగు చర్య తీసుకోడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

శ్రీ జి. లచ్చన్న :—అది చాలా simple question. Supreme Court ఒక assurance ఇచ్చింది. Govt. ఆ assurance ప్రకారంగా అదనపు శిస్తుకు వేరే ఖాతా, అసలు శిస్తుకు వేరే ఖాతా, వుంచాలని ఆ assurance ఇచ్చారు. ఆ assurance ప్రకారం జిల్లా అధికారులు గ్రామోద్యోగులు ఎవరెవరు ఆ డైరక్షన్ను అమలు పరచలేదో నడుచుకోలేదో, వేరువేరు ఖాతాలు చూపించకుండా, రసీదులు

ఇవ్వకుండా, మొత్తం వకటిగా జమ కట్టినవారిపైన చర్య తీసుకుంటారా ? అది నా ప్రశ్న.

శ్రీ వి. బి. రాజు:—ప్రభుత్వం ఎప్పుడు ఏమి instructions ఇచ్చిందో తెలియజేస్తాం అని చెబుతున్నాను. ఆ instruction అమలు పర్చలేదు అని ఎక్కడ నుంచి అయినా complaint వచ్చినట్లయితే దానిపై ఏమి చర్య తీసుకోవాలో ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ ఎస్. జగన్నాధం:—ఈ దావాలు అయిన తరువాత High Court లో Govt. వారు కూడ వాదన చేశారు. High Court రైతుల తరపున తీర్పు ఇచ్చిన తరువాత, గవర్నమెంటు, సుప్రీంకోర్టుకు అపీలు చేసింది. అప్పుడు దీని క్రింద High Court లో ఎంత ఖర్చు అయింది. సుప్రీం కోర్టులో ఈ అప్పీలు క్రింద ఎంత ఖర్చు అయిందో మంత్రిగారు భోగట్టా ఇవ్వ గలరా ?

Mr. Speaker : Please put a separate question.

శ్రీ సి. హెచ్. వెంకటరావు (మైలవరం):—అధ్యక్షా, అసలు శిస్తు క్రింద సాలీనా ఎనిమిది కోట్లు వస్తే అధిక శిస్తు క్రింద నాలుగు కోట్ల తొంభై లక్షలు వసూలు చేశారని చెప్పారు. అసలు శిస్తు వసూలు చేయడానికి ప్రభుత్వానికి హక్కు వున్నదా ? అని ప్రశ్న ఉంది. ఏ దైనా constitution వచ్చిన తరువాత tax levy చేయాలని collect చేయాలన్నపుడు ఒక యాక్టు వుండాలి. అసలు శిస్తు వసూలు చేయడానికి మనకి Act వున్నదా అని అడుగుతున్నాను.

శ్రీ వి. బి. రాజు:—అసలు ప్రభుత్వానికి సలహా ఎక్కడ నుంచి అయినా దొరకనివ్వండి. పాత శాసనాల క్రింద వసూలు చేయడానికి అవకాశం వుంది. ఈ తీర్పు వచ్చిన తరువాత కూడ ప్రభుత్వం యొక్క అభిప్రాయం అదే. అది కాదు అని చెప్పి ఏది అయినా ఒక competent అథారిటీ నుంచి ఒక నిర్ణయం వచ్చినట్లయితే ప్రభుత్వం తప్పక శిరసా వహిస్తుంది.

శ్రీ జి. లచ్చన్న:—అసలు శిస్తు వసూలు చేసే అధికారం కలిగిన చట్టం ప్రభుత్వం దగ్గర ఏ దైన వున్నదా ? అని ఒక భోగట్టా అడుగుతున్నాను. దీనికి వ్యాఖ్యానాలు, విమర్శలు అనవసరం. అసలు శిస్తు వసూలు చేసే అధికారం కలిగిన చట్టం ప్రభుత్వం దగ్గర వున్నదా అన్నదే ప్రశ్న. దీనికి సరాసరిగా వుంటే వున్నదని, లేకపోతే లేదని సమాధానం చెప్పవచ్చు. అంతేగాని legal advice ఏమి ఇచ్చారు అన్నదానికి సంబంధించిన ప్రశ్న కాదు. ఇందాకా మంత్రిగారు శలవు ఇస్తూ cess లకు సంబంధించిన వ్యవహారం ఇందులో లేదన్నారు అదనపు శిస్తు నాలుగు లక్షలు తొంభయివేలు అవి ఎపుడు అయితే వస్తున్నారో ఆ 4,90,000 మేరకు అయినా ప్రతి పక్క రూపాయకు 6 అణాలు చొప్పున cess వసూలు చేసి వున్నారు. అసలు శిస్తే అక్రమం వున్నపుడు ఆ cess లు కూడ అక్రమం అని ప్రభుత్వం గుర్తించిందా లేదా ; గుర్తించినపుడు దాని వాపసు గురించి ఏమి ఆలోచిస్తోంది.

శ్రీ వి. బి. రాజు:—శాసనాలు లేవు అన్నారు. కాని వున్నవి. అవి :

(1) The Andhra Pradesh Land Revenue Additional Assessment Act.

(2) Andhra Pradesh Commercial Crops Act. (3) The Andhra Pradesh Land Revenue Surcharge Act. (4) The Madras Land Levy Surcharge Act of 1954. (5) The Madras Land Revenue Surcharge Act of 1955. ఇవన్నీ వున్నవి. పాత శాసనాలు వున్నవా? అని అడిగారు. పాత శాసనాలు వున్నవి. అవి ఇప్పటికి బ్రతికేవున్నవి.

శ్రీ టి. నాగిరెడ్డి:— ఈ శాసనసభలో ఈ శాసనాలన్నిటిని మనం రద్దు చేశాం. ఆ శాసనాలు స్థానే మనం ఒక క్రొత్త చట్టం చేశాం. ఆ శాసనాలు ఇప్పుడు లేవు. They are scrapped. Except as a waste paper they don't exist. అయినప్పుడు మీరు ఏ injection ఇచ్చి మీరు life ఇచ్చారో will you please tell us! అంతే గాని, నా point ఏమిటంటే వాటికి life వుందా లేదా? అనేది చర్చ అనవసరం. Life వుంది అని మేము అనుకుంటున్నాము. లేదు అని మీరు prove చేసుకోండి అని అంటున్నారు. అవి ఏవో prove చేసుకోవటానికి తంటాలు పడేవాళ్ళం పడతాం. అది వేరే విషయం.

Mr. Speaker :- Hon. members want to know if there is any Act under which the Government is empowered to collect land revenue. That is the first thing. Other Acts were passed later on. This point was raised by Mr. Tenneti Viswanatham when the Land Revenue Additional Assessment Bill was before the House and this was also taken to the High Court on two occasions—the Madras High Court as well as the Andhra Pradesh High Court—and then the High Courts gave a decision. If I remember correctly, in one decision, they said, there is an Act for the Land Revenue recovery; strictly speaking, there is no Act under which the Government is collecting Land Revenue, but they said, the Government have got a right to collect Land Revenue.

Sri G. Latchanna :- It is Madras High Court, and not Andhra.

Mr. Speaker :- I do not remember exactly what all have transpired at that time. This was discussed when the Land Revenue Additional Assessment Bill was before this House for consideration. Any how, that matter was agitated at the High Court and a decision was given by the High Court. The question which the hon. Member is asking is, is there any Act under which the Government is entitled to collect Land Revenue. That is one thing. The second thing is—we are only trying to make confusion worse confounded—now the Additional Assessment Act has been struck down by the Supreme Court. Ultimately, that is the final decision of the Supreme Court. Now, the point arises, whether under the Commercial Crops Act and the Land Revenue Surcharge Act, the Government are entitled to collect. Under the Land Revenue Additional Assessment Act, they were repealed. Now that this Act has been held to be invalid by the Supreme Court, the question is whether the Government have got a right to collect under the Land Revenue Surcharge Act, the Commercial Crops Act, etc. That is a point for the Government to get clarified.

Now from 1962, i. e., after the Additional Assessment Act was passed by this House, Land Revenue under that Act had been collected during these five years and naturally the Government must account how much amount had been collected from each ryot. Now, the Government is of the opinion that these Acts, namely, the Commer-

cial Crops Act and the Land Revenue Surcharge Act, come into force again. Then again, the Government have to get the accounts prepared by the Village Officers regarding the amount which each ryot has got to pay finally and then if it is a question of refunding they have got to do it or if it is a question of adjustment they have to adjust against the amount payable by the ryots in future or if they can still collect from the ryot, they can do so. I think that is the position. Is it not so ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మనం cess వసూలు చేశాం. ఆ cess దేనిమీద వసూలు చేశారు. Additional tax ఏది అయితే వున్నదో దాని మీద వసూలు చేశారు.

మిస్టర్ స్పీకర్ :— Cess వసూలు చేశారు. అసలు Commercial Crops Act, Surcharge Act, ఇవి రెండు ఉన్నవి. వీటిమీద మళ్ళీ cess వసూలు చేయ డానికి హక్కు వుంటుంది కదా।

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మీరు చెప్పింది చాలా clear గా వుంది. కాని దానికి additional point ఇంకొకటి వుంది. దానిని మనవిచేస్తాను. ఇప్పుడు ఏది అయితే Additional Tax వసూలు చేశామో ఆ ratio మీద cess కూడ వసూలు చేశాము. ఇది ఎప్పుడయితే రద్దు అయిందో తక్కిన బిల్లులు వున్నవా లేవా। అన్నది వేరే విషయం. Additional tax మాత్రం రద్దు అయిపోయింది. Additional tax proporationete గా వసూలు చేసిన cess refund కావలసిందే గదా. కాని అది కలిపివేస్తున్నారు.

Mr. Speaker :– Certainly. When the Act itself is held to be invalid, the cesses in excess collected on that naturally have got to be refunded. Why did he get that doubt at all ?

శ్రీటి. నాగిరెడ్డి: — ఆ సంగతి మంత్రిగారు చెప్పడం లేదు. మీరు చెప్పిన టువంటి మాట Additional assessment మీద వేసినటువంటి పెస్సును తప్పనిసరిగా ఏదో ఒక రూపంలో in the form of adding it to the future collections of taxes — వసూలు చేస్తారా అని లచ్చన్నగారు అడిగితే మంత్రిగారు తెలివి తేటలతో దాని సంగతి మాట్లాడకుండా దాటవేశారు.

Mr. Speaker: —That automatically follows.

శ్రీ టి. నాగిరెడ్డి: — Commercial Crops Act తదితర Acts వున్నాయి. వాటి మీద future లో కలిపి చేయవలెను కదా అనే మీమాంశకాపి. గతంలో కలిపి చెయ్యడానికి వీలులేదు.

Mr. Speaker: —There is one practical difficulty, Mr. Nagi Reddy. During those four years, because those Acts were not in force, I don't think the village Officers would have prepared the accounts.

Sri T. Nagi Reddy: —Not only that Sir.

Mr. Speaker: — I mean, the particulars of acreage under which commercial crops were raised, they would not have. But anyhow,

they might be having some accounts. అడంగలు ఏదోవుంటుంది పైడవారి వుంటుంది. దాన్నిబట్టి తయారు చేసుకోవాలి.

శ్రీ టి. నాగిరెడ్డి: — అది వున్నట్లైతే తయారుచేసుకోవాలి. సర్చార్జికి తయారు చేసుకోవలసిన పనిలేదు. Even that they cannot collect so far as the Past years are concerned, i. e. during 1962-1967. ఎందుచేతనంటే ఈ చట్టం రద్దు అయినదికనుక వసూలు చెయ్యరు. కొత్తగా accounts చేసి ఈ నాలుగు సంవత్సరాలకు ఇప్పుడు మళ్ళీ వసూలు చేస్తామని accounts prepare చేస్తామని ఈ నలుగు సంవత్సరాలు వసూలు చేసిన అదనపు శిస్తును దానిని మేము cancel off చేసి, నీవు యివ్వవలసినది యివ్వమని అడిగే హక్కు ప్రభుత్వానికి వుంటుందా లేదా అని అడుగుతున్నాను. Past Act which has been scrapped for various reasons cannot become alive for 1962. If they want to bring it to life again, it can be brought to life through a different process only in 1967, probably, in June when they are going to bring new taxes into effect. అంతేకాని ఈ పన్నులను మేము 1962 నుంచి చేస్తామని ప్రభుత్వం చెప్పలేదు. చేప్పకూడదు కూడా. జీతాలు యిచ్చేటప్పుడు వెనుకనుంచి జీతాలు యిస్తామని చెప్పరు. ముందునుంచి యిస్తామని అంటారు. కానీ వసూలు చేసేటప్పుడు వెనుకనుంచి వసూలు చెసేటప్పుడు వెనుకనుంచి వసూలు చేస్తామంటే ఎట్లా. No body will agree to it Sir, morally, politically and economically.

Mr. Speaker:— Now I think we will conclude and go to the other business. Let them consult the Legal Pandits.

శ్రీ జి. లచ్చన్న:— Repeal అయినటువంటి శాసనాలు "The Andhra Pradesh Land Revenue Cess Revision Act; Madras Land Revenue Act 1956; Madras Land Revenue Surcharge Act 1955; Andhra Pradesh Act 1956; The Andhra Pradesh Land Revenue Surcharge Act 1957; The Andhra Pradesh Commercial Crops Act 1957" ఆ అయిదు Acts రిపెల్ అయివాయి. వాటిమీద పెద్ద చర్చ కూడా వచ్చింది. కోర్టు చర్చించింది. అదనపు శిస్తు లెవీచేసిన 3, 4, 5 క్లాజులను గురించి కోర్టులో dispute చర్చకు వచ్చింది. తీర్పు యిచ్చింది కానీ రిపెల్ చేసిన subject కోర్టులో ఎవరూ dispute చెయ్యలేదు. గవర్నమెంటు appeal లో కూడా point raise చెయ్యలేదు. అది మాకు automatic గా విశ్వరూప సందర్శనంగా సంక్రమిస్తుంది అనుకుంటే పొరపాటు అవుతుందని మనవిచేస్తున్నాను.

Sri C.V.K. Rao:— I have sent a letter that half-an-hour discussion may be allowed on this question for the reasons set out therein.

Mr. Speaker:— I will allow two hours, and not half an hour, provided—

Sri C.V.K. Rao:—I request that the Advocate General may be called for so much so he can give the benefit of his views.

Mr. Speaker:— That is at the appropriate time, if necessary.

Sri C.V.K. Rao:— That will facilitate the discussion.

Mr. Speaker:— At the appropriate time, if necessary, I shall send for him.

## ADJOURNMENT MOTIONS

*re* :-COMMUNAL RIOTS IN NIZAMABAD

Mr. Speaker :—There are two adjournment motions given notice of by members. The first is given notice of by Sri. Badrivishal Pitti, Sri Sultan Salahuddin Owaisi, Khaja Nizamuddin and Sri Ahmed Hussain. The motion reads as follows :

"Communal riots took place in Nizamabad on 22-2-1967 in which it is reported that 11 persons were killed, several houses and huts were set on fire. Loss of property and tension still prevails there. There is a feeling among the public that the life and property are insecure and Government failed in its duty."

Now, at this stage, I am only concerned with regard to the admissibility of the motion. Please do not get into the merits. As you know, the concerned Rule says: it must be a matter of recent occurrence. it must be a matter of urgent public importance, etc. etc The motion shall be restricted to a specific matter of recent occurrence; the motion shall not raise a question of privilege, etc. The question is whether your motion is in conformity with the conditions laid down under Rule 65. One of you can speak. Incidentally, I may state that the incident took place on the 22 nd February while today is 24th March. At that time. Assembly was not yet constituted and general election was going on. So, for the first time, the House met on 18th for taking oath and later on 21 st. But still the question is whether incidents which had happened some time before this House was constituted should be taken into consideration as matters of urgent public importance and as a matter of recent occurrence. That is the point.

श्री बदरीविशाल पिट्टी (महराजगंज) :—अध्यक्ष महोदय। यह जो समस्या हिन्दू मुसलिम की......

Mr. Speaker :—I am in a very helpless position. I can not follow him, If he knows English, he may speak in that language.

श्री बदरीविशाल पिट्टी :—इसके लिये तो मैं माफी चाहूंगा क्योंकि मैं अच्छी तरह से......

Mr. Speaker :—In that case, I won't be able to follow him. I must seek the help of somebody, rather get translated and then later on give my opinion

श्री बदरीविशाल पिट्टी :—जी हां वही अच्छा रहेगा। क्योंकि यह चीज हमको अंग्रेजों से विरासत में मिली है। यह जो तनावपूर्ण स्थिति है वह न सिर्फ निजामाबाद में है बल्कि हैदराबाद में भी इसी स्थिति का विस्तार हो रहा है। हैदराबाद में ऐसे कई मोहल्ले हैं। यहां हाल ही में एक कत्ल हो गया है उसको हिन्दू मुसलिम साम्प्रदायिक दंगे का रूप देने की कोशिश की जा रही है। मैं समझता हूं कि यह अपने समाज ही के ताने बाने को अस्त व्यस्त कर रहा है। इसलिए मैं यह आग्रह करूंगा कि आप इस स्थगन प्रस्ताव पर जरूर विचार करें और बहेस करने का अवसर दें।

శ్రీ టి. నాగిరెడ్డి:—ఈ విషయంలో ఒక మాట చెప్పదలుచు కున్నాను. ఇది ఫిబ్రవరిలో జరిగినటువంటి సంఘటన, పత్రికల్లో చూడగా 4, 5 రోజులనుంచి కూడా there seems to be a certain disturbed atmosphere there. అన్ని details పత్రికల్లో రాలేదనుకోండి.

మిస్టర్ స్పీకర్:—నా Notice కు రాలేదు. మిగతా విషయాలు ఏమి జరిగాయో నాకు తెలియదు.

శ్రీ టి. నాగిరెడ్డి:—అయినా అది అంత సీరియస్‌గా ఉంటే ఈ type of atmosphere ను prolong చెయ్యడం మంచిదికాదు కనుక ఏ రూపంలో అయినా సరే దీన్ని lessen చెయ్యడానికి గాను కొంత calm almosphere లో తీసుకోవలసిన బాధ్యతలను గురించి చర్చించడం మంచిదేమో ననిచెప్పే ఉద్దేశ్యంతో ఈ adjournment motion ను ఒప్పుకుంటే మంచిదని అనుకుంటున్నాను.

شری ساطان صلاح الدین اویسی (چار مینار) ۔ اسپیکر سر ۔ نظام آباد کے فسادات کی کامل ذمہ دار حکومت ہے ۔ اس سال ایک سال میں تین مرتبہ فسادات ہوئے ۔ تین مرتبہ فسادات ہوئے مگر کلکٹر کا تبادلہ نہین کیا گیا اور نہ ڈی ۔ ایس ۔ پی ۔ کا تبادلہ کیا گیا ۔ ابتک بھی مسلسل فسادات ہو رہے ہیں مگر کلکٹر کا تبادلہ نہیں کیا گیا ۔ انکا تبادلہ اسلئے نہیں کیا گیا کہ وہ پریسیڈنٹ آف انڈیا کے نواسے داماد ہین ۔ جبتک ....

Mr. Speaker :—Do not enter into the merits. We are concerned with the admissibility of the motion. The question is, whether it is one of recent occurrence.

شری سلطان صلاح الدین اویسی ۔ اب بھی فسادات ہو رہے ہیں ۔ اب بھی لوگوں کو گرفتار کر رہے ہین مگر زخمیون کو نہیں دیکھا جا رہا ہے ۔

Mr. Speaker :—I am not aware of those facts. His notice does not disclose all those things. Why did he not mention it in the notice?

شری سلطان صلاح الدین اویسی ۔ پولس کی نا اھلی کی وجھ سے یہ ہو رہا ہے کب تک آخر یہ سلسلہ چلتا رھیگا ۔

Sri K. Brahmananda Reddy :—I protest very strongly against this language by Mr. Owaisi. What has President of India got to do with this? I am very sorry, Sir, that this hon. Member has been making all sorts of allegations; I have observed in the past and I have got my reports also. I would request him to restrain his tongue.

Mr. Speaker :—If he makes the speech in English or Telugu, I could do something. Unfortunately. I am not able to follow what he says.

شری سلطان صلاح الدین اویسی ۔ تین مرتبہ فسادات ہوئے ....

శ్రీ వి. బి. రాజు:—నిజామాబాదులో గత కొద్ది కాలంలోనూ మూడు సార్లు యిటువంటి మత కలహాలు జరిగాయి; అక్కడ వుండే అధికార్లను మార్చలేదు; ముఖ్యంగా కలెక్టరుగారిని అక్కడి నుండి మార్చకుండా వుండడానికి కారణం ఆయన రాష్ట్రపతి రాధాకృష్ణన్‌గారి మనుమరాలి భర్త కావటమే – అంటూ చెబుతూవచ్చా డాయన. ఇది చాలా అభ్యంతర కరమైన విషయం అని నేను మనవి చేసుకుంటున్నాను.

*Sri. K. Brahmananda Reddy:*—I want that to be expunged, Sir.

*Mr. Speaker:* – I will consider about it. What have you got to say regarding the admissibility.

Sri K. Brahmananda Reddy :—As you have rightly remarked, Sir, this is not a matter for an adjournment motion and secondly also I may submit that discussion on Governor's Address is going on and they can raise the matter and I can reply. I entirely agree with Mr. Nagi Reddy and others that అక్కడ కానివ్వండి, యిక్కడ, కానివ్వండి, ప్రతి చిన్న విషయానికీ కమ్యూనల్ కలర్ యివ్వాలని చూస్తున్నారు. దాన్నిగురించి మనం చాలా జాగ్రతగా ఆలోచించుకోవలసిన అవసరంవుంది. అందుకనే ఈ రోజు సాయంత్రం కొంతమంది మిత్రులతో — ఇక్కడవున్న శాసన సభ్యులుగాని, కొంత మంది యితర పెద్దలుగాని వారందరినీ జూబిలీ హాలులో సమావేశ పరుస్తున్నాను. నేను మనవిచేసేది ఏమిటంటే–నిజామాబాదులోగాని, యిక్కడగాని కొంతమంది పెద్దలు చేసే speeches విషయంలోనూ, వారు సేకరించే information విషయంలో గాని కొంత జాగ్రత్తగా వుండాలని మనవి చేస్తున్నాను. ప్రతి చిన్న విషయానికి – ఎవరో యిద్దరు పోట్లాడుకున్నా గట్టిగా మాట్లాడుకున్నా – దానికి ఒక కమ్యూనల్ కలరుయిచ్చి దాన్ని పెద్దగా చేసి అట్మాస్ఫియరు (atmosphere)ను కలుషితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి ఏమి చర్యతీసుకోవాలి, ఎట్లా అదుపులో పెట్టాలి అనేది కూడా ఆలోచించవలసిన విషయం. నేను అక్కడ వారందరితోనూ మాట్లాడిన తరువాత ఏమిచర్యలు తీసుకోవాలనేది ప్రభుత్వం తప్పక ఆలోచిస్తుంది. ఈ కలుషిత వాతావరణాన్ని సృష్టించడాన్ని ఎంత శీఘ్రంగా అదుపులోకి తీసుకువస్తే అంత మంచిదనే అభిప్రాయం ప్రభుత్వానికి వుందని మనవిచేస్తున్నాను.

( Some hon. Member rose in his seat )

Mr. Speaker:–I am sorry, I am not allowing it. Please excuse me. I request him to resume his seat. Please excuse me. Please sit down.

శ్రీ అహ్మద్‌హుస్సేన్ (సీతారాంబాగ్) :—నిజామాబాదులో 18 మంది చనిపోయారు – ప్రభుత్వ లెక్కల ప్రకారమే మరో 150 మంది ఆస్పత్రిలో admit అయినారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారే స్వయంగా చూశారు. ఇంత విషయాన్ని చిన్న విషయం అనడం బాగు అనిపిస్తుందా? మీరు స్వయంగా వెళ్ళిచూసి, అసలు ఎందుకు యిట్లా జరుగుతోంది అని ఆలోచించాలిగాని దాన్ని చిన్న విషయంగా తీసేస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :—మీరు ముఖ్యమంత్రిగారు చెప్పింది సరిగా అర్థంచేసుకోలేదు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అసలు ఎందుకు మొదలు పెట్టబడిందో అది ఆలోచిస్తే అసలు కారణం తెలుస్తుంది.

శ్రీ అహ్మద్‌హుస్సేన్:—అసలు అక్కడ ఎందుకు యివన్నీ జరుగుతున్నాయి; అట్లా చేసేవారివెనుక ఎవరు వున్నారు ? యిప్పటికి మూడుసార్లు యిట్లా ఎందుకు జరిగింది అనేది పరిశీలించే దానిమీద మీరు చర్యతీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:—వారు చెప్పేవిషయాన్ని మీరు సరిగా అర్ధంచేసుకొనలేదు. నిజామాబాదులో జరిగిన విషయాన్ని చిన్న విషయం అని వారు చెప్పలేదు. అక్కడ 13 మంది చనిపోయారు; చాలా మందికి గాయాలు తగిలాయి. దానిగురించి విచారణ జరిపించవలసిందే. కాని ఏ బజార్లోనో యిద్దరు కొట్టుకుంటేనూ, ఏదైనా చిన్నవిషయం జరిగినదానికి communal colour యివ్వడం అనేది మంచిది కాదని వారు చెప్పిన విషయం. నేనర్ధంచేసుకున్నంత వరకూ వారు చెప్పిందంతే.

శ్రీ అహ్మద్‌హుస్సేన్ :—అక్కడ వున్నవారికి రక్షణ యివ్వడానికి బదులు వారినికూడా అరెస్టు చేస్తూవుంటే ఎట్లా? దీన్ని గురించి చర్చించడానికి సమయం యివ్వాలని నేను కోరుతున్నాను.

Mr. Speaker :—In view of the statement made by the Chief Ministr, the adjournment motion is disallowed.

*re* :-HARRASMENT OF THE FAMILIES OF JANSANGH WORKERS

Mr. Speaker :—Now I go to the other adjournment motion to which Sri A. Madhava Rao has given notice. It reads like this:

"During and after general elections, there have been instances in the city wherein a section of the society constituted mainly of Hindus particularly families of Jan Sangh workers were being harassed and victimised by goonda elements of another section of the people. There were several cases reported to the police. On the night of 20th March. 1967, one Jitender Pratap of the Madras Army Engineering who has been the relative of Jan Sangh workers was attacked and brutally murdered which resulted in instantaneous death while he was passing through Alijah Kirda in the old city. Specially, a section of the people living in the old city are under constant threat of danger to their property and life, particularly families of Jan Sangh workers. It has become more dangerous to move about after 6-30 P. M. every day. There is absolutely no protection for them etc. "

Now, regarding admissibility, what have you got to say? Your notice is as vague as it ought to be except for reference to one incident, i. e., on 20-3-1967.

Sri A. Madhava Rao :—I mentioned it as one of the illustrative cases. I have referred to the changed atmosphere as such. Now the point is, on 20th, a murder took place. If it is a solitary murder, I would not have mentioned it as such, but the general trend could be seen as was indicated to me by several business people as well as Arya Samaj leaders and several Advocates. When I went to pay homage to the departed soul, they expressed to me—

Mr. Speaker :—As I said, I am at this stage only concerned with the admissibility. Hereafter if it is a question of Members entering into the merits, I will straightaway disallow it in my Chambers.

Sri A. Madhava Rao :–It is of recent occurrence.

Mr. Speaker :—If it is a question of going into merits even in the preliminary stage, I won't even call it in the House. It is only after I admit the notice, the question of speaking on merits arises. Now, I am concerned with the admissibility of the notice which he has given. Under Rule 65, now the question is, whether it is a matter of recent occurrence and whether it is a matter of urgent public importance, etc. If his notice complies with the conditions laid down under Rule 65, then I will consider. Please enlighten me on this point.

Sri A. Madhava Rao :–It complies with the two ingredients. It happened on 20th March and is of recent occurrence. Further, when I gave the adjournment motion, the whole atmosphere was tense. Therefore, it is a matter of public importance because the entire atmosphere is surcharged with bad odour. On 21st when I gave this notice. it could be seen that the entire atmosphere was surcharged with fear and breach of peace and there is no possibility of any person being able to move about after 6-30 P. M. in the old city. Therefore, when the situation is like that in the old city and when people are not able to move about, it is a matter of public importance.

Mr. Speaker :–Now, the Chief Minister.

Sri K. Brahmananda Reddy:—Sir, this motion is as vague as it can be. It can never form subject of an adjournment motion, because an adjournment motion must raise a definite matter of public importance. Secondly, as I have already submitted, Sir, let us not jeopardise the general interest also while steps are being taken to see how best we can have a much better atmosphere in the city.

Sri A. Madhava Rao :– One submission, Sir. The hon. Chief Minister said my motion is as vague as anything. But I wish to say that the ingredient of public importance is there in view of the atmosphere and the tense situation which is hanging upon those persons who are living there and likely breach of peace.

Mr. Speaker :– The point is this. Several murders take place in the city. Simply because the murder takes place, it cannot become subject of an adjournment motion in this House.

Sri A. Madhava Rao :– I agree.

Mr. Speaker :– It must be a matter of urgest public importance. Simply because a murder takes place, it does not become a matter for consideration under Rule 63 i.e., to become subject matter of an Adjournment Motion. So, here is your citing an instance where a person was murdered on 20–3–1967. Simply because one person was murdered on that day, it does not become a matter of urgent public importance.

Sri A. Madhava Rao :- I can see that if it is a question of solitary murder. But what I intend to say is that I am not—

Mr. Speaker :- His contention probably is that it has got some thing to do with communal tension.

Sri A. Madhava Rao :- Not even that. I am least bothered. In the old city, people are afraid of breach of peace and they are not able to move about; that is the state of affairs. If I may be permitted to recall, one of the hon. Ministers when he was passing through on that day he had to receive pelting of stones and had to ask the driver to proceed quickly. As a matter of fact, in the old city, I am told, there is terrible tension. If it is a question of mere murder and investion, there is no need to bring this motion. We are much concerned about the situation.

Mr. Speaker :- Any way, I do not consider it to be a matter of urgent public importace to warrant consideration under Rule 63. I am disallowing it.

## PAPERS LAID ON THE TABLE

### Annual Report of M/s. Praga Tools for 1965-66

Sri K. Brahmananda Reddy :- Sir, I beg to lay on the Table in compliance with section 619-A(3) of the Companies Act, 1956, a copy of the Annual Report of M/s, Praga Tools Ltd., for the year ended 31st March, 1966 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India.

### Amendment to the Andhra Irrigation Works (Levy of compulsory Water Cess) Rules, 1956

Sri V. B. Raju :- Sir, I beg to lay on the Table under section 12(5) of the Andhra Pradesh (A..dhra Area) Irrigation Works (Levy of Compulsory Water Cess) Act, 1955. a copy of the amendment issued to notice in Form III prescribed under the Andhra Irrigation Works (Levy of Compulsory Water Cess) Rules, 1956, published at page 543 of Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated 29th September, 1966.

### Rules made under section 69 (1) of the Andhra Pradesh Panchayat Samithies & Zilla Parishads Act 1959

Sri T. Ramswamy :- Sir, I beg to lay on the table under sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishad Act, 1959, a copy of each of the following notifications with which certain rules made under sub-section (1) of section 69 of the Act have been published in the Gazette.

| Sl. No. (1) | Reference to the G. O. and date with which notifications have been published in the Gazette (2) | Reference to the Gazette and date (3) |
|---|---|---|
| 1. | G,O.Ms. No. 98 Panchayati Raj (Sam, III) Dept. dated the 19th February, 1966. | Page 2 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette dated 10th March 1966. |
| 2. | G.O.Ms. No. 645 Panchayati Raj (Est. III) Dept., dated the 2nd August, 1966. | Pages 1-2 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette No. 19 dated 1-9-1966,. |
| 3. | G.O.Ms. No. 674 Panchayati Raj (Sam. III) Dept., dated the 16th August, 1966. | Pages 164-165 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette No. 19 dated 1-9-1966. |
| 4. | G.O.Ms. No. 675 Panchayati Raj (Sam. III) dated the 16th August, 1966. | Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette date 1-9-1966. |
| 5. | G.O.Ms. No. 688 Panchayati Raj (Sam. III) dated the 18th August, 1966. | Pages 1-2 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette No. 20 dated 8-9-1966. |
| 6. | G.O.Ms. No. 704 Panchayati Raj (Sam. III) Dept., dated the 20th August, 1966. | Page 2 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette No. 20 dated 8-9-1966. |
| 7. | G.O.Ms. No. 794 Panchayati Raj (Sam. III) Dept., dated the 15th September, 1966. | Pages 1, 1-102 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette No. 22 dated 6-10-1966. |
| 8. | G.O.Ms. No. 847 Panchayati Raj (Sam. III) Dept., dated the 3rd October, 1966. | Pages 203-204 of Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette No. 23 dated 27-10-1966. |
| 9. | G.OMs. No. 848 Panchayati Raj (Sam. III) Dept., dated the 3rd October, 1966. | Pages 204-205 of the Rules Supplement to Paat VII of the Andhra Pradesh Gazette No. 23 dated 27-10-1966. |

| 1 | 2 | 3 |
|---|---|---|
| 10. | G.O.Ms. No. 893 Panchayati Raj (Sam. III) Dept., dated the 17th October, 1966. | Page 208 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette No. 24 dated 10-11-1966. |
| 11. | G.O.Ms. No. 892 Panchayati Raj (Sam. III) Dept., dated the 17th October, 1966. | Page 208 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette No. 24 dated 10-11-1966. |

Mr. Speaker :- Papers laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఫిబ్రవరి 1966 లో G. O. వచ్చింది. 10-3-66 న gazette notification అయ్యింది. మనం 1967 లో వున్నాము. మంత్రిగారేమో యిప్పుడు క్రొత్తగా వచ్చారు. యిటువంటి delays యికముందు జరుగకుండా చూడవలసిందని హెచ్చరిక చేస్తున్నాను

శ్రీ టి. రామస్వామి:— Delay కాకుండా చూస్తానండి.

## GOVERNMENT BILL

### THE ANDHAR PRADEH SUGARCANE (REGULATTION OF SUPPLY AND PURCHASE) AMENDMENT BILL, 1967

The Minister for Agriculture (Sri P. Thimma Reddy): Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967."

Mr. Speaker:–Motion moved.

Sri S. Vemayya:—On a point of order Sir. Leave grant చేయమంటున్నారు వ్యవసాయమంత్రిగారు ఈ బిల్లు తెలుగులో యివ్వబడలేదు ఏదైనా బిల్లుకు తెలుగులో పెట్టినప్పుడు మాత్రమే take up చేయాలని rulings వున్నాయి. అందువల్ల ఈ బిల్లును తెలుగులో పెట్టిన తరువాతనే take np చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :–Only after leave is granted, the Bills will be published. I will ask them to get the Bills published in all the three languages. Only after leave is granted, that question arises.

Now, he is seeking leave of the House.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967."

(The motion was adopted)

Mr. Speaker :–Now, we will resume the discussion on the Governor's Address.

## BUSINESS OF THE HOUSE

Sri K. Brahmananda Reddy:–I think there was some call attention motion regarding House Surgeons.

Mr. Speaker :–Not today. It is not there on the Agenda. Is it to be called today ?

Sri C. V. K. Rao :–Yesterday, you said you will be giving an opportunity . .

Mr. Speaker :—I have asked my office to find out the date which is convenient to the hon. Minister. If he gives the date, then, of course, the member will be informed.

Sri K. Brahmananda Reddy :–If it is to be called today, I will reply today.

Mr. Speaker :–I won't do it. I will call it day after tomorrow.

Sri C. V. K. Rao :–The strike is going on. The strike of House Surgeons and Doctors is a matter which affects the patients.

Mr. Speaker :–I will ask the office to find out the date which is convenient to the Minister and then inform the member.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- దానికి సంబంధంలేకుండా ముఖ్యమంత్రిగారు ఎప్పుడైనా statement యివ్వవచ్చు.

Mr. Speaker: I won't allow him to do that. The matter is posted for 26th.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR

శ్రీ బి. నరసింహారెడ్డి (కొల్హాపూర్):—అధ్యక్షా, నాల్గవ సార్వత్రిక ఎన్నికలు చాలా శాంతియుతంగా జరిగాయని శాంతిభద్రతలు చాలా సంతృప్తికరంగా నిర్వహించబడ్డాయని, జరిగినవి చాలా స్వల్పమైన ఘటనలు అని గవర్నరుగారి ప్రసంగంలో పేర్కొనబడింది. కాని యిక్కడ ఓటుహక్కును అపహరించడానికి హత్యలు కూడా ఈ జనరల్ ఎన్నికల్లో జరిగాయనేది వాస్తవం. పాలకవర్గపార్టీ తరఫున ఈ ఘటనలు జరిగాయంటే యీ జరిగిన ఘటనలు స్వల్పమైనవికావని నేడు హత్యలకు గురిచేయబడ్డ ఆకుటుంబాలు వారియొక్క ఘోషను తెలియజేస్తున్నాను. హత్యలు జరిగినటువంటి ఘటనలు, ఆహత్యలలో కార్చబడినటువంటి రక్తము ఆరకుండా తడిగాఉన్న ఆ రక్తమే ఈకోజున జరిగినటువంటి ఎన్నికలలో శాంతిభద్రతలు సంతృప్తికరంగా లేవనేటటువంటి విషయాన్ని చాలా స్పష్టంగా చాటిచెప్పుతున్నవి. ఇప్పుడు కఠినసత్యమేమిటంటె, వోటుహక్కును అపహరించడానికి ఇదివరకులాగాడబ్బులు, సారా, వొత్తిడి, నిర్బంధన అనేదేకాకుండా హత్యలు కూడా జరిగినాయి. ఓటు హక్కు అనేది అతి పవిత్రమని అన్నిపార్టీలుకూడా వేదికల మీదచెప్పుతున్నటువంటి సాధారణ విషయము. కాగా, అటువంటి పవిత్రమైన హక్కునే అపహరించడానికి హత్యలుకూడా జరిగినాయి. నా నియోజకవర్గములోని విషయం మనవి

చేస్తున్నాను. అనగా తుంగతుర్తి నియోజకవర్గములో ఎన్నికల కాలములో ఓటు హక్కు కోసం రెండు హత్యలు నా నియోజకవర్గములో జరిగినాయి. ప్రక్కన ఉన్నటువంటి నియోజకవర్గములో ఒక హత్య జరిగింది నా నియోజకవర్గములో ఈ హత్యలు అనేవి దౌర్జన్యముతోటి ఆరంభంఅయినాయి. ఫిబ్రవరి 1వ తారీఖున. పోరుమళ్ళ గ్రామంలో తుపాకులతో బయలుదేరిన నూరుమంది గుంపు tractors తో బయలుదేరి ఒక గ్రామంమీద బీభత్సంచేశారు. ఇది ఎందుకోసం? మూడురంగులజండా నాయకత్వాన ఎన్నికలప్రచారము అనే పేరుతో ఇది జరిగింది. ఈ దండయాత్ర 20 రోజులు వరుసగా జరిగింది. నాడు మనము రజాకార్ల దాడులని, ఆలాగె ఖమ్మం చెన్నారెడ్డి దాడులని, వెనుకటి పిండారిదాడులని అంటూఉండేవాళ్ళము. ఆలాగుననే, రోజూ ఒకగ్రామంమీద, 15 గ్రామాలలో వరుసపెట్టి బీభత్సంచేశారు. 20 కుటుంబాలమీద, 30 కుటుంబాలమీద చివరకు మిరియాలగ్రామంలో 50 కుటుంబాలను దగ్ధంచేసి ఆఇళ్ళలో ఉన్నటువంటి మామూలు కుండలతోసహా పగులగొట్టి ఉండడానికి కొంపలేకుండా, తినడానికి తిండికూడాలేకుండా వారిని నిరాశ్రయులుగాచేసి పారేశారు. పోరుమళ్ళగ్రామంలో polling రోజున ఒక హత్య జరిగింది. పోలింగు ఆరంభం అవుతున్నసమయంలో, కమ్యూనిస్టుపార్టీ వాలంటీర్లు తమప్రచారము చేసుకోడానికి అక్కడికిరాగానే వాళ్ళమీద పెద్దఎత్తున ట్రాక్టర్లతోవచ్చి తుపాకులతో దాడిచేసి ఆవిధంగా పోలింగురోజునకూడా హత్యచేయడం జరిగింది. ఆలాగుననే మిరియాలగ్రామంలో ఫిబ్రవరి 17వ తారీఖున కొమ్ముగోపయ్య అనే అతనిని ట్రాక్టర్లతో వచ్చి అక్కడఉన్నటువంటి పెద్ద గుంపుమీద, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త గుంపుమీద దాడిచేసి కొమ్ము గోపయ్య అనేఅతనిని తరిమి పట్టుకొని. చివరకు అతడు అక్కడికక్కడే చంపబడ్డాడు. అట్లాగే నా ప్రక్కన ఉన్నటువంటి నియోజకవర్గములో సందినెపల్లి గ్రామంలో,నక్కిరకల్లి నియోజకవర్గములో ఆకారపు దేశ్‌ముఖ్‌లు కాంగ్రెస్ జండాతో వచ్చి చీటీలుపంచినారు, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తమీద దాడిచేశారు. ఇది ఫిబ్రవరి 14వ తారీఖున జరిగింది. ఇక కొద్దిరోజులలో పోలింగు జరుగుతుంది అనగా, అదాడి మామూలు సంఘర్షణకాదు. ఒక plan వేసుకొని కత్తులు, గొడ్డండ్లు తీసుకొని దాడిచేసి చివరకు అక్కడ కమ్యూనిస్టుపార్టీ వాలంటీర్లను అక్కడికక్కడే హత్యచేశారు. అట్లాగె గుంటూరుజిల్లాలో గాజులలనిక గ్రామంలో ఈ హత్య జరిగింది. అక్కడ కాంగ్రెసు నాయకులు తమఅలవాటు ప్రకారంగా ఓట్లు కొనడానికి వెళ్ళితే అక్కడ ఉన్న వోటర్లు ఈ కార్యక్రమం ఏమిటని అక్కడ ఉన్న ఓటర్లతోటి వీరుకూడా నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తూఉంటె, దానిని అవకాశముగా తీసుకొని ఇద్దరి ఓటర్లను అక్కడికక్కడే హత్యచేశారు. ఇది పోలింగుకు కొద్దిరోజులముందు జరిగింది. ఆలాగె మరికొన్నిచోట్లకూడా ఈ హత్యలు జరిగినాయి. నల్గొండ తాలూకాలో విషప్రయోగంచేసి కూడా కాంగ్రెసునాయకులు హత్యచేశారు. ఇది కేవలం ఎన్నికల కక్షతో హత్యచేశారు అనేది అక్కడ సాధారణ వాస్తవంగాఉన్నది. అందువల్ల ఈ హత్యలు మొత్తం ఇప్పటికి మాదృష్టికి వచ్చినటువంటివి దాదాపు 8 హత్యలు ఉన్నాయి. ఇందులో ఆరు అక్కడికక్కడ దెబ్బలుగొట్టి గొడ్డళ్ళతో పొడిచి చంపినటువంటివి తక్కినరెండు విషప్రయోగంచేసి చంపినటువంటివి. ఇదిఏదో ఎన్నికలసందర్భంలో జరిగినటువంటి దౌర్జన్యాలుగా పేర్కొనవచ్చును. కాని కాదు. ఇది గ్రామాలను మొత్తంగా స్వాధీనము చేసుకొని మొత్తం గ్రామంమీద

బీభత్సం చేయడానికి కొన్ని వందలమంది ట్రాక్టర్లతో వెళ్ళి చేయబడినటువంటి దౌర్జన్యాలు. కేవలం నా యొక్క తుంగతుర్తి నియోజకవర్గములోనే 15 గ్రామాల మీద జరిగినటువంటి దౌర్జన్యాలు ఉన్నాయి. ఇక నా ప్రక్కన ఉన్నటువంటి మిరియాలగూడెం నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి కూడా బెనహోయింప బడలేదు. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి అలగడప అనేటటువంటి గ్రామంలోకి అంటె కాంగ్రెస్ అభ్యర్థి గ్రామంలోకి వెళ్ళినందుకు ఆ అభ్యర్థిమీద దౌర్జన్యంచేయడంజరిగింది. ఆ అభ్యర్థిని కాంగ్రెసు అభ్యర్థి వెంటఉన్నటువంటి గుంపు పట్టుకొని బాగా చితగగొట్టడం జరిగింది. అలాగె, నరసంపేట పట్టణములోకూడా ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీకివోట్లు వేశారని ఎన్నికలతెల్లవారే సంతకువచ్చినటువంటి వోటర్లమీద విపరీతమైన దౌర్జన్యాలు చేశారు. కొన్నివందలమంది కాంగ్రెస్ వాలంటీర్లువచ్చి విపరీతమైన దౌర్జన్యం చేయడం జరిగింది. ఇది నిరాకరించడానికి వీలులేనటువంటి సత్యము. ఈ బీభత్సం తాలూకా headquarters లో జరిగిందన్నమాట, ఇది కేవలం సామాన్యమైన దౌర్జన్యంకాదు. ఒక రజాకార్ల దండులాగా వచ్చి అమాంతంగా మీదపడి ఫలానా గ్రామస్తులు కమ్యూనిస్టుపార్టీకి ఓటు వేశారు అనేటటువంటి కక్షతోటి ఆ గ్రామస్తులు రాగానే చేసినటువంటి దౌర్జన్యము. ఈ దౌర్జన్యం పీతానగరం గ్రామంలో ఎన్నికలకు ముందు, ఎన్నికల కోసం కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ఇల్లిల్లు తిరిగి అక్కడ ఓటు ప్రచారం చేస్తూ ఉండగా ఆ గ్రామ ప్రజలపై, చుట్టు నాలుగు గ్రామాల దొరలు దేశ్‌ముఖ్‌లు మూడు రంగుల జండాతో వెళ్ళి ఆ గ్రామ కమ్యూనిస్టు కార్యకర్తలపై, వారి అనుచరులుగా ఉన్న రైతు కూలీలపై కత్తులు, గొడ్డండ్లతో దాడిచేస్తే, చివరకు ఆ 15 మంది ఆ దెబ్బలకు గురిఅయినారు. ఈరోజు నరసంపేట హాస్పిటల్‌లో ఆ దెబ్బలు తగిలిన వారు కనీసం 30 మంది అక్కడ record అయివున్నారు. తలలు బ్రద్దలై, కాళ్లు రెక్కలు విరిగినటువంటివారు. అదిగాక ఇతరులు ఎంతోమంది దెబ్బలు తిన్నవారు అక్కడ స్థానికంగా హాస్పిటల్‌లో చేర్చబడలేక, చేర్చడానికి అవకాశం లేనటువంటి పరిస్థితులలో ఉన్నారు. చివరకు, ఈ దాడులు, దౌర్జన్యాలు ఇంకా ఎట్లా జరిగినాయంటే కమ్యూనిస్టుపార్టీకి ఓటువేశారు అని చెప్పి, కొంతమంది రైతులు వేరుశనగకాయ అమ్మకోడానికి తీసుకుని వస్తూవుంటే, వారిమీద దాడిచేసి ఆ శనక్కాయను లాగుకొని అప్పటికప్పుడే ఒక బావిలోకి పడవేసి, తరువాత దానిని వృధాగా ఎందుకు పోనివ్వాలని ఆ రైతులు వెళ్ళిపోయిన తరువాత, దానిని తీసుకుని ఎండపెట్టి, అమ్ముకొన్నారు. ఇది పోలీసుకు తెలుపుకొన్నా, పోలీసు తీసుకొన్న చర్యలు ఏమీలేవు. ఇది యెట్లా జరిగింది, పోలీసు ఇచ్చినటువంటి అవకాశము ఏమి అనేది తరువాత చెప్పుతాను, అలాగే, దీక్షకుంట అనే గ్రామంలో అటువంటిదే జరిగింది. అయితే యిక్కడ అన్నిటికంటె serious విషయం ఏమిటంటె, హుజూర్‌నగర్ నియోజకవర్గములో పతేపురం అనే గ్రామంలో అక్కడ కె. నారాయణ అని ఎన్నికల కమ్యూనిస్టు సభ్యుడు ఆయన కేవలం ఎన్నికల ప్రచారంకోసం ఆ గ్రామానికి పోలింగు రోజున వెళ్ళితే, అక్కడ కమ్యూనిస్టుపార్టి కార్యకర్తలు ఎవరూ పోలింగురోజున అక్కడ ఉండకుండా చేయాడానికోసం, అక్కడ ఆ కె. నారాయణమీద దాడిచేసి అతనిని తీవ్రంగా గాయపరచి అతనికి కాళ్లు రెక్కలు విరగగొట్టారు. చివరకు ఆయన ఆస్పత్రిలో వేయబడి 10, 12 రోజులు అక్కడ ఉండవలసి వచ్చింది. యీ దాడులకు దౌర్జన్యాలకు గురిఅయిన గ్రామాలు కొన్ని వందలున్నవి; కుటుంబాలు వెయ్యికిపైగా వున్నవి.

[ Sri V. Palavelli in the Chair ]

ఇది ఎన్నికల కాలములో ఓటుకోసం, ప్రచారంకోసం కాంగ్రెసు నాయకులు పెద్ద గుంపులుగా బయలుదేరి చేశారు. ఆయుధాలు తుపాకులు ఉపయోగించారు. ఫిబ్రవరి 1వ తేదినుంచి అక్కడ సంజీవరెడ్డిగారు తుంగతుర్తి గ్రామంలో వోటింగ్ పెట్టినప్పటి నుంచి ఫిబ్రవరి 21 వ తేదివరకు తుపాకులు రోజుకు ఒక గ్రామంలో పేల్చబడ్డాయి. ఇది దాచినా దాగని సత్యం. రోజుకు ఒక గ్రామంలో తుపాకులు పేల్చడం, కత్తులు, గొడ్డళ్లు వందల మంది గుంపులుగా తీసుకువెళ్ళడం ఎన్నికలలో జరిగింది. మరి పోలీసు అనేది ఉన్నదా? ప్రభుత్వం అనేది ఉన్నదా, ఈ విధంగా ఏ కాలంలో జరిగింది? నిజాం ప్రభుత్వమునకు వ్యతిరేకముగా ప్రజలు పోరాటం చేసినప్పుడు ప్రభుత్వం చెదరిన తర్వాత రజాకార్లు గుంపులు గుంపులుగా వచ్చి గ్రామాలమీద పడిన రోజున ఇటువంటివి చూశాము. కాని ఈ ప్రభుత్వములో శాంతి భద్రతలు సంతృప్తికరంగా ఉన్నవని చెబుతూ న్యాయసమ్మతముగా ఎన్నికలలో గెలిచమని విర్రవీగే యీ సమయములో ఈ దాడులు జరిగాయి. తుపాకులు పేల్చడమనేది మామూలు అయిపోయినది. ఈ తుపాకుల ప్రయోగం యీనాడు కొత్తగా ఆరంభమయినది కాదు ఎన్నికలలో ఓటుహక్కు అపహరించడానికి జరిగినది. ఇంతకుపూర్వమే గత రెండు సంవత్సరాలుగా మా జిల్లాలో ఆరంభమయినది. గత సంవత్సరం నేలమర్రు అనే గ్రామంలో ఒకతని నిండుప్రాణం బలిగొనడానికి తుపాకులు కాల్చబడితే అతడు చాలా అపాయకరంగా గాయపడి చావుతప్పి కన్నులొట్టపడి బయటపడ్డాడు. తొండ అనే గ్రామములో యీ సంవత్సరం ఆరంభంలో తుపాకులతో దాడి జరిపి హత్య చేశారు. అలాగే ఈదునూరుగ్రామంలో తుపాకికాల్చబడింది. ఇలా తుపాకులతో ప్రతిపక్షంపై ప్రజలపై తమ పెత్తనంకోసం సర్‌దేశముఖ్‌లు కాంగ్రెసులో తమ స్థానాలు నిలబెట్టు కొనడానికి పాతకాలపు జమిందారీ స్థానాలు నిలుపుకొనడానికి కాంగ్రెసు సంస్థను ఆధారంచేసుకొని తుపాకులు కాలుస్తుంటే దానిని గురించి ఫిర్యాదులు చేస్తుంటే, పోలీసు తీసుకున్నచర్యలు ఏమిటి? ఈ హత్యలు జరిగాయంటే ఎట్లా జరిగాయి? ఏ అవకాశమూ ఎవ్వరూ ఇవ్వకుండ జరిగినవి కావు. కాంగ్రెసు నాయకులే నాయకత్వం వహించి జరిపించారు. ప్రభుత్వం మద్దతు సంపూర్ణంగా ఉండి పోలీసులుకూడ వారితో షరీక్ అయినందువల్ల ఈ హత్యలు సంభవమైనవి. ఫిబ్రవరి 1 వ తేదీన నేలకుర్రులో తుపాకికాల్చబడితే ఆ సంగతి పోలీసుకు తెలుసు. ప్రభుత్వానికి తెలుసు. కాని ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇంకా స్థానికంగా అధికారులు ములాఖత్ అయినారు. దానివల్ల పర్యవసానము — పెద్దఎత్తున దౌర్జన్యాలు జరిగినా, ఫిర్యాదు చేసినా ఏమీ చర్య తీసుకోలేదు. ఇది కాంగ్రెసు విజయంకోసం తప్పనిసరి అని భావించియుంటారు. మిర్యాలలో 17 వ తేదీన తుపాకీ పేల్చి చంపితే S. P. వద్దకు వెళ్ళి చెబితే దానికి సాక్ష్యం లేదని, స్థానిక అధికారికి యివ్వండని మూర్ఖంగా త్రోసివేశాడు. తుపాకులు గురించి ఆరంభములో ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు వారితో షరీక్ అయి పాటించక పోవుటవలన దౌర్జన్యం ఆరంభమై హత్యలు విచ్చలవిడిగాచేసే స్థితికివెళ్ళింది. అందువల్ల యివాళ శాంతి భద్రతలు సరిగా ఉన్నవని చెప్పడం హాస్యాస్పదం. ఈ పోలీసు ప్రభుత్వం యొక్క వైఖరియే యిందుకు కారణమనేది చాలా స్పష్టముగా కనబడుతోంది. లేకపోతే హత్యలు జరుగవు కనుక ఈ రోజున ఎన్నికలలో న్యాయ

సమ్మతముగా గెలిచామని చెప్పడం సత్యమెవడికాదు. ఈ గెలుపుకు పునాది ప్రజల ఆమోదం కాదని యీ హత్యలవలన చనిపోయిన వారి సమాధులు ఓర్వాగ్రయులైన కుటుంబాలే సాక్ష్యం. ఈ హత్యలు పెచ్చుపెరిగి జరిగిన తరువాత కొన్నింటిలో అనివార్యముగా కేసులు పెట్టబడ్డాయి. కాని హత్యలలో పాల్గొన్న నెం. 1 ముద్దాయిలు కూడ ఇప్పటికీ నెలరోజుల తరువాతకూడ బాహాటంగా తప్పుముందు తిరుగుతున్నా పట్టుకోలేము. కేసులు పెట్టకపోవటం, చర్యలు తీసుకొనకపోవడం, ముద్దాయిలు బజారుల్లోవచ్చిన తరువాతకూడ పట్టుకోక, కాదనలేక కల్లనీళ్లు కుడవవానికి మాత్రం కేసులుపెట్టి ఎంతో మందిని కాల్చి రక్తసిక్తములైన హస్తాలతో ఉన్న నేరస్థులను యింతవరకు అరెస్టుచేయలేదు. కాని ప్రభుత్వ నిర్బంధ విధానానికి గురి అవుతున్న కమ్యూనిస్టు పార్టీపైన, రైతుకూలీలపైన కేసులు ఉన్నవి. నల్లగొండ జిల్లాలో 1,500 మంది మీద కేసులు పెట్టారు. సూర్యాపేట తాలూకాలో 600 మంది, వరంగల్ జిల్లాలో 400 మంది ఉన్నారు. కాని హత్యలు, చేసిన నేరస్థుల మీద ఏమీలేదు ఒక వేళ కేసులు ఉన్నా, వారిపైన ఏలాంటి చర్యలేదు. కాని కమ్యూనిస్టు కార్యకర్తలు, రైతుకూలీలు వందలాది మంది కేసులతో ఉన్నారు. కాంగ్రెసువారి కనుసన్నలననుసరించి పోలీసులు నడిచిన విధానంవల్లనే వారితో షరీక్ అయిన విధానంవల్లనే యీ కేసులు నడిచాయి. అందువల్ల హత్యలుచేసి, లక్షలు, వేలు ఖర్చుపెట్టి గెలిచినదే గాని యిది న్యాయసమ్మతమైన గెలుపుకాదు. దేశములో కాంగ్రెసు పార్టీ తోసివేయబడింది, ఆంధ్రదేశములో తోయబడలేదు. అంతే. కొన్ని అక్రమాలు, మోసాలు చేయగలుగుతున్నామని సంతృప్తిపడితే అది ఆత్మవంచన అని చరిత్ర త్వరలోనే తెలుపుతుంది. దేశములో కాంగ్రెసుపార్టీ త్రోసివేయబడినదనే పెద్ద సత్యాన్ని, ఇక్కడ కొద్ది మెజారిటీతో గెలిచిన గెలుపు ఆ పెద్ద సత్యాన్ని త్రోసి వేయలేదు అందువల్ల యీ దారుణాలకు ప్రజలు విధించే శిక్షను వారు తప్పించుకో జాలరని మనవిచేస్తున్నాను.

శ్రీ మాలే వెంకటనారాయణ (ఏలూరు) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని అభినందిస్తూ నిన్నటిరోజున టి. వి యస్. చలపతిరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. అనేక విషయాలు ఈ ప్రసంగంలో ప్రస్తావించబడినవి. ఆహార ధరలు రోజురోజుకు పెరిగిపోతున్న విషయంపైన, గవర్నరుగారి ప్రసంగంలో వీటియొక్క నివారణ కోసం సూపర్ బజార్ కో-ఆపరేటివ్ స్టోర్స్ మొదలైనవి ఏర్పాటు చేశాము. ఇంకా రెండు సూపర్ బజార్లు సికింద్రాబాద్‌లో ఒకటి, విశాఖపట్టణంలో ఒకటి పెట్టాలనే ప్రతిపాదనలు ఉన్నాయని తెలియజేశారు. ఇంకా Co-operative Stores కూడ ధరలను అరికట్టడానికి కావలసిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. చాల సంతోషం. ఇంతమాత్రం చాలదు. గత ఎన్నికలలో కాంగ్రెసుకు ఎక్కడైనా అపజయాలు కలిగినాయి అంటే ప్రతి పక్షాలవల్ల కానేకాదని నేను ఘంటాపథంగా చెప్పగలను. అధిక ధరలవల్లనే కాంగ్రెసుకు అపజయాలు కలిగినాయి తప్ప ప్రతిపక్షాల బలంవల్ల కాదని నా అభిప్రాయము. కేవలం సికింద్రాబాద్ విశాఖపట్టణంవంటి నగరాలలోనే కాకుండా జిల్లాలో ముఖ్యమైన అన్ని పట్టణాలలో సూపర్ బజారులు పెట్టవలసిన అవసరం ఉన్నది. నిన్న మొన్న హైదరాబాద్‌లో ఉన్న సూపర్ బజార్ నేను చూశాను. అందులో ప్రజాసామాన్యానికి కావలసిన కిరసనాయిలు మంచినూనె దొరకడం లేదు. నిత్యం కావలసిన గోధుమ రవ్వ

మైదాపిండి మొదలైనవి లభ్యం కావడం లేదు. అందుచేత ఈ సూపర్ బజారును యింకా ప్రజలకు అందుబాటులో ఉండేటట్లుగా తీర్చిదిద్దవలసిన అవసరం ఉన్నదని మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. కేవలం Super Bazar Co-operative Stores ద్వారా మాత్రమేకాకుండా ఈ అధిక ధరలను అరికట్టాలంటే అధికోత్పత్తి కావాలని ప్రసంగంలో తెలియజేయబడింది. ఎరువులు, రసాయనాలు Co-operative Stores ద్వారా, సహకార సంఘాలద్వారా, marketing federations ద్వారా అందిస్తున్నారు. గాని అవి యింకా ప్రజలకు సరిగా అందుబాటులో ఉండడం లేదు. ప్రభుత్వంవారు fertilizers పంపకం విషయంలో సరైన ఏర్పాట్లుచేయవలసియున్నది. అక్కడస్థానికంగా ఉండే M L A లతో, స్థానికంగా ఉండే అధికార అనధికార పెద్దలందరితో కలిసి సహకార సంఘాలు ఏర్పాటుచేసి ఎరువులను పంపకంచేసే ఏర్పాటుచేయవలెనని నేను కోరుతున్నాను. జనాభాను అరికట్టే విషయంలో, రాష్ట్రప్రభుత్వమేకాకుండా కేంద్ర ప్రభుత్వంకూడ పూర్వంకంటె అనేక రెట్లు, 28 కోట్ల రూపాయలవరకు కేటాయించినట్లు పత్రికలద్వారా తెలుస్తున్నది. ఇది నివురు కప్పిన నిప్పులాంటి సమస్య. జనాభా అభివృద్ధిని అరికట్టవలసిన అవసరం ఎంతో ఉన్నది. నిమిషానికి 25 మంది సృష్టి జరుగుతోంది అని లెక్కలు తెలుస్తున్నాయి. ఆ విధంగా చూసినట్లయితే మరికొన్ని సంవత్సరాలలో ఈ ప్రపంచంలో ఉండడానికి, నిలబడటానికి తావులేనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది అని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. సంతాన నిరోధానికి, చలపతి రావుగారు, డాక్టరు కాబట్టి చెపుతున్నారు. loops ధరించడం అనేది failure అయిందని చెపుతున్నారు. అంతకంటె శ్రేష్ఠమైనటువంటి విధానాలద్వారా కుటుంబ నియంత్రణకు ప్రభుత్వ స్థాయిలో, గ్రామస్థాయిలో జిల్లా స్థాయిలో సలహాసంఘాలు ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. ఎన్నికలు చాల ప్రశాంతంగా జరిగినాయి. కాని ప్రతిపక్ష సభ్యులు దీనికి ఏవో చిలవలు పలవలుగా అనేక రక్తపాతాలు, హత్యలు జరిగినాయి అని, కాంగ్రెసు మూడురంగుల జండా క్రింద అనేక రకాలైన దాడులు జరిగినాయని లేనిపోనివి చెపుతున్నారు. మా జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలోనే ఎన్నికలు జరిగినాయి. ఏలూరు పట్టణానికి సంబంధించినంతవరకు మితవాదులు కొల్లోలుగా, విపరీతంగా డబ్బు ఖర్చు పెట్టారు. రష్యా నుంచి వచ్చినదా, చైనా నుంచి వచ్చినదా యింత డబ్బు అని బహిరంగంగా ప్రజలు చెప్పుకొనే పరిస్థితులు కూడ వచ్చినాయి. అంతవిరివిగా ఒక్కొక్కరు లక్షరూపాయల వరకు ఖర్చు పెట్టారు. అటువంటి పరిస్థితులలో కాంగ్రెసు నాటోటి సామాన్య కార్యకర్తను పెట్టింది. ఎట్లాగైనాసరే కాంగ్రెసును ఓడించాలని విశ్వప్రయత్నాలు చేశారు. డబ్బు సంచులు కుమ్మరించారు. అయినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ప్రతిపక్షాలు పూర్తిగా యథార్థాన్ని గ్రహించాలి. ఇవ్వాళ ప్రజలు కాంగ్రెసు వెనకాల ఉన్నారు అని ప్రతిపక్షాలు గ్రహించి కాంగ్రెసుకు నిర్మాణాత్మకమైన సూచనలు యివ్వాలి తప్ప అయినదానికి కానిదానికి కువిమర్శచేసి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలి అనే దానికి స్వస్తి చెప్పాలి అని నేను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇట్లాంటి పరిస్థితులలో మనం అభివృద్ధి సాధించాలి అంటే ప్రతిపక్షాలు కూడ కావలసిన సహకారాన్ని, నిర్మాణాత్మకమైన సూచనలు యివ్వాలని నేను హృదయపూర్వకంగా

విజ్ఞప్తి చేస్తూ ఈ సావకాశం నాకు యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెప్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సపూర్) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మొత్తంమీద చాల నిరాశాజనకంగానే ఉన్నదని చెప్పవలసి వస్తున్నది. గవర్నరుగారి ప్రసంగానికి, బైట జరుగుతున్న వాస్తవ సంఘటనలకు ఎక్కడా పొత్తు లేకుండా ఉన్నది. ప్రధానంగా ఎన్నికల సంవత్సరంలో జరిగిన సంఘటనల గురించి మా మిత్రులు భీమిరెడ్డి నరసింహారెడ్డిగారు వివరంగా చెప్పారు. ఎన్నికల సమస్యే కాకుండా తదితర సమస్యలు, ఆహారసమస్య సాంఘిక సంక్షేమ పథకాలు, పొదుపు కార్యక్రమాలు మొదలైన వాటన్నింటిమీద వారి ప్రసంగంలో చాల సంతృప్తిని ఆత్మస్తుతిని వెల్లడించుకొన్నారు. ఆహార సమస్య చూచినట్లయితే దేశంలో మన ఆంధ్రరాష్ట్రము మిగుల రాష్ట్రముగా ఉన్నప్పటికీ, వాస్తవంగా లెక్కలు పరిశీలించి నట్లయితే మన రాష్ట్రంలో 4 కోట్ల జనాభాకు అందరికి తిండి ఉన్నదా అంటే లేదు; ఈ రోజున తెలంగాణ రాయలసీమలలో కరువు అని చెప్పుకుంటున్నాము. అంతేకాకుండా డెల్టా ప్రాంతం అయిన గోదావరి జిల్లాలో అనేక గ్రామాలలో సంవత్సరానికి 3, 4 మాసాలు, ముఖ్యంగా వర్షాకాలంలో తిండిలేకుండా, పనులు చేసుకుందాము అంటే పనిదొరకక బాధ పడుతున్నటువంటి సంఘటనలు ప్రతి ఒక్కరికి తెలుసు. ఆ రోజులలో చౌక డిపోలద్వారా బియ్యం supply చేయమంటే ఏ మాత్రం పట్టించుకోలేదు. బియ్యం కొనుక్కుందాము అంటే ధరలు పెరిగిపోతున్న విషయం అందరికి తెలుసు. గ్రామాలలో వర్షాకాలంలో హరిజనులు, backward class కు చెందినవారు తిండిలేక చాటిగింజలు తిని బ్రతుకుతున్న సంగతి అందరికి తెలుసు. ఈపరిస్థితి యిలా ఉండగా గవర్నరుగారి ప్రసంగంలో మన ఆంధ్ర రాష్ట్రం యితర రాష్ట్రాలకు 6 లక్షల టన్నులు, 4 లక్షలటన్నులు, 2 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేస్తున్నదని సంతృప్తిని వెల్లడించడం చాల విచారకరమైన విషయం. 20 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వంయొక్క విధానం ఆహారసమస్య గురించి పరిశీలించినట్లయితే ఈనాడు ఈ సమస్యను పరిష్కారం చేయడం సాధ్యం కాదు అని నా విశ్వాసం. కాంగ్రెసు ప్రభుత్వం యొక్క 20 సంవత్సరాల పరిపాలనా అనుభవం చూసినట్లయితే, ఈ ప్రభుత్వం యొక్క వర్గవిధానం, వర్గస్వభావం దేశంలో ఉన్న భూస్వామ్యవర్గాలకు, పెట్టుబడి వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వం కావడంవల్ల ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం ఈ సమస్య సంతృప్తికరమైన విధానంలో పరిష్కారంకాదు. ఆహార సమస్య పరిష్కారం కావాలంటే భూసంస్కరణలు తీసుకురా వడం చాలఅవసరం. పెట్టుబడివర్గాలకు, భూస్వామ్యవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెసు ప్రభుత్వం భూసంస్కరణలు తీసుకు వస్తుందనే ఆశ ఎవరికీలేదు. ఉభయ గోదావరి జిల్లాలలోని అత్యధిక రైతాంగానికి సంబంధించినది గోదావరి బరాజ్ సమస్య. ఇదిగవర్నరుగారిప్రసంగంలో ఎక్కడా తీసుకురాకపోవడంచాల విచారకరము. గోదావరి డెల్టాలో షుమారు 10 లక్షల ఎకరాలలో వరి పంట పండిస్తున్న రైతాంగానికి ఆ గోదావరి బరాజ్‌లో సక్రమంగా నీరు సరఫరా కాకపోవడంవల్ల రెండవ పంటకు చాల యిబ్బంది కలుగుతున్న సంగతి అందరికీ తెలుసు. గోదావరి బరాజ్ పథకాము అని షుమారు

మూడు సంవత్సరాలనుంచి కాంగ్రెసు మంత్రులు వాగ్దానం చేస్తూ ఉన్నారు. అక్కడ రైతుల సహకారం ఉంటుందని దఫా దఫాలుగా గోదావరి డెల్టా ఏరియాలో పర్యటన చేసిన సందర్భంలో అక్కడి రైతాంగం వాగ్దానం చేశారు. అయినప్పటికీ యింత వరకు తగిన సన్నాహంగాని తగిన ప్రయత్నాలుగాని చేసినట్లు మాకు ఎక్కడా కనబడడం లేదు. ఆహార సమస్యకు పరిష్కారం భూ సంస్కరణలు, బారేజి నిర్మాణం మాత్రమే కాకుండా దేశంలో కొన్ని లక్షల ఎకరాలు బంజరు భూమి ఉన్నది. బంజరు భూమి పేద ప్రజానీకానికి పంచుతున్నారు అని గవర్నరుగారి ప్రసంగంలో వెల్లడించుకున్నారు. ఉదాహరణకు నరసాపురం తాలూకాలో వెంప గ్రామంలో ఫారెస్టు బంజరు 800 ఎకరాలు ఉన్నది. అక్కడ 800 ఎకరాలలోను కూడా సుమారు నాలుగైదు సంవత్సరాలనుండి స్థానికంగా వుండే హరిజనులు ఆక్రమించుకుని వరి పండించుకుంటున్నారు. అక్కడి కోఆపరేటివ్ సొసైటీకి లీజుకు యివ్వమని వారు అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది. దానికి ప్రత్యామ్నాయంగా ఆ గ్రామంలోనివారు కాకుండా, దానికి చుట్టు ప్రక్కల వుండే కొంతమంది భూస్వాములు ఒక బోగస్‌సొసైటీని ఏర్పాటుచేసి వారు అప్లికేషన్ పెట్టుకోవడం, పేదవారిని తొలగించి 250 ఎకరాలు వారికీ లీజుకు యివ్వడం జరిగింది. తరువాత స్థానికంగా వుండే భూస్వాములకు మరొక రెండువందల ఎకరాలు కూడా యివ్వటం జరిగింది. కాని, యిటువంటి పరిస్థితులు వుండగా. మంత్రులుమాత్రం యిక్కడ చక్కని ఉపన్యాసాలు యిస్తూ వుంటారు, ఆచరణలో మాత్రం అవి ఏమీ అసలు జరిగేట్టు చూడరు, ఇది చాలా విచారకరమైన విషయమని మనవిజేస్తున్నాను.

ఇంక, సాంఘిక సంక్షేమ పథకాల గూర్చి కూడా యీ సందర్భంలో కొంత మనవిజేయవలసి వున్నది. గవర్నరు గారు తమ ప్రసంగంలో 1400 హాస్టల్సు ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు. చాలా సంతోషం. ఈ 1400 హాస్టల్స్ సక్రమంగా నడుస్తున్నవా వీటికి కేటాయించినడబ్బు సక్రమంగా ఖర్చు అవుతున్నదా, సద్వినియోగం అవుతున్నదా? అక్కడ వుండే బాలబాలికలకు తిండి పెడుతున్నారా? మొదలైన విషయాలు పరిశీలించవలసి వున్నది. ఉదాహరణకు నర్సాపురంలో జైరామా హాస్టలు అని ఒక బాక్‌వర్డ్ క్లాసెస్‌కు సంబంధించిన హాస్టలు వున్నది. హాస్టలు అధికారులు అక్కడి బాలబాలికల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఒక మహాజరు కూడా వారు యిచ్చి వున్నారు. అవసరమైతే నేనా మహాజరును అధ్యక్షులవారికి సమర్పించుకుంటాను. వారు ఏ విధంగా చేస్తున్నారో తెలుపడానికి ఒక వుదాహరణ చాలు. అక్కడ 125 మంది విద్యార్థులు వుంటే 830 మంది వున్నట్లుగా వ్రాసి గ్రాంట్సు అదనంగా సంపాదిస్తున్నారు. ఈ విషయాలన్నీ దృష్టిలోకి తీసుకుని పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తారని తమ ద్వారా వారికి మనవిజేస్తున్నాను.

శ్రీ ఎన్. జగన్నాధం:—అధ్యక్షా, గవర్నరుగారు తమ ప్రసంగంలో జనరల్ ఎన్నికలగూర్చి ముచ్చటిస్తూ, ఎన్నికలు చాలా ప్రశాంతంగా, చాలా చక్కగా జరిగాయని చెప్పారు. నాకుముందు మాట్లాడిన గోవిందరావుగారు జనరల్ ఎన్నికలు పార్టీలపై, ప్రజలపై అభిమానంతోగాక, పూర్తిగా ధనంతో జరిగినవని చెప్పారు. తక్కినవారి సంగతి నాకు తెలియదుగాని, నాతో పోటీచేసిన కాంగ్రెసు కాండిడేటు ఏవిధంగా ప్రవర్తించాడో చెప్పాలంటే చాలా విచారకరంగా వున్నదని మనవి

తేస్తున్నాను. పోలింగ్ డేట్‌వరకూ ఏవిధంగా ప్రచారం చేసుకున్నప్పటికీ, పోలింగ్ డేట్‌నాడుకూడా జోడెద్దుల గుర్తుగలిగిన చీటీలు పంచుతూ, ఆ చీటీలతోబాటుగా ఒక రూపాయి, రెండు రూపాయిలు, ఆయిదు రూపాయిల నోట్లుకూడా వోటర్సు పోలింగు స్టేషన్‌కు వెడుతుంటే వాటిని పంచడం జరిగింది. మరి ప్రజలు దబ్బుకే వోటు యిచ్చారో, తమకు అభిమానంగల పార్టీకి యిచ్చారో తమకు తెలుసు. డెమొక్రసీ అంటే ఏమిటో ఒక డెఫినిషన్ వుంది. 'Democracy is a Government of the people by the people and for the people.' యీనాటి యీ కాంగ్రెస్ డెమాక్రసీ అంటే 'Democracy is of the money, by the money and for the money'. అని అంటే సమంజసంగా వుంటుందని అనుకుంటున్నాను. అధ్యక్షా, ప్రక్కనవున్న మిత్రులు చెప్పుకుంటున్నారు—'Democracy is a Government of the Congress, by the Congress and for the Congress.' ఈ విధంగా అంటే యింకా బాగుంటుందని వారు అంటున్నారు. ఈ రెండు డెఫినిషన్స్‌కూడా చక్కగా సరిపోతాయని నేను అనుకుంటున్నాను.

ఇకపోతే, ఈ ఎన్నికలు చాలా ప్రశాంతంగా జరిగినవని అంటున్నారు. మా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి ఏవిధంగా యీ ఎన్నికలు జరిగాయో తమకు తెలుసు. వాస్తవంగా అక్కడ ఏ ఇన్సిడెంట్సు జరిగాయో పేపర్సులోకూడా వచ్చింది. ప్రభుత్వ దృష్టికికూడా తీసుకువస్తాను. అచ్చన్నగారు అసెంబ్లీకి సోంపేటనుండి పోటీ చేశారు. శ్రీకాకుళం నియోజకవర్గమనుండి పార్లమెంటుకు పోటీచేశారు. వారు ప్రచారంచేస్తున్న సమయంలో అచ్చన్నగారి భార్య శ్రీమతి యశోదాదేవిగారిని ఇచ్ఛాపురం జమీందారుగారి కోటముందు వున్న చెక్‌పోస్టువద్ద చెక్‌పోస్టుకు వుండే కర్రను అడ్డంగాపెట్టి కారును ఆపి ఆమెపై ఎటువంటి దౌర్జన్యం చేశారో పత్రికలలో వచ్చింది. తరువాత, కేసులు కూడా నడుస్తున్నవని వేరుగా చెప్పనవసరం లేదనుకుంటాను. ఇన్ని జరిగినప్పటికీ, శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కమిటీవారు ఎన్నికల తరువాత సమావేశమై స్వతంత్ర పార్టీవారే జిల్లాలలో యిటువంటి దౌర్జన్యం చేస్తున్నారు, దానిపై స్పెషల్ ఎంక్వయిరీ పెట్టవలసినదిగా ప్రభుత్వాన్ని కోరడానికి ఒక తీర్మానం చేశారు. ఇది ఏవిధంగా వుందంటే—'మొగుణ్ణి కొట్టి అమ్మ మొగసాలకెక్కినట్లుగా' వుందని చెప్పవలసి వస్తున్నది. స్పెషల్ ఎంక్వయిరీ తప్పకుండా పెట్టించమని నేను స్వతంత్రపార్టీ తరఫున కోరుతున్నాను. దౌర్జన్యాలు కాంగ్రెసు పార్టీవారే చేశారో, స్వతంత్ర పార్టీవారే చేశారో తేలుతుంది. తప్పకుండా స్పెషల్ ఎంక్వయిరీని ఏర్పాటు చేయవలసినదిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకా, ఎన్నికలలో ముఖ్యంగా స్వతంత్ర పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలు ఎన్నుకున్నందుకు నేను యీ శాసనసభ ద్వారా వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ మధ్య శ్రీ తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ అపోజిషన్ పార్టీలలోనివారుకూడా తమ పార్టీపై వు మొగ్గుతున్నారని చెప్పటం జరిగింది. దీనికి ఎంతవరకు సరిపోతుందోగాని యీ సందర్భంలో నాకొక సామెత గుర్తుకు వస్తున్నది. లక్షాధికారి కూతురు భిక్షాధికారిని పెళ్ళాడటంలో అపహాస్యం ఏమైనా వుందేమోగాని భిక్షాధికారి కూతురు లక్షాధికారిని పెళ్ళాడటంలో అపహాస్యమేమీ లేదను కుంటాను. ప్రతిపక్షంలో వున్నవారు మంత్రుల ఆశీస్సులతో ఫ్రెండ్‌గా ఎప్పుడి లేక కాంగ్రెసులో చేరడానికి ప్రయత్నిస్తూ వున్నారు అంటే అందులో ఆశ్చర్యపడవలసిన

దేమీలేదు. అపోజిషన్‌లో వుంటే వారికేమి వస్తుంది? ప్రభుత్వ పక్షంలో చేరితే మంత్రి పదవులు దొరుకుతాయని ఆశించవచ్చు, బోర్డు మెంబర్సుగా వెళ్ళవచ్చునని ఆశించవచ్చు, మరొక విధంగా లాభపడవచ్చునని ఆశించవచ్చు. ప్రతిపక్షంలోని వారు కాంగ్రెసు పార్టీవైపు మొగ్గుతున్నారు అంటే అందులో ఆశ్చర్యపడవలసినదేమీ లేదని మనవిజేస్తున్నాను. ఒరిస్సాలో స్వతంత్రపార్టీ గవర్నమెంటును ఫారమ్ చేసినతరువాత ఎంతమంది కాంగ్రెసువారు స్వతంత్రపార్టీలో చేరారో మనం పత్రికలలో చూస్తూనేవున్నాం; అది వేరే చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను.

అధ్యక్షా, ఇంక ప్రణాళిక గురించి చెప్పారు. దానివిగూర్చి లచ్చన్నగారు చాలా వరకు మాట్లాడారు. అందువలన నేను యింకా లోతుకు వెళ్లడానికి యిష్టపడడంలేదు. ఈనాడు ప్రణాళికలు ఎందుకు ఫెయిల్ అవుతున్నాయి అనిఅంటే ధరలు పెరగడంవలన అని గవర్నర్‌గారు తమ ప్రసంగంలో చెప్పుకొస్తున్నారు. ఈ జవాబు చాలా ఆశ్చర్యకరంగా వుంది. ధరలు పెరగడం వలన ప్రణాళికలు ఫెయిల్ అయినాయో ప్రణాళికలవలన ధరలు పెరిగినాయో ప్రత్యేకంగా ఎవరికీ చెప్పనక్కరలేదనుకుంటాను. ఇది పల్లెటూరి సామెతలాగా కొబ్బరిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ మేతకోసం అన్నట్లుగా వుంది. ఎందుకంటే ప్రణాళికల పేరుతో యీ ప్రభుత్వం యిష్టం వచ్చినట్లుగా పన్నులు వేసింది. అందువలన ధరలు పెరిగితే యిప్పుడు ధరలు పెరగడంవలన ప్రణాళికలు ఫెయిల్ అయినవని అంటున్నది. ఇంక వీరి వాదనగూర్చి ఏమనాలో అర్థం కావడంలేదు. తరువాత, పన్నులు ఎక్కువగా వేస్తున్నారేమిటి అంటే అభివృద్ధికావాలి అంటున్నారు. ఇది ఎలా ఉందంటే—ఒక మహాసభలో మధ్యలో లైట్లు ఆరిపోయాయట, ఆ సమయంలో ఒక పెద్దమనిషి మరొక పెద్దమనిషి జేబులో చెయ్యిపెట్టాడట. చెయ్యి ఎందుకు పెట్టావయ్యా అనిఅంటే అగ్గిపెట్టికోసం అన్నాడట. ఈవిధంగా వుంది పరిస్థితి, పన్నులు ఎందుకు అంటే అభివృద్ధి కోసం అంటారు. సాధించిన అభివృద్ధి ఏమిటి అంటే సమాధానం రాదు. ఈ విధంగా డబ్బు అంతా దుర్వినియోగం చేస్తున్నారు. ఈ ప్రక్కనేవున్న రవీంద్రభారతి ఎందుకు కట్టించారో, స్టేడియం ఎందుకు కట్టించారో నాకు అర్థం కావడంలేదు. దేశంలో తిండిలేక, మంచినీళ్లు లేక చచ్చిపోతున్నామని గ్రామాలలో ప్రజలు ఏడుస్తుంటే కోట్లకొలది రూపాయలు ఖర్చుచేసి రవీంద్రభారతి, స్టేడియం కట్టవలసిన అవసరం ఏమి వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. సామాన్య మానవునికి కనీస అవసరాలు తీర్చిన తరువాత యిటువంటివి ఏమైనా చేయవచ్చు కాని-స్వర్గానికి మెట్లు కట్టవచ్చు కాని—దేశంలో మంచినీళ్లుకూడ సప్లయి చేయగలిగిన స్థితిలో ప్రభుత్వం లేనప్పుడు యీ విధంగా దుబారాగా వారి యిష్టానుసారం ఎందుకు ఖర్చుచేస్తారో నాకు అర్థం కావడంలేదు. దేశంలో ఆహారపరిస్థితి తీవ్రంగా వుంది అంటున్నారు. జిల్లాలలో పంటలు పోయాయి అంటున్నారు. 4-5 ఎకరాలు గల రైతు పంటలు పోవడంవల్ల తిండిలేని పరిస్థితిలోవుంటే వారి దగ్గరనుంచి కూడ ధాన్యం ప్రొక్యూర్ చేయడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. దీని విషయమై నేను ఒక ప్రశ్నకూడ వరపించాను. నాకు మా ప్రాంతంనుంచి ఒక టెలిగ్రాం వచ్చింది చిన్నచిన్న రైతులనుంచి 15, 20, 30 బస్తాలువున్న రైతులనుంచి సివిలు సప్లయి ఆఫీసర్లు, రెవిన్యూవారు బలవంతంగా, దౌర్జన్యం చేసి ప్రొక్యూర్ చేస్తున్నారని

వచ్చింది. దానిని గురించి నేను రెవిన్యూమంత్రి గారితో మాట్లాడాను. ప్రభుత్వం సివిలు సప్లయి అధికారులకు, కలెక్టరులకు ఏమైనా ఆదేశాలు యిచ్చిందా, లేకపోతే వారు ఎందుకు యీ విధంగా చేస్తున్నారు? రెండుమూడు వేల బస్తాలు అమ్ముకునే భూకామందుల దగ్గరకు ఆఫీసరులు ఒక్కరు కూడ పోకుండా తిండిలేని చిన్నరైతుల దగ్గరకుపోయి ఎందుకు దౌర్జన్యం చేస్తున్నారు? ఈ విధంగా సిబ్బంది చేస్తున్నదను కోవాలో, ప్రభుత్వమే చేస్తున్నదనుకోవాలో అర్థం కావడంలేదు. తిండికోసం మూడునాలుగు కుంచాలు తీసుకుపోతుంటే స్టేషనులలోను, బస్టాండులదగ్గర పోలీసు వారు, చిన్నచిన్న ఉద్యోగస్థులు వారిని నానాహింసలు పెట్టుతున్నారు. శ్రీ విశ్వనాథం గారు ప్రత్యక్షంగా తాము చూసిన ఒక సంఘటన గురించి మంత్రిగారికి వ్రాసినట్లుకూడ పేపరు స్టేటుమెంటు యిచ్చారు. ప్రజలను — రైతులను ఆ విధంగా ఎందుకు హరాస్ చేయాలి? అసలు ప్రభుత్వ పాలసీ ఏమిటో నాకు అర్థం కావడంలేదు. హైదరాబాదు సిటీలో రేషనింగ్ అన్నారు. హోటళ్లలలో 1.25 రు.లు యిస్తే భోజనం పూర్తిగా — కావలసినంత పెడతారు. శ్రీకాకుళం జిల్లాలో రేషనింగులేదు. కాని అక్కడ అదే 1.25 రు.లకు కప్పుడు భోజనం మాత్రమే పెడుతున్నారు. అసలు యీ విధానం ఏమిటి? ప్రభుత్వానికి తెలిసికూడ అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నట్లులేదు. అధిక శిస్తువిచట్టం గురించి వుంది. ఒక గంట తర్జనభర్జన జరిగింది. ఇదికూడ ఒక వితండవాదంలా వుంది. ప్రధానమంత్రి గారు నాలుగైదు మాసాల క్రిందట యిచ్చిన ప్రెస్ స్టేటుమెంటు చూచాము. ప్రభుత్వాన్ని న్యాయ స్థానాలను గౌరవిస్తాము. వాటి ఆదేశానుసారం నడుస్తాము అని వారు స్టేటుమెంటు యిచ్చారు. మరి యీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద, న్యాయస్థానాల మీద ఏమైనా గౌరవం వుందా? హైకోర్టువారు ఒక జడ్జిమెంటు యిచ్చారు. తీర్పు యివ్వకపోతే యివ్వకపోవచ్చు కాని ఒక అబ్జర్వేషను యిచ్చారు. ప్రభుత్వం లాండ్ రెవిన్యూ కలెక్టు చేయడానికి ఆధారంలేదు, ఆక్టులేదు, రెవిన్యూ రికవరీ ఆక్టు లేదు కనుక శిస్తులు వసూలు చేసే అధికారం ప్రభుత్వానికి లేదని ఒక అబ్జర్వేషను చేస్తూ యీ పరిస్థితులలో దానిని గురించి డిస్ప్యూట్ లేదు కనుక దానిని గురించి ఇప్పుడు లోతుగా పోము అని హైకోర్టు జడ్జిమెంటు యిచ్చినప్పుడు కూడ మాకు అధికారం వుంది, ఆక్టు రపీల్ అయిపోయినప్పటికీ పాత ఆక్టు వున్నది అని మంత్రిగారు చెప్పడములో అర్థంలేదు. ఒక సామెత వుంది. ఒకతను తన భార్యకు విడాకులిచ్చి యింకొకామెను పెళ్లి చేసుకున్నాడట. ఆ రెండవ ఆమె చనిపోతే మొదటి భార్య దగరకు వెళ్లి నాకు నీ మీద హక్కువుంది అని చేయి పట్టుకొని లాగితే పళ్లు ఊడి పోయాయట. రికవరీ ఆక్టువుంది, దాని ప్రకారం వసూలు చేస్తామంటే ప్రభుత్వం ఏ విధంగా చేస్తుందో అర్థంకావడం లేదు.

شری سلطان صلاح الدین اویسی — اسپیکر سر۔ گورنر صاحب نے جو خطبہ پیش کیا ہے اس تعلق سے میں کہونگا کہ انہوں نے شہر حیدرآباد کو بالکل نظر انداز کردیا ہے۔ شہر حیدرآباد کی ترقی کا جائیزہ لیا گیا اور نہ شہر حیدرآباد کی پھیلی ہوئی بیروزگاری کو دور کرنے کیلئے کسی قسم کا اشارہ اس خطبہ میں کیا گیا۔ صرف ایک اشارہ یہ ہے کہ قیمتوں کی سطح کو برقرار رکھنے کیلئے سوپر مارکٹ کا قیام عمل میں آیا۔ دوسری طرف وہ

کہتے ہیں کہ سکندرآباد میں بھی ایک سوپر مارکٹ قائم کیا جائیگا۔ کانگریس اور کانگریس کے نیتاؤں کا جائیزہ لیا جائے تو معلوم ہوتا ہے کہ اس دور میں گرانی اور بیروزگاری ایک فیشن بنگئی ہے۔ کہا تو سب کچھ جاتا ہے مگر جب عمل کا موقع آتا ہے تو افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ سوپرمارکٹ کھولا گیا تو عابد کی شاپ پر کھولا گیا ووٹ لینے کا جب موقع آتا ہے تو پرانے شہر کو آتے ہیں۔ خطبے میں ہریجنوں کے تعلق سے کہا گیا کہ انکے لئے ایک محکمہ کھولا گیا ہے جو انکی بہبودی کا جائیزہ لیگا۔ جس طرح ہریجنوں کی بہبوی کا خیال کیا جارہا ہے اسی طرح رکشا والوں کے تعلق سے کچھ نہیں کیا گیا۔ ہریجنوں کی جھونپڑیوں میں لائیٹ کی فراہمی کا ذکر کیا گیا ہے۔ کیا جھونپڑیوں میں صرف ہریجن رہتے ہیں مسلمان نہیں رہتے۔ انکو نظر انداز کرنے سے خود خطبے میں فرقہواریت نظر آتی ہے۔ سب غریبوں کے تعلق سے یہ بات کہی جاتی تو ٹھیکہ تھا۔ انکے لئے ایک محکمہ کھولا جاتا جسمیں وہ یہ شکایت کرسکیں کہ انکے تعلق سے جو وعدے کئے گئے ہیں وہ کس حد تک پورے کئے گئے ہیں۔ اسکے لئے ایک باقاعدہ محکمہ ہونا چاہئے۔ آندھرا پردیش میں گڑبڑ کی فضا پیدا ہوچکی ہے۔ خاص نظام‌آباد میں۔ یہ انتہائی نا اہلی ہے حکومت کی۔ تین مرتبہ فسادات ہوئے۔ پہلے ہی فساد کے بعد کیوں انتظامات نہیں کئے گئے۔ نہ اے۔ ایس۔پی۔ کا تبادلہ کیا گیا اور نہ ڈی۔ایس۔پی۔ کا اور نہ ہی کلکٹر کا تبادلہ کیا گیا۔ پرسوں ہنگامہ خیز فساد ہوا۔ میں چیف منسٹر اور کانگریس کی حکومت سے پوچھنا چاہتا ہوں کہ وہ بتائیں کہ کتنی جانیں چاہئیں۔ پندرہ جانیں گئیں اور پانچسو مکان جلائے گئے۔ اسکے بعد اور کتنی جانیں چاہئیں تاکہ ہم یکدم جانیں دیں۔ ذمہ‌دار عہدہ‌داروں کو معطل نہیں کیا گیا۔ پندرہ جانیں گئیں اور پانچسو مکانات جلائے گئے تو ذمہ‌دار عہدہ‌داروں کا آپ صرف تبادلہ کرسکے۔ کیا آپ اس طرح سے امن و امان قائم کرسکتے ہیں۔ ہرگز نہیں۔

شہر حیدرآباد میں جو ہنگامہ ہوا اوسکی پوری ذمہ‌داری حکومت کو قبول کرنی چاہئے۔ وہ پولیس کمشنر حیدرآباد کو معطل کرکے تحیقات کرے میں نے فساد سے پہلے پولس کمشنر کو ٹلیفون کیا کہ فساد کا اندیشہ ہے۔ تو پولس کمشنر کہتے ہیں کہ ہمکو ہدایت دینے کی ضرورت نہیں ہے۔ ایسی صورت میں کیا اسکی ذمہ داری پولس کمشنر پر عاید نہیں ہوتی۔ تین گھنٹے میں میت کے جلوس نے مسافت طے کی ہے۔ کیا پولس کا کام نہ تھا کہ بروقت امن و امان قائم کرتی۔ غریبوں کی دوکانوں کو لوٹا گیا۔ دکانوں کو بتا کر کہا گیا کہ یہ مسلمانوں کی دکانیں ہیں اسکو لوٹیں۔ اسکو چھوڑ دیں۔ کیا کانگریس اس بات کو قبول کرنے کیلئے تیار ہے کہ جن لوگوں

نے لوٹ مار کرنے ہدایت کی ہے کیا انکو گرفتار کیا جائیگا - اتنے بڑے ہنگامے کے بعد چار آدمیوں کو گرفتار کیا گیا ہے - جن جن لوگوں کا نقصان ہوا ہے ان کو معاوضہ دیا جانا چاہئیے - غنڈوں کو گرفتار کرکے کیس چلانا چاہئیے اور نظام‌آباد کے جن لوگوں کا نقصان ہوا ہے انکو بھی معاوضہ دیا جانا چاہئیے - حکومت کی نا اہلی کی وجہ سے یہ فساد برپا ہوا - نظام‌آباد میں رلیف کے ممبروں کو گرفتار کیا جارہا ہے اس کی مثال دنیا کی تاریخ میں نہیں ملیگی - جو کچھ ہورہا ہے وہ حکومت کی نا اہلی کی وجہ سے ہو رہا ہے اگر حکومت سخت کار روائی کرتی تو ایسا نہ ہوتا - جس وقت دواخانہ عثمانیہ سے نعش کا جلوس نکالا جانے والا تھا اوسوقت وندے ماترم نے تقریر کی کہ لوٹ مار کرو - پولیس اور سی - آئی - ڈی کس کام کی ہے جو بروقت امن و امان کے قائم کرنے کیلئے کوئی اقدام نہ کرسکی - بعد میں قیام امن کیلئے کمیٹیاں بنائی جائیںگی - لوگوں کی جانیں جانے کے بعد اور مکانات واکیہ کا ڈھیر بن جانے کے بعد ایسی کمیٹیوں سے کیا فائدہ ہے - اب یہ باتیں نا قابل برداشت ہوچکی ہیں - حد ہوگئی اسکو برداشت کرنے کی - آج سٹی کے اندر دیکھیں تو معلوم ہوگا کہ سٹی کے جو مسائل ہیں شہر کے اندر جو کچھ ہو رہا ہے اس کی ذمہ داری پوری پوری کانگریسی نیتاؤں پر ہے - انکی اشتعال انگیز تقریروں پر ہے - آج ایک سکشن ہے جو اس کام کو کر رہا ہے - لیڈروں کے خلاف جو ہنگامہ مچا رہے ہیں ان کے خلاف کار روائی کرنی چاہئیے -

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :-- అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంలో కొంత ఈ సారి సాధారణ ఎన్నికలు తరువాత ఆంధ్ర ప్రజలు ఏదైనా ప్రత్యేకత ఉంటుందని ఆశించడం సహజమే, తమకు తెలుసు. నాలుగవసారి ఎన్నికలు తరువాత దేశప్రజల ఆలోచనలో ప్రజాస్వామ్యాత్మకమైన శక్తి, వారు చేస్తున్న నిర్ణయాలు గురించి చాలా మౌలికమైన మార్పులు వచ్చినట్లు మనం చూచాము. ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీకి మెజార్టీ వచ్చి తిరిగి ప్రభుత్వంలోనికి వచ్చినంతమాత్రం చేత ప్రజాసామాన్యంలో దేశవ్యాపితంగా వచ్చిన అభిప్రాయాలలో మార్పులేదనుకోడం పొరపాటు అవుతుంది. గవర్నరు గారి అడ్రసు చదివిన తరువాత మన ప్రభుత్వం ఈ దృక్పథంతో ప్రజల మనస్తత్వం గురించి ఆలోచించినట్లు కనపడటం లేదు. గవర్నరు గారు తమ ప్రసంగంలో చాలా మౌలికమైన విషయాలు గురించి తమ మార్పును తెలియజేయవలసిన అవసరంఉంది. భూమిశిస్తు విషయంలో కాని శిస్తులు చేసుకున్న విషయంలో కాని కేంద్రం, రాష్ట్రాల మధ్య ఉండే సంబంధాల విషయంలో కాని వారు చేయవలసిన ఆలోచన గురించి కాని కొన్ని మౌలికమైన మార్పులు గురించి కాని సూచనప్రాయంగానైనా చెప్పకుండా administrative report పద్ధతిలో ఏవో నాలుగు సమస్యలు తీసుకొని ఏదోలకంగా దాటవేసే పద్ధతిలో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితికి ప్రతిబింబంగా ఆలోచిస్తున్నట్లు కనబడటం లేదు. ధరలు పెరుగుదల గురించి గవర్నరుగారి ప్రసంగంలో

చెప్పారు. ఇది చాలా కీలకమైన సమస్య. దీనిని పరిష్కారం చేయడానికి ప్రభుత్వం కేంద్రంలోను ఇక్కడా కూడా ఎన్నో వాగ్దానాలు చేసినప్పటికి మూలమైన కారణం కనుక్కోలేకుండా పోయారు. ఎటువంటి ప్రాప్తకాలజ్ఞత లేకుండా పోవడం వల్ల గుత్త వ్యాపారస్తులు తమ అధికారాన్ని అలాగే చలాయిస్తూంటే తలవొగ్గి స్వశక్తిని కోల్పోయినదని మాత్రం గమనించవలసి ఉంటుంది. దేశంలో 1951–52 ను base గా తీసుకుంటే అప్పుడు 100 ఉంటే, 1967–68 కి 190 అంకెలు ధరలు పెరిగాయి. ఆర్థికాభివృద్ధి జరిగేటపుడు ఏ దేశ చరిత్రలో చూచినా inflation డబ్బు చెలామణిలో పెరుగుదల అనేది సహజమే. అంచనా ప్రకారం మన ఆర్థిక వ్యవస్థలో సంవత్సరానికి 2% ధరలు పెరిగితే అర్థం చేసుకోవచ్చును. ఆర్థిక శాస్త్రవేత్తలు గమనించి ఉండవచ్చును 20 సంవత్సరాలలో 20% ధరలు పెరిగితే అర్థం చేసుకోవచ్చును. మొన్ననే భారత అధ్యక్షులు తమ ఉపన్యాసంలో సెలవిచ్చారు. గత 1966–67 సంవత్సరానికి, 1967–68 కి 20% ధరలు పెరిగాయి అంటే 20 సంవత్సరాలలో పెరగవలసిన ధరలు devaluation వల్ల పెరిగినట్లుగా అధ్యక్షులవారు సెలవిచ్చారు. ఇంత తీవ్రంగా హద్దు పద్దు లేకుండా ధరలు పెరిగాయి అంటే ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ వహించలేదని అర్థం అవుతుంది. ప్రభుత్వం తలచుకుంటే చాలా చేయవచ్చును. పునాది మార్పులు చేయవచ్చు. ప్రభుత్వం ఈనాడు మరచి పోతోంది. తన దృష్టికి రావడం లేదనేది కానేకాదు. ఆహార ధాన్యవ్యాపారంలోను ఇతర వ్యాపారాలలోను గుత్తవ్యాపారస్థులు కోటీశ్వరులుగా ఉంటూ వ్యాపారాన్ని తమ ఇష్టం వచ్చినట్లు నడిపిస్తూ రైతులు, కూలీలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు అధిక ధరలు చెల్లించుకోలేకుండా ఇబ్బందులు పడుతూంటే వారి సమస్య పట్టించుకోకుండా డబ్బు సంపాదించి కోటీశ్వరులుగా కావడమే ప్రధానంగా పెట్టుకున్న ఈ వ్యాపారస్థుల ముందు నిస్సహాయంగా ప్రభుత్వం నిలబడింది అంటే ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అని చెప్పుకునే హక్కుకూడా కోల్పోతున్నదని చెప్పవలసి ఉంటుంది. దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. కేరళలోను, బెంగాలులోను ఇంకా అనేక రాష్ట్రాలలో వేరే మంత్రివర్గాలు వచ్చాయి. అన్ని చోట్ల పరీక్షచేసి సంపూర్ణమైన ప్రజాస్వామ్యాన్ని సోషలిజంను స్థాపించుకుంటున్నారని చెప్పే పరిస్థితిలో నేను 20 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో ఏ పరిష్కారం లేకుండా సంపూర్ణంగా గుత్త వ్యాపారస్థుల చేతులలోనికి వెళ్లి నిశ్చితమైన చర్య తీసుకోడంలో విఫలమైనదని కమ్యూనిస్టులను స్వతంత్రవారిని పరీక్షచేసి చూద్దామనే నిర్ణయానికి వచ్చారు. ఇటువంటి భావములు, ఆలోచనలు ఆంధ్ర ప్రజల హృదయంలో కూడా రాబోతున్నాయని మరచిపోకూడదు. అన్నింటి కంటె కీలకమైనది ధరల సమస్య. అనేకమంది చెబుతూంటారు; నిన్న మొన్న మిత్రులు బహిర్గతంగా చెప్పారు. Land revenue తగ్గిస్తే 20 కోట్లు ప్రతి సంవత్సరానికి తగ్గుతుంది. మొత్తం 20 కోట్లు తగ్గించితే ఎక్కడ నుంచి రావాలి. అయిదు సంవత్సరాలలో 20 కోట్లు తగ్గుతుంది. అందుచేత ఏ సమస్య వచ్చినా ప్రభుత్వానికి డబ్బు లేదు. ఎక్కడ నుంచి తీసుకువస్తారు. డబ్బు లేదని చెప్పి కూర్చొని ఆర్థిక శాస్త్రజ్ఞుల సలహాలు పొందామని రాజకీయ పండితుల సలహాలు పొందినామని టెక్నికల సలహాలు పొందినామని పన్నులు వేయడం న్యాయం కాదు. ఆ విధముగా పర్చేస్ టాక్సు వేసినప్పుడు కమర్షియల్ టాక్సెస్ వేసినప్పుడు వ్యతిరేకించాము.

కళా వెంకటరావుగారు విపుణతతో పన్ను వేశారు. డబ్బు లేకపోతే ఏమి చేయాలని కేంద్రం నుంచి డబ్బు రావడంలేదని అంటే కేంద్రం నుంచి డబ్బు సంపాదించడానికి ఏమి ఆలోచించారు? రాష్ట్ర ప్రజల అండతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు యివ్వవలసిన వాటా పెంచుకొనడానికి స్పష్టంగా తేల్చుకొనడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోందో, ఎందుకు జంకుతోందో నాకు అర్థం కావడం లేదు. Financial position improve చేసుకొనడానికి పన్నులు వేయడానికి ఆలోచించి ఆర్థినెన్సు తీసుకువచ్చి ప్రజలపైన పన్నులు వేయడానికి ప్రయత్నం చేయవచ్చు. దారిద్ర్యంతో చాలీచాలని జీతంతో, పంట పండని వ్యవసాయ పరిస్థితులతో సతమవుతున్న బీద ప్రజలు, ఉద్యోగులు వ్యవసాయదారులు, మధ్యతరగతి ప్రజలమీద పన్ను వేస్తే ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు వస్తుంది గాని ప్రణాళికా నిర్మాణం కొరకు మనస్ఫూర్తిగా సహకారం లభిస్తుందని ఎవరూ అనుకోడానికి వీలు లేదని, నమ్మకం లేని పరిస్థితి ప్రజలలో ఉంది. డబ్బు అవసరం లేకుండా financial commitment లేకుండా ప్రజల మన్ననలను పొందే పనులు చేయగలిగినవి ఉన్నాయి. ఉదాహరణకు బంచరాయి భూములు, పోరంబోకు భూములు ఆరు నెలల్లో ఖచ్చితంగా పంపకం చేస్తామని నిర్ణయం చేస్తే యిప్పుడున్న సిబ్బందితో అమలు చేయించవచ్చు. ఇప్పుడున్న తహసీల్దార్లు ఫైళ్లు మరల త్రిప్పుతూ సమయం వృథాగా గడుపుతున్న వారందరికి ఖచ్చితంగా mandatory orders యిచ్చి ఆరు మాసాలలోగా చేయక పోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం గట్టి కృషి ఎందుకు చేయ కూడదు? కరీంనగర్ జిల్లాలో యిప్పటికీ 50 వేల ఎకరాల లావునీ భూములున్నాయి. రైతుల ఖబ్జాలో ఉన్నవి. పంపకం చేయడానికి వాగ్దానం చేసినప్పటికి గవర్నరు ప్రసంగంలో దాని గురించి ఏమీ లేదు. ఒక సంవత్సరం target లోపల పంచుతామని యిదివరకొకసారి వాగ్దానంచేసి సంవత్సరం, సంవత్సరం extension యిస్తూ వచ్చారు. ఇంత చిన్న సమస్యకు డబ్బు అవసరం లేకుండా ప్రజల సహకారం సంపాదించి వారి విశ్వాసం చూరగొనే పద్ధతులుండగా ఏమీ చేయకపోవడానికి కారణం ప్రభుత్వం యొక్క అసమర్థత అని అనుకోవలసివస్తుంది. లావునీ భూములను సాగుచేసుకొన డానికి పేదరైతులకు యివ్వలేని ప్రభుత్వం యెడల ప్రజలకు ఏవిధముగా నమ్మకం ఉంటుంది. ఇది ప్రజాస్వామ్యం అయితే ప్రజలసమస్యలను పరిష్కరించాలనే దృక్పథం ఉండేది. అందుచేత ప్రజాస్వామిక ప్రభుత్వం అనే పేరునిలబెట్టుకోవా లంటే ప్రజలసమస్యలను పరిష్కరించాలి. భూసంస్కరణలున్నాయి. తెలంగాణాలో జరిగిన భూసంస్కరణలను గురించి గవర్నరు ప్రసంగంలోలేదు. భూమికి సీలింగు పెట్టినతరువాత అనేకమంది పంపకాలుచేసుకుని కుటుంబంలో పలుగురికి పంచుకుని భూమిలేకుండా మాయంచేశారు. అందుచేత చట్టాన్ని సవరించి నిజమైన భూసంస్క రణలను ఖచ్చితముగా అమలుజరిపి మిగులుభూమిని పేదరైతులకు పంచిపెట్టినప్పుడే ఉత్పత్తి పెంచడానికి అవకాశంఉంటుంది. దేశంయొక్క పరిణామంలో వచ్చిన మార్పులు గుర్తించి తప్పకుండా భారత రాజ్యాంగంలో యిమిడిఉన్న federal structure కి అనుగుణంగా రాష్ట్రానికి అధికారాలు సంపాదించి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంచుకుని ఆర్థికవిధానం స్వతంత్రంగా నిర్ధారణ చేసుకొనడానికి కృషిచేయాలి. రాష్ట్రానికి కేంద్రంనుండి ఎక్కువవాటా రావడానికి కృషిచేయాలి. ప్లాను నిర్వహణతో జిల్లాపరిషత్తులకు సమితులకు ఎక్కువహక్కులు సంక్రమింపచేస్తామని ముఖ్యమంత్రిగారి

అభిప్రాయం సవ్యంగాజరిగితే చాలాసంతోషమే. ఆదేవిధముగా కేంద్రంనుంచి రాష్ట్రానికి ఎక్కువహక్కులు బాధ్యతలు లభించాలి. Schematic budget ఎక్కడో ఢిల్లీలో ఆలోచించి యిక్కడికి పంపిస్తే రైతులకు తెలియదు. అధికారివచ్చి అమలులో పెట్టమంటే అమలులోపెట్టినట్లు వ్రాసుకుంటారు. డబ్బు ఎక్కడికోపోతుంది. ఆవిధముగాకాకుండా ప్రణాళికారచనలో మౌలికమయిన మార్పులు రావాలి. వాస్తవిక పరిస్థితులను తెలుసుకుని స్థానికఅవసరాలు గుర్తించి ప్రణాళికరచనలోను ఒనరులను సేకరించే విషయంలోను మార్పులుతేవాలి. ఇటువంటి పాలసీ విషయాలు గవర్నరు ప్రసంగంలో లేకపోవడం మహాశోచనీయం. కాబట్టి ప్రభుత్వం యిప్పటికైనా ఆలోచించి తగినమార్పులు తీసుకురావాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు:—అధ్యక్షా. ఈరోజున ఎన్నికలు జరిగిపోయాయని గవర్నరు ప్రసంగంలో నేను యిప్పుడున్న సభ్యులందరు వారియొక్క ఉద్దేశ్యములో తెలియపరచారు. ఆ ఉద్దేశ్యములలో ఎన్నికలు జరిగేటప్పుడు సక్రమంగా సవ్యంగా జరగలేదని నిర్ణయించారు. దానికి ఆధారాలుకూడా వారు చెప్పారు. అందులో కొంత సత్యంకూడా ఉంది. ఎన్నికలకు సంబంధించినంతవరకు యీరోజున కాంగ్రెసు గెలిచినచోట్లనే సక్రమంగా వోట్లు వారికి వచ్చాయనుకుంటే అది నిజంకాదు. దానిగురించి విపులంగా అందరూ చెప్పారు. కాబట్టి మరల చర్విత చర్వణముగా చెప్పవలసిన అవసరంలేదు. ఈరోజు గవర్నరు ప్రసంగంలో వారు కొన్ని విషయాలు తెలియపరచక అన్నీ సక్రమంగా సవ్యంగా జరిగాయన్నారు. ప్రజలకు ఏవయితే అవసరమో అది లేదని ఖచ్చితముగా చెప్పవచ్చు. ఈరోజు వ్యవసాయరంగాన్ని గురించి చెప్పారు. ఇది కేవలం వ్యవసాయరంగాన్ని గురించి మాట్లాడడం యిది అలవాటయిపోయింది. ఈ అలవాటు కొన్నిమాత్రం ఆలోచించినట్లయితే నిజంగా కొన్ని జరగడంలేదని అనిపిస్తుంది. నేను చూచినంతవరకు- నేనుకూడా వ్యవసాయం చేస్తున్నాను- అక్కడ జరుగుతున్న ఎరువులపంపిణీలో రైతుకి ఎరువురాదు. ఎరువుల పంపిణీ సవ్యంగా జరగాలంటే విలేజి లెవెల్ ఆఫీసర్లకు అధికారాలుయిచ్చి రైతులకు ఎరువులు చేరేటట్లు చూడాలి. మధ్య కో-ఆపరేటివ్ సొసైటీలను పెడితే దుర్వినియోగానికి దారితీస్తుందేమో ననిపిస్తుంది. అది వ్యవసాయానికి సంబంధించినంతవరకు మనం ఆలోచించవలసిఉన్నది. Minimum Wages Act అని యిక్కడ ప్రవేశ పెట్టారు. దానిద్వారా రిజిస్టర్లు పెట్టడం ఎట్లాపెట్టాలని చదువురాని రైతులు తికమక పడుతున్నారు. వారు రిజిస్టర్లు ఎట్లాపెడతారు? దానిగురించి ఆలోచించాలి. తరువాత ఆలోచించవలసినది కౌలుదారీచట్టం ఉంది. దానివల్ల ప్రతి వ్యవసాయదారునికి హాని కలుగుతున్నదని అనుభవంఉంది. ఎన్నికలముందు టెనెన్సీ లెజిస్లేషను తెస్తామనడం ఎన్నికల తరువాత మరిచిపోవడం జరుగుతున్నది. ఇదమిద్ధముగా ఏదీతెలియకుండా పోతున్నది. అందువల్ల tenancy legislation ద్వారా ఒకతడవ భూములు ఉంటాయేమో లేకుండాపోవడమో తేలిపోతే కౌలుదారీ యిదమిద్ధమని నిర్ణయంచేస్తే బాగుంటుంది. దానిగురించి గవర్నరు ప్రసంగంలో ఏమీకనిపించలేదు. చెరువులలో నీరువుంటుంది. ఆహారధాన్యాలు ఎక్కువకావాలని అంటున్నారు. Production వుండాలని అంటున్నారు పెద్దపెద్ద వినాదాలు చేస్తూఉంటారు. చెరువులలో నీరువున్నపుడు మొదటిపంట అయిన తరువాత రెండవపంట పెట్టే సమయములో ఇంజనీరింగు డిపార్టుమెంటువారు "మీకు turn లేదు కాబట్టి చెరువులలో వున్ననీటిని సముద్రానికి పంపుతాము" అనిఅంటారు.

ఎందుకు నిజమైనదృక్పథముతో చూడకుండా పోతున్నారో అర్థముకావడములేదు. నీరు ఉపయోగించి పొలాలకు పెడితే పెనాల్టీలు ఎక్కువగా వేస్తున్నారు. కాని ఎరువులు పంపిణీలోగాని, మినిమమ్ వేజెస్ ఆక్టు అమలుగాని రైతుకు ఉపయోగించే వాటిలో ప్రభుత్వం సరియైన దృక్పథముతో ఆలోచిస్తున్నారా అని అడుగుతున్నాను. ఎన్నికలలో ఓట్లురావు అనే ఉద్దేశ్యంతో ఎన్నికలముందు వాగ్దానాలుచేస్తారు. ఈ రోజున ఒక ప్రభుత్వ ఉద్యోగి వున్నాడనుకొందాము. ఆయన ఉదయము 8 గంటలకు ఆఫీసరు ఇంటికిపోవలసి వుంటుంది. shop కి పోయి బియ్యము తెచ్చుకోవాలంటే క్యూలో నిలబడి గంటల తరబడి తనసమయము waste చేసుకోవలసివుంటుంది. అందువల్ల ప్రైవేటు వ్యాపారస్థులకు ఈ బియ్యము వ్యాపారం అప్పగిస్తే 2 పైసలు లాభము తీసుకొంటారు నెల్లూరులో 90 పైసలకు మామూలుగా అందరు వర్తకులు బియ్యము ఇవ్వడానికి సిద్ధముగావుంటే ఆహార కార్పొరేషన్ రావడము మూలముగా ఒక రూపాయపైన ఇవ్వవలసివస్తున్నది. ఈ intermediaries వల్ల బియ్యము ధర ఎక్కువ అవుతుంది. Consumer Co-operative Societies తీసివేసి వర్తకులకు నేరుగా బియ్యము ఇస్తే ఆ బియ్యమును 2 పైసలు లాభమువేసుకొని వర్తకులు అమ్ముతారు. ఇటువంటి చిన్న సౌకర్యాలను ప్రజలకు కలుగచేయాలని మనవిచేస్తున్నాను.

ఇక industrial estates పెట్టారు. అక్కడ ఎంత డబ్బు దుబారా అవుతున్నదో చెప్పలేను. నెల్లూరులో ఒక industrial estate వుంది. అక్కడ వెచ్చించే డబ్బు ఎంత? దానికి వచ్చేలాభము ఎంత? కాని ఒక్కపైసాకూడ లాభము కలగడము లేదని అనిపిస్తున్నది. Poultry farming వుంది అంటారు. అక్కడ ఏమీవుండదు. కలెక్టరుగాని, మంత్రిగారుకాని వచ్చినప్పుడు పూలమాలలు వేస్తారు. కాంగ్రెసు రాజ్యము రామరాజ్యము అనేనినాదముతో మొదలుపెట్టి, socialistic pattern of society అని, welfare state అని చెప్పిన పరిస్థితులు ఇది. 4 ప్రణాళికలు అయిన దాని ఫలితాలు ఇవి అని ఎవరూచూపించలేరు అని చెప్పగలను. నెల్లూరు జిల్లాకువచ్చి ఈ ప్రణాళికలో ఇంత లాభము జరిగినది అని చూపితే నేను వారికి దాసోహముచేస్తాను. ఏ act పెట్టినా, ఏది చేసినా సవ్యముగా ఆలోచించి చేయడములేదని అనిపిస్తున్నది.

Unemployment ఈ రోజున ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో చాల మందిని ఉద్యోగమునుంచి తీసివేస్తున్నారు. కొంతమందికి ఉద్యోగము యిచ్చి 6 నెలలు అయి వుంటుంది. 6 నెలలు అయ్యేసరికి తీసివేస్తే వారిపని ఏమికావాలి? నేను ఇక్కడకు వచ్చేటప్పుడు ఒక్క విషయము ప్రభుత్వమును అడగమన్నారు. ఉద్యోగములో నుంచి తీసివేయబడిన వారికి వారు వెనుక ఏదైన డిపార్టుమెంటులో పనిచేస్తూవుంటే వారికి ఆ ఉద్యోగము తిరిగి ఇప్పిస్తారా అని అడుగమన్నారు. ఈ రోజున చదువుకొన్న చాలమంది ఇంజనీర్లు ఉద్యోగాలు లేకుండా పోతున్నారేమో అనిపిస్తున్నది. సామాన్య ప్రజల సంక్షేమానికి ఎన్ని ప్రణాళికలు వేసినా వారికి చేరడములేదు. మధ్య ఒక రకమైన ధనిక వర్గము తయారవుతోంది. అది బ్రిటీష్‌వారి హయాములోలేదు. పయాపైసాలేని వారు కోట్లు రూపాయలు సంపాదిస్తున్నారు. అందుచేత ఈ ధనిక వర్గాన్ని సృష్టించే ఈ ప్రణాళికలు దానికన్నా లేకపోవడమే మంచిదని మనవిచేస్తున్నాను.

శ్రీ కోళ్ల అప్పలనాయుడు (శృంగవరపుకోట):—అధ్యక్షా, ఈసారి ఎన్నికలు కొంతవరకు సాఫీగా జరిగినప్పటికి కూడ కొన్నిలోపాలున్నవని మనవిచేస్తున్నాను.

నిన్న పెద్దలు చలపతిరావుగారు చెప్పినట్లు ఓటర్ల లిస్టులు తయారుచేయడములో చాల లోపాలున్నవి. ఇక మీదట ఇటువంటి లోపాలురాకుండా చూడాలని కోరుతున్నాను. ఇక పోలింగ్ బూత్స్ ఏర్పాటుచేయడములో కొన్నిచోట్ల 4, 5 మైళ్లదూరము నుంచి నడచిరావలసిన పరిస్థితి ఏర్పడినది. ఒక పంచాయతీలో వున్న ఓటర్లు 2 పోలింగ్ బూత్స్‌కు వెళ్లడం జరిగింది. 4 మైళ్ళదూరమునుంచి ఒక పంచాయతీలోని ఓటర్లు ఇంకొక పంచాయతీవున్న గ్రామానికి వెళ్లడం జరిగింది. అటువంటిది జరగకుండా చూడాలి.

పోలింగ్ స్టేషన్‌కు వచ్చిన ఓటర్లు ఎండలో గంటల తరబడి ఓటుచేసిన పరిస్థితులువున్నవి. అటువంటి పరిస్థితి లేకుండా ఓటర్లు నీడను నిలబడుటకు సదుపాయాలు కలుగచేయాలని మనవి చేస్తున్నాను.

మా జిల్లా గురించే మనవిచేయవలసి వుంటుంది. ఆహార సమస్య కరువు గురించి శాసనసభలోను, బయట పదేపదే మాట్లాడడము చాల బాధాకరముగా వుందని మనవిచేస్తున్నాను. అటువంటి పరిస్థితి విశాఖ జిల్లాలో ప్రతి సంవత్సరము ఏదో ఒక తాలూకాలో జరుగుతున్నది. అక్కడ పంటలు పోతున్నవిషయము ప్రభుత్వానికి తెలియనిదికాదు అసలు ఎందుకు కరువు ఏర్పడుతున్నది, దానికి కారణము ఏమిటి, తీసుకోవలసిన చర్యలు ఏమిటి అనేది ఆలోచనచేసి ఒక master planను తయారు చేయాలని మనవిచేస్తున్నాను.

ఆహార సమస్యకు సంబంధించి తీవ్రమైన ఆందోళన, తీవ్రమైన అసంతృప్తి ప్రజలలోవుంది. శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి ఈ 3 జిల్లాలను ఒక జోన్‌చేసి,అక్కడున్న సరుకులను సంపూర్ణము అయిన సహకారముతో ఎగుమతి చేసుకోవచ్చు. దిగుమతి చేసుకోవచ్చు అని ఒక నిర్ణయము చేయడం జరిగింది. శ్రీకాకుళంనుంచి, తూర్పుగోదావరి జిల్లా నుంచి సరుకులు తెచ్చుకొంటే వాటికి అడ్డుపెట్టి అక్రమముగా procurement అని గవర్నమెంటు ధరకు తీసుకోనడం జరుగుతున్నది. రైతులను బాధపెట్టి వారిదగ్గర నుంచి లెవీ పుచ్చుకొనడం జరుగుతున్నది, ఇటువంటి అన్యాయాలు జరగకుండా ఆ 3 జిల్లాలు ఒకే జోన్ కాబట్టి సక్రమముగా ఎవరికి కావలసిన సరుకులు వారు తీసుకొనివెళ్లే ఏర్పాటు చేయించాలని మనవిచేస్తున్నాను.

గత సంవత్సరం మా జిల్లాకు ప్రతి నెలకు 6 వేల టన్నుల బియ్యము సప్లయి చేసేవారు. ఈ సంవత్సరము ఆ 6 వేల టన్నులు చాలదు. గత సంవత్సరము పరిస్థితికంటే ఈ సంవత్సరము పరిస్థితి వేరుగా వుంది. గత సంవత్సరము పంటలు పోయినా గ్రామాలలో పావలా పంట అయినా పండినది,

ఈ సంవత్సరంమాత్రం అంచనాలు వేయటానికికూడా అవకాశం లేకుండా ఊడుపులేని గ్రామాలు, పంటలు ఎండిపోయిన గ్రామాలు, పశువులకు మేతలేని గ్రామాలు ఈ రకంగా తీవ్రమైన కరువు వుందని మనవిచేస్తున్నాను, అందువల్ల ఈ సంవత్సరం ఆ 6 టన్నులే కాకుండా కనీసం 10 వేల టన్నులైనా విశాఖపట్టణం Town కాకుండా మిగిలిన గ్రామాలకు సప్లయి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి సమస్యను ప్రతి సంవత్సరం ఎదుర్కొనే పరిస్థితి లేకుండా అక్కడ నీటిపారుదల

సౌకర్యాలగురించి శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏ ఒక్క కార్యక్రమమూ చేపట్టలేదనేది వాస్తవమైన విషయం. అక్కడి ప్రజలకు తీవ్రమైన అసంతృప్తి వుంది. ముఖ్యంగా కరువు కాటకాలకు గురిఅవుతున్న ప్రాంతాల్లో ఒక plan ప్రకారం అవసరమైన నీటివసరుల సౌకర్యాలు కలుగచేయటానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను.

[Mr Speaker in the Chair]

ఆ ప్రాంతాల్లో అనేక కొండలనుండి ఎన్నో నదులు ప్రవహిస్తున్నాయి. 2, 3 సంవత్సరాల్లో 5 కోట్లు ఖర్చుపెడితే అక్కడి భూమియావత్తూ సశ్యశ్యామలం చేయవచ్చును. శృంగవరపుకోట, చోడవరం తాలూకాకు సంబంధించి శారదానదిపై అరెండెల్ డామ్ అనేది 40 సంవత్సరాలక్రితం నిర్మాణమైనది. ఇది పాడై 80 సంవత్సరాలు అవుతున్నది. దానిని పునర్నిర్మాణం చేయాలని అక్కడి రైతులు ఎంతోకాలంనుండి ఆందోళన చేస్తున్నారు. దానినికాకుండా మరోటి కట్టాలనే ఆలోచన వచ్చి రైవాడవద్ద కట్టాలా లేక కడగొండ దగ్గర కట్టాలా అనే బేధాభిప్రాయాలతో కాలయాపన చేయటం జరుగుతున్నది. మీరు కొత్త కట్టడం ఎక్కడ కడితే న్యాయంగా వుంటుందో, ఎక్కడ ఫలసాయం ఎక్కువ వస్తుందో అక్కడే కట్టండి. మాకు అభ్యంతరంలేదు. కాని పోయినకట్ట మరమ్మతు లక్ష 50 వేలు అవుతుందంటున్నారు కనుక అది వెంటనే చేయిస్తే మంచిదని మనవిచేస్తున్నాను. అక్కడి రైతులకు ఎరువులు లేని పరిస్థితులు వున్నాయి కనుక శ్రీకాకుళం. తూర్పుగోదావరి కృష్ణా జిల్లాలనుండి రైతులకు పనికివచ్చే విత్తనాలను తక్షణం సప్లయి చేయాలని కోరుతున్నాను. కరువు కాటకాలకు గురికాని పద్ధతి కనుగొనే బాధ్యత బ్రహ్మానందరెడ్డిగారిదని, వారి నాయకత్వంక్రింద ఏర్పడిన ఈ ప్రభుత్వం వాటిని అమలుచేస్తుందనే విశ్వాసం మాకు వుంది. కనుక ఈ విషయాలన్నీ తీవ్రంగా పరిశీలించి తగు చర్యలు తీసికొంటారని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ టి. యస్ మూర్తి (వరంగల్లు):—అధ్యక్షా, నేను ఈ సభకు క్రొత్తవాడ్ని. ఇండిపెండెంటుగా ఎలక్టు అయ్యాను. ఎలక్షన్సు సాకుతో శాంతిభద్రతల సమస్యమీద గవర్నరుగారి ప్రసంగంలో వచ్చినదానిని దృష్టిలో వుంచుకొని కొంతమంది మామీద కొన్ని విసుర్లు విసరటం ప్రారంభించారు. ఏదోపక్షంగా ప్రారంభమయి. ఎవరికో తాబేదార్లుగా పనిచేస్తారనే అనుమానాలూ, దానిమీద సుపీరియారిటి కాంప్లెక్స్‌చూపించటం ఇవన్నీ జరుగుతూ వుంటం చూస్తే బాధాకరంగా వుంది. నేషనలిజం వారికే గుత్తా అయినట్లు, పేట్రియాటిజం వారికే గుత్తా అయినట్లు, ఇండిపెండెంట్స్‌గా ఎలక్టు అయినవారికి ఏమీ స్థానం లేదన్నట్లుగా మాట్లాడటం శోచనీయం. నేను వరంగల్లు నియోజకవర్గంనుండి ఎన్నిక అయినవాడ్ని. ఎన్నిక ఆయేముందు అనేకమైన బిరుదులు మాకు ఇచ్చారు. అసంతృప్తి కాంగ్రెసువాదులన్నారు. Disgruntled అన్నారు. తిరుగుబాటు కాంగ్రెసువాదు లన్నారు. అనేకరకాలైన పేర్లు పెట్టారు. అవును నేను తిరుగుబాటు కాంగ్రెసువాదినే. చెప్పుకోటానికి నాకు సిగ్గులేదు. నేను తిరుగుబాటు చేశాను. అయినా నేను చేసిన సేవ ప్రజలు గుర్తిస్తారా లేదా అని పరీక్ష పెడితే ప్రజలు నువ్వే నిజమైన కాంగ్రెసువాదివి అని వారే నాకు టిక్కెట్టు ఇచ్చారని నమ్ముతున్నాను. 34 సంవత్సరాలు కాంగ్రెసులోవుండి, కాంగ్రెసు సిద్ధాంతాలమీద

నమ్మకం వుండి ఆ సిద్ధాంతాలను హఠాత్తుగా వదిలిపెట్టి 20రోజులలోకొత్త సిద్ధాంతాలు పట్టుకొని ప్రజలముందుకు వచ్చానని వారూ అనుకోలేదు, నేనూ అనుకోలేదు. నాతోపాటు ఇంకా చాలామంది ఇండిపెండెంట్స్ గెలిచారు. మా అందరికీ ఇంతకు ముందు వున్న సిద్ధాంతాలమీద నమ్మకం పోతుందని అనుకోకూడదు. మేము ఇండిపెండెట్సుగా గెలిచినా మా నియోజకవర్గాల్లో మా బాధ్యత వుంది. కనుక ఇవాళ ఎవరికో తాబేదార్లగా పనిచేస్తారని ఎవరైనా వూహిస్తే అది పొరబాటని మనవి చేస్తున్నాను. మేము ఒక సంఘటిత పక్షంగా ఏర్పాటు కాదలచుకొన్నాం. మేము అనుకొన్న సిద్ధాంతాలకు అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరిస్తే మా కోపరేషన్ వారికి ఎప్పుడూ వుంటుంది. అలా వారు వ్యవహరించకపోయినప్పుడు మేము వారికి వ్యతిరేకంగా నిలబడతామంటే సందేహంలేదు. దానికోసం ఎవరూ ఎలాటి పొరబాటు పడవద్దని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. కొత్తవాడ్ని కనక గవర్నరుగారి ప్రసంగంలో ఏదోవుంటుందని జాగ్రత్తగా చదివాను వేక్గా కనిపించింది. ఈ సంవత్సరం ఫలానా ఫలానా చేస్తాము, వాటివల్ల ప్రజలకు లాభం కలుగుతుంది అని కాకుండా వేగ్‌నెస్ ఈజ్ బెటర్ పార్ట్ ఆఫ్ డిస్క్రెషన్ అన్నట్లు ప్రతిదీ అలా వదిలేశారు. అది చదువుతుంటే పాత రోజుల్లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటి రిజల్యూషన్ హై సౌండింగ్ లాంగ్ వైండింగ్ ఎక్స్‌ప్రెషన్స్ జ్ఞాపకం వచ్చింది. ఆఖరుకు ఆచరణలో వచ్చేటప్పటికి ఏమీ కనబడటంలేదు. చెప్పేది ఒకటి, చేసేది ఒకటి దీని వ్యత్యాసమే కాంగ్రెసు పతనానికి కారణమైనది. చెప్పేవి పెద్ద పెద్ద మాటలు డెమోక్రటిక్ సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటి అని జైపూర్ నుండి భువనేశ్వర్ వచ్చేసరికి డెమోక్రటిక్ సోషలిజం రివర్స్ ఆర్డర్‌లో అమలుపెట్టే పరిస్థితికి కాంగ్రెసు వచ్చేసరికి అప్పుడే కాంగ్రెసు పతనానికి విఘ్నేశ్వరపూజ ప్రారంభమైనది. కోట్లాది డబ్బుగల వారి డబ్బును మిగిలిన వారికి పంచుతాం అన్నారు. కాని టాక్సేషన్ పద్ధతిచూస్తే పెద్దవారి మీద తక్కువ, మధ్య తరగతివారిమీద చాలా ఎక్కువ. సోషలిజంలో మనీ మస్ట్ ఫైండ్ ఇట్స్ లెవెల్. అది పోయింది. క్రింది నుండి పైకిపోతున్నది. క్రిందివారి నుండి పెద్దవారి జేబుల్లోకి పోతున్నది. ఇది ఎంతవరకు తగ్గించమో అంతవరకు ప్రజల సానుభూతి సంపాదించలేమని మనవి చేస్తున్నాను. మనం ఆదర్శం మీద నమ్మకం వుంచి ఫలానా ఫలానా పనులు ఫలానా ఫలానా సమయంలోగా చేస్తామని చెబితే ప్రజలకు భక్తి అయినా వుంటుంది. అలాగాక ఇది చేస్తాం అంటూ అరచేతిలో మోక్షం చూపిస్తాం అని చెబుతూ ఆచరణలో దానికి వ్యతిరేకమైన పద్ధతిలో పోవడంవల్ల ప్రతిష్ఠ దెబ్బతింటుందని కాంగ్రెసు ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను, ఆంధ్రప్రదేశ్‌కు చుట్టుప్రక్కల రాష్ట్రాల్లో కాంగ్రెసు ప్రభుత్వములు కూలిపోగా ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మానందరెడ్డిగారి ప్రతిష్ఠ అనండి, కమ్యూనిష్టు సోదరులలో వచ్చిన దెబ్బలాట అనండి మొత్తంమీద ఇక్కడ కాంగ్రెసు అధికారంలోకి వచ్చింది, ఈ పరిస్థితుల్లో బ్రహ్మానందరెడ్డి గారిపై బ్రహ్మాండమైన భారం పడింది. వారు డెమోక్రటిక్ సోషలిజం యొక్క నిజమైన పద్ధతిని రుజువు చేసుకోటానికి ప్రజలు మరో ఛాన్స్ ఇచ్చారు. వారు ఈ లోపల రుజువు చేసుకోకపోతే వారికి కూడా మిగిలిన రాష్ట్రాలలోని గతే పడుతుందని మర్చిపోకూడదు, కనుక దానికనుకూలంగా వారు నడుచుకొంటారని నేను ఆశిస్తున్నాను,

ఇక, నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి చెప్పారు. అది ఒక విషాద గాథ. అసలు దానిని ప్రారంభించటానికే ఒక ఎజిటేషను, టెలిగ్రాంస్ ఇస్తేకాని అదిరాలేదు. వచ్చాక స్టేటు ప్రాజెక్టుగా తీసుకోమన్నారు. ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు సెంట్రల్ ప్రాజెక్ట్సుగా తీసుకొని దీనిని మాత్రం స్టేట్ ప్రాజెక్టుగా వదిలేశారు. అలా ఒక పెద్ద భారం ఈ ప్రభుత్వం మీద పెట్టారు. డబ్బు కావాలని ఎన్ని టెలిగ్రాములు ఇచ్చినా గ్రాంట్స్ రావు. ఒక మూల ఆహార సమస్యను పరిష్కారం చెయ్యాలంటారు. అన్నదాత అంటారు. కాని ఎక్కువ పండించటానికి డబ్బు ఇవ్వమంటే మాత్రం ఇవ్వరు. ఈ రోజు రెండో ఫేజ్ కోసం అడ్డుపుల్లలు వేయటానికి ప్రక్క రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి. బొంబాయి నుండి ఇక్కడకు ఒక ఎటామిక్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఎలక్ట్రానిక్స్ ఇక్కడకు తరలిస్తామని చెప్పినప్పుడు పార్లమెంటులోని ఒక గౌరవ సభ్యుడు అది అక్కడకు వెళ్లకుండా సత్యాగ్రహం చేస్తానని అనటం జరిగింది. ఒక మూలనుంచి ఇటువంటి Threats అన్ని జరుగుతూ ఉండగా ప్రభుత్వం ఏమో అది అక్కడినుంచి ఇచ్చటికి మారుతుందని చెబుతున్నది. ఇది ఏ విధంగా పరిష్కారం అవుతుందో ఎట్లా దాన్ని ఇక్కడకు తీసుకువస్తారో అది వారికే వదలిపెట్టి వేస్తున్నాను. తప్పకుండా అదిచేసి తీరాలని లేకపోయినట్లైతే ప్రజల్లో అసంతృప్తికి కారణం అవుతుందని మనవి చేస్తున్నాను. ఆహార సమస్య గురించి చాలామంది చెప్పారు. ఆహార సమస్య చాలా క్లిష్టంగావున్న సంగతి మనకందరికి తెలుసు. రోజు రోజుకు ధరలు పెరిగిపోతున్నాయి. Development economy లో inflation తప్పదనే సిద్ధాంతాన్ని మాత్రం మనముందు పడవేస్తారు. ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పినట్లు development economy లో ఈ ప్రణాళికలో ఏడాదికి 6% సాధిస్తాం అని చెప్పినప్పుడు దానికి proportionate గా prices raise అయినట్లైతే ఆ sharp కొంత absorb అవుతుంది. చెప్పేది 6% కి 2% మాత్రమే develop అయి పెరిగేటటువంటి ధరలు 20%, 30%, 40% లు పెరుగుతూంటే ఈ డబ్బు అంతా ఎక్కడికి పోతున్నది అన్న ప్రశ్న ఉదయించకమానదు. ఇదంతా దుబారా ఖర్చు క్రింద పోతున్నదని సభ్యులు చెప్పారు. దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ దుబారా ఖర్చును ఎంతవరకు తగ్గించమో అంతవరకు ఈ ప్రణాళికలు fail అవక తప్పవు. ఈ ఖర్చు తగ్గించాలన్నప్పుడు మొట్టమొదట education మీద medicine మీద ప్రభుత్వం పడుతోంది. మిగిలిన ప్రభుత్వ యంత్రాంగంలో అనేకమైన departments ఉన్నాయి. వాటిలో పనిలేకుండా కూర్చున్నటువంటి departments ఎన్నో ఉన్నాయి. వీటన్నింటిని సక్రమమైనటువంటి పరిధిలో పెట్టటానికి బదులు Social development కు కావలసిన departments మీద ఈ axes పడుతున్నాయి. జాగ్రత్తగా వాటిని కాపాడుకుంటూ వాటిమీద దెబ్బ తగలకుండా ఉండే పరిస్థితిని Government ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఇక Super markets, Co-operative Societies వీటిగురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. Super markets అంటే A den of fashion ఇంతకంటే బ్రహ్మాండమేమీ కాదు. ఢిల్లీలో చూశాను. హైదరాబాదులో Super market ఎట్లా నడుస్తోందో నాకు తెలియదు. ఒక departmental Stores పెట్టి అందులో Fashionable Consumer goods పెట్టి ధరలు తగ్గిస్తామంటే, హైద్రాబాదులో 12 లక్షలమంది కోసం పెట్టినటువంటిది అంధ్రదేశంలోవున్న నాల్గ

కోట్ల మంది మీద ఈ ప్రభావం పడుతుంది అంటే ఎవరూ నమ్మటానికి వీలులేనిది. Co-operative Societies Consumer Co-operative Societies, Consumer Co-operative ideals అనటంకంటె అంతకంటె బ్రహ్మాండంగా నాకు ఏమీ కనబడటం లేదు. దీన్ని గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిదని అనుకుంటున్నాను. ఇప్పటివరకూ ఈ short notice question మీద ఈ భూముల గురించి అనేకమైనటువంటి చర్చ జరిగింది. భూముల విషయంలో పన్నులు పన్నులు అంటున్నారు. Congress pass చేసిన resolution లోనే graded agricultural tax వేయాలని Income tax వేయాలని వాళ్ళు చెప్పారు. అది ఎందుకు అమలులోకి తీసుకురావటంలేదో నాకు అర్థం కావటం లేదు. నిన్ననే లచ్చన్నగారు చెప్పారు. 79 మంది సన్నకారు రైతులు వుంటే 21 మంది పెద్ద రైతులు వున్నారు. ఈ 79 మందికి ఉన్నటువంటి acreage కంటే ఎక్కువ ఈ 21 మంది పేరట 60% acreage ఉన్నదని చెప్పారు. మిగిలిన 79 మంది దగ్గర 2, 3, 4 ఎకరాలకంటే ఎక్కువలేని వాళ్ళు ఉన్నారు. ఆ లెక్కల ప్రకారం graded agricultural tax చూసినట్లయితే భూమి పన్నులు అనేవి 79 మంది మీద తీసిపారవేసి ఆ 21% మీద మిగిలిన పన్ను అంతా రాబట్టుకోవచ్చునని మన లెక్కల ప్రకారం చెప్పవచ్చు. ఇదప్పటికీ కూడా graded income tax అన్నది ఎందుకు సందేహిస్తున్నారో నాకు ఇంతవరకు తెలియదు. బహుశః పెద్దపెద్దలందరూ ఇందులో ఉండటంవల్లనే కావచ్చు. ఇకముందు ప్రభుత్వంలోఐనా ఆ పద్ధతి మారుతుందని ఆశిస్తున్నాను. భూస్వాములుగాని జమీందార్లుగాని, రాజాలుగాని దీనిలో ఉన్నటువంటి పరిధిలోపల graded agricultural tax వేసినట్లైతే నష్టం వస్తుందని భయంతోటి వెనక్కుతగ్గారా లేక వేరే కారణాలవల్ల తగ్గారా నేను చెప్పలేకుండా వున్నాను. దాన్ని గురించి గట్టిగా ఆలోచించినట్లైతే Income tax రాబట్టుకోవద్దని చెప్పటం లేదు. డబ్బు లేకపోతే ప్రభుత్వం నడుస్తుందని ఎవరూ అనుకోవటం లేదు. కాని ఎవరిదగ్గరనుంచి రాబట్టాలో వారిదగ్గరనుంచి రాబట్టి ఎవరికి ఖర్చు పెట్టాలో వారికి ఖర్చు పెట్టాలని socialist సిద్ధాంతం అయినపుడు మన democracy లో అలా చెప్పుకున్నప్పుడు ఆ ప్రకారంగా ఎందుకు చేయకూడదని అడుగుతున్నాను. ఇక Municipality విషయాలున్నాయి. అనేకమైన పట్టణాలు చెప్పకుండా పెరిగిపోతున్నాయి. అట్లాగా పెరగనిస్తున్నారు. 2, 3, 4 లక్షలదాకా జనాభా పెరిగి పోతుంది. అట్లా పెరగనిస్తున్నారేగాని ప్రభుత్వం దాని బాధ్యత వహించటానికి ఒప్పుకోవటం లేదు. మీరే డబ్బు వసూలు చేసుకోండి పన్నులు. వసూలు చేసుకోండి. మీరే ఖర్చు పెట్టుకోండి అని అంటున్నది. ఎక్కడనుంచి వేస్తారు? Municipality లలో పన్నులు ఇవ్వగలిగిన వ్యక్తులు middle class వారు. మా తెలంగాణా పట్టణములలో వారు చాలా తక్కువ. Upper Class చాలాకొద్ది poorer class ఎక్కువ. అప్పుడు ఎక్కడనుంచి డబ్బు సంపాయిస్తారు? పట్టణాలను పెరగనిచ్చే బాధ్యత Government కు ఉన్నప్పుడు దానికోసం grant ఇవ్వవలసిన బాధ్యత Government కు లేదా? ప్రక్క రాష్ట్రాలు చూచిన ట్లైతే comparable towns లో drainage schemes, water schemes పుష్కలంగా వున్నాయి. ఆంధ్రలో ఒక్క హైద్రాబాదు తప్పిస్తే ఒక్క పట్టణంలో కూడా drainage scheme లేదు. ఈ విషయాలన్నింటిని మనస్సులో పెట్టుకోవాలని కోరుతున్నాను. రోజు రోజుకు

Municipality చట్టాలు మార్చినందువల్ల drainage schemes రావు. ఏ విధంగా డబ్బు తీసుకురావాలో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఏదో క్రొత్తగా వచ్చిన వాడిని గనుక క్షమించమని ప్రార్థిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, గవర్నరుగారుచేసిన ప్రసంగానికి కృతజ్ఞత తెలియజేస్తూ మన డాక్టరు చలపతిరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగం మాత్రం అంట సమగ్రంగా లేదు. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజల తాలూకు సమస్యలను పరిష్కరించి దానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు మాత్రం ఇందులో కన్పించటం లేదు. ముఖ్యంగా గ్రామాల్లో వ్యవసాయ దారులు తర్వాత చాలా హెచ్చు సంఖ్యలో ఉన్న చేనేత, చేతివృత్తుల ప్రజల తాలూకు సమస్యలగురించి వివరించి దానికి ఆ నివేదికలో తావుకన్పించలేదు. అది చాలా విచార కరమైనటువంటి విషయం. అంటే గ్రామాల్లో అశేషంగా ఉన్న పేద జనాలను ప్రభుత్వం ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నది అన్న దానిని గవర్నరుగారి ప్రసంగం నిదర్శనంగా తీసుకోవచ్చు. ముఖ్యంగా మనం స్వరాజ్యం సంపాదించిన రోజుల్లో, మహాత్మగాంధిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ స్వరాజ్యం అన్నది ఏదో తెల్లవారు పోయి, నల్లవారు వచ్చేదికాదు. ఇది సురాజ్యంగా ఉండాలి. స్వర్గ రాజ్యంగా ఉండాలని మహాత్మాగాంధిగారు చెప్పారు. దేశంలో ఉన్న కోట్లాది జనంలో ఏలాంటి ఆరాటం, ఏలాంటిపోరాటం, ఏలాంటి పోటీలు, స్పర్ధలులేకుండా, పరస్పర సహకారంలో, ఆశయంతోటి ప్రశాంతంగా, సుఖజీవనంచేసే పరిస్థితులు కల్పించే రాజ్యంగా ఉండాలని మహాత్మాగాంధిగారు చెప్పారు అయితే దానికి కాంగ్రెస్‌వారు, కాంగ్రెస్ సంఘంవారు ఇంకో నిర్వచనం చెప్పారు. ప్రారంభంలో Socialistic Pattern of Society అన్నారు. తర్వాత Democratic Socialism అన్నారు ప్రజాస్వామ్య పద్ధతుల మీదనే సామ్యవాద సమాజాన్ని స్థాపిస్తాం అన్నారు. మనం ఈ సామ్యవాద సమాజాన్ని స్థాపించడంలో ఎంతవరకు ప్రయాణం చేశాము, ప్రయాణంచేసిన దానిలో మనకువచ్చిన సాధక బాధకాలు ఏమిటి ? అన్న వివరణ ఏదిఅయినా గవర్నరుగారి ప్రసంగంలో ఉన్నదా అంటే అది ఏమీ కన్పించదు. సామ్యవాదం అన్నదేమీ క్రొత్త సిద్ధాంతం కాదు. సామ్యవాదంలో 3 సిద్ధాంతాలు ఉన్నాయి అది అందరికి తెలిసిన విషయమే. George Bernard Shah గారు చాలాస్పష్టంగా చెప్పారు. సామ్యవాదాన్ని నిర్వచనం చేస్తూ, equalize income అన్నారు. Nationalization of Service అన్నారు. Abolish property అన్నారు. ఇందులో ఏ ఒక్కదాన్ని అయినా అమలు పర్చామా ? లేక ప్రారంభంచేశామా అని ఆలోచిస్తే, బహుశా ప్రారంభం చేయకపోగా, దానికి భిన్నంగా మన విధానాలు అమలు పర్చబడుతున్నాయేమోనని మనం అనుకోవలసివస్తున్నది. ఈ వేళ ఉద్యోగుల జీతాలు చూడండి. తరతమ భేదాలు తొలగించాలనే సిద్ధాంతాన్ని చాలకాలంనుంచి చెప్పుకొంటున్నాం. కాని తరతమ భేదాలు తొలగించడానికి ఏకొద్దిపాటి ప్రయత్నం అయినా సరే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొనసాగిందా అంటే, అలాంటిది ఏమీ కన్పించదు. ఉదాహరణకు ఒకరికి 3 వేల రూపాయిలు ఉండాలి, ఒకరికి, 25 రూపాయిలు జీతంలో ప్రారంభం కావాలని చెబుతున్నారు. 3 వేల రూపాయిలు ఏమి అయినా తగ్గించి, 25 రూపాయిలు పెంచేదానికి ప్రయత్నం ఏమి అయినా ఉన్నదా అంటే, అటువంటి

ప్రయత్నం ఏమీ లేదు. పైగా కరువు భత్యం ఇవ్వవలసిన సందర్భాల్లోకూడా 100 రూ॥లకు 10 రూ॥ ఇస్తే, 1,000 రూపాయిలకు 100 రూ॥ ఇవ్వాలని అంటున్నారు. ఇది ఏలాంటి న్యాయమో ప్రభుత్వం ఇంత వరకు పరిశీలించ లేదు. ఈ విధంగా దేశంలో అన్ని రంగాల్లోకూడా, తరతమ భేదాలు విపరీతంగా పెంచి, దానికోసమే మన విధానాలు ఉపయోగ పడుతున్నవి తప్ప, తరతమ భేదాలు తొలగించడానికి మాత్రం మన విధానాలు అట్టే ఉపయోగం కావని మనవి చేస్తున్నాను. పోతే ఆహారసమస్య వుంది. వారొక సిద్ధాంతం చెప్పారు. అధికోత్పత్తి జరిగితే ధరలు పడిపోతాయని. అది కొత్త సూత్రం ఏమికాదు. ప్రతి అర్థశాస్త్రవేత్తకూడా చాలాకాలంగా చెపుతున్న సూత్రం గవర్నరుగారు చెప్పారు తప్ప అంతకు మించి ప్రస్తుత పరిస్థితులలో ఈ ఆహారధాన్యాల ధరలు తగ్గించడంకోసంకానీ, అధికోత్పత్తికి కానీ, ఏపైన నిర్దష్టమైన సూచనలు ఏమైనా గవర్నరుగారి ప్రసంగంలో ఉన్నాయా అని ఆలోచిస్తే అవి ఎక్కడా కనుపించడంలేదు. ఆహారధాన్యాల ధరలు పెరిగిపోతు న్నాయి. పెరుగుతున్న మాట యధార్థమే. పేదవారికి అందుబాటులోలేవని ప్రభుత్వం చెపుతోంది. వారికి అందుబాటుచేసే పంపక విధానం ప్రభుత్వం ఆలోచించడంలేదు. పంపక విధానంలో, బస్తీలలో వుండేటటువంటి ప్రజలకు మాత్రమే ఆహారధాన్యాలను అనిర్ణీతమైన ధరలకు సరఫరా చెయ్యాలనే ఆలోచిస్తోంది తప్ప గ్రామంలో కోట్లకొలది ప్రజానీకం గురించి ప్రభుత్వం ఆలనా పాలనా చూడడంలేదు. ప్రొక్యూర్‌మెంటు కావాలి అంటున్నారు. ప్రొక్యూర్‌మెంటు ఎవరికోసం? హైదరాబాదులో రేషనింగు పెట్టారు. ఏకరమైన ఆదాయం వచ్చే ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు మొదలయిన వర్గాలకు మాత్రమే అక్కడ యెక్కడో పండినటువంటి ఆహారధాన్యాలను అవి సన్న బియ్యంగానీయండి, అంతకంటె సన్నబియ్యంగానీ వారికి కంట్రోలు ధరలకు సరఫరా చేస్తున్నారు. కంట్రోలు ధరలకు వారికి మాత్రమే సరఫరా చేస్తున్నారు. Fair Price Shops, Rationing వారికి మాత్రమే. పోతే జరుగుతున్నది యేమిటి? రైతుని నిర్బంధం చేస్తున్నారు — 30 రూపాయలకు నిర్ణీతమైన ధరకు ధాన్యం యివ్వాలని. అందువల్ల మిగిలినధాన్యాన్ని అధికధరకు అమ్ముకోవాలని ప్రయత్నిస్తున్నాడు రైతు. నిర్బంధంచేసి బస్తీలలో వుండేటటువంటి ప్రజలకోసం తక్కువ ధరలకు ఆహారధాన్యాలను ప్రొక్యూర్ చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది కాబట్టి రైతులు మిగిలిన ధాన్యాన్ని ఎక్కువ ధరలకు అమ్ముకోడానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి యిక్కడ కిలో 70 పైసలు వున్నటువంటి బియ్యం గ్రామ ప్రాంతాలలో 92 పైసలు అమ్ముతున్నారు. ప్రభుత్వం విధానంవల్ల వచ్చిన లోపం తప్ప మరేమీ కాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం అందరికి సరసమైన ధరలకు సరఫరా చెయ్య లేనప్పుడు రాష్ట్రంలో 3½ కోట్ల ప్రజల అవుసరాలు తీర్చేందుకు కావలసిన విధానాలు రూపొందించాలి తప్ప హైదరాబాదును దృష్టిలో పెట్టుకొనో, విజయవాడను దృష్టిలో పెట్టుకొనో, కాకినాడను దృష్టిలో పెట్టుకొనో, గుంటూరును మాత్రమే దృష్టిలో పెట్టుకుంటే వారు మాత్రమే ప్రజలు, మిగతా వారు ప్రజలు కారనే ధోరణిలో ప్రభుత్వం వ్యవహరించడం చాలా కష్టమైనటువంటి విషయం. అసాధారణమైనటు వంటి పరిస్థితులు ఏర్పడే ప్రమాదం వుందని నేను ప్రభుత్వానికి వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. అంతేకాకుండా రైతు ధాన్యాన్ని అధికంగా పండించలేకుండా ఉన్నాడు. రైతులకు ధనం కావాలి. ఆంధ్రప్రదేశ్ రైతులకు కనీసం సంవత్సరానికి

250 కోట్లు రూపాయల ఋణం కావలసివుంటుందని అంచనా వేశారు. దానికి కమిటీలు ఉన్నాయి. రిజర్వు బ్యాంకు కమిటీ వేసింది. ఇక్కడ కూడా చాలా కమిటీలు సహకార రంగంలో ఋణాలు కల్పించాలి అన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల కుటుంబాలు భూకామందుల కుటుంబాలు చాలా ఉన్నాయి. రైతులు వేరు, భూకామందులు వేరు. రైతు అనే శబ్దం యావన్మందికి వర్తించదని మనవిచేస్తున్నాను. పొలంమీద పనిచేసేవారు రైతులు ఔతారు తప్ప ప్రతి భూ కామందు రైతు కాలేదు. అందుచేత రైతులు వేరు, భూకామందులు వేరు అలాంటివారిలో యెంతమందిని సహకార రంగంలో ప్రవేశం కల్పించారు. గత మూడవ ప్రణాళిక అంతానికి రైతుకు కావలసిన ఋణపు సౌకర్యాలు 250 కోట్లు అని చెప్పుకుంటూ, కనీసం సంవత్సరానికి 30 కోట్ల రూపాయల ఋణం అంటూ రైతులకు సహకార సంఘాల ద్వారా అందజెయ్యలేదని చెప్పారు. కనీసం 100కి 50 మందిని అయినా సహకార రంగంలో చేర్చాలని అన్నారు. కానీ రెండూ జరుగలేదు. దాదాపు 5 కోట్ల రూపాయలు సహకార సంఘాలకు వ్యయం చేసి 100 కి 50 మందినైనా సహకార సంఘాలలో చేర్చగలిగామా? ప్రణాళిక ఉద్దేశించినట్లుగా రైతులకు 30 కోట్ల రూపాయలు రైతులకు short term loans గా యిప్పించగలిగామా అంటే 16 కోట్ల రూపాయలు సాలుకు యిప్పించగలిగాము. 30 కోట్లు యెక్కడ అంచనా, 16 కోట్లు అంచనా యెక్కడ. అందువల్ల రైతుకు కావలసిన ఋణం కోసం వడ్డీ వ్యాపారస్తుని మీద ఆధారపడకతప్పడంలేదు. 100కి 3½ రూపాయి వడ్డీతో, అదీకాక వడ్డీ ముందుగానే మినహాయించుకొని 1½ రూపాయి వడ్డీకి నోటు వ్రాయించుకొనుట తప్పడంలేదు. వడ్డీ వ్యాపారస్తుని కంట్రోలు చెయ్యడానికి మన ప్రభుత్వం ప్రయత్నం చేస్తూందా అంటే ఇది చాలా కాలంగా వుంటున్నటువంటి ఆలోచనతప్ప యింతవరకు వడ్డీవ్యాపారస్తులను control చెయ్యడానికోసం ప్రభుత్వం పూనుకోలేదు. సహకార రంగంలో 100 కి 20 మంది భూకామందులు మాత్రమే చేరారు. భూకామందుల్లో కూడా తెగలు ఉన్నాయి. యెకరం భూమి ఉన్నవారు, రెండెకరాల భూమి ఉన్నవారు, 10, 25, 100 ఎకరాల భూమివున్న వారు వున్నారు, యిచ్చే ఋణాలు అన్నీకూడా పెద్దపెద్ద వారికి మాత్రమే దక్కుతున్నాయి. సామాన్యమైనటువంటి రైతుకు దక్కడంలేదు. చిన్న Property Statement ను Cooperative Supervisor ను వ్రాయమని దరఖాస్తు పెట్టుకుంటే ఆయనకు ముడుపు చెల్లించుకుంటే గాని property statement తయారు చెయ్యరు. అలాంటి పరిస్థితులను సర్దుబాటు చెయ్యడానికి మనం ఏమిచేస్తున్నాం అని ఆలోచన. ఇక ఎరువుల వ్యవహారం. ఎరువు అనే శబ్దం రాగానే బ్లాక్‌మార్కెట్టు దానివెంటనే వుంటుంది. సహకార సంఘాల ద్వారా పంపిణీ చేస్తున్నాం అని చెప్పవచ్చు. పంచాయితీ సమితుల ద్వారా జరుగుతున్నాయి అని చెప్పవచ్చు. 37 రూపాయలకు అమ్మవలసిన విత్తనాలు 60, 70, 80 రూపాయలకు అమ్ముతున్నారు. ఎవరు కారణం అనే విషయం గురించి అట్టే ఆలోచన చెయ్యవలసిన అవసరంలేదు. బాధ్యులు ఎవ్వరు అని కూడా వుంది. సమితులు చేస్తున్నటువంటి అక్రమాలు, Co-operative సంఘాలలో జరుగుతున్న అన్యాయాలు కానీ మనం ఆలోచించగలుగుతున్నామా, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయా అవి అంటే ఏమీ సాగడంలేదు. స్వేచ్ఛగా ఎరువుల వ్యాపారం సాగుతోంది. బ్లాకుమార్కెట్టు వ్యాపారం అంటే ఎక్కడా యిబ్బంది గానీ, సిబ్బంది గాని లేదు, ఋణాల వసూలు

ఆ విధంగావుంది. ఎరువుల సంగతి ఈ విధంగావుంది. విత్తనాల సంగతి శ్రీ చలపతిరావు గారు చెప్పారు. నారుమళ్ళలో విత్తనాలు వేస్తే అవి మొలవడం లేదు. ఆదనంగా ఆహారధాన్యాలను పండించాలి రైతుమాత్రం. రైతులు సరసమైన ధరలకు బియ్యం యివ్వాలి. రైతులు ధాన్యంధరలు తగ్గించుకోవాలి. చాలా సరసమైన ధరలకు రైతులు ధాన్యం యివ్వాలి. కానీ వారి అర్థికావసరాలు పెంచడానికి ప్రభుత్వం ఎంతమాత్రం ప్రయత్నం చెయ్యడంలేదని మనవిచేస్తున్నాను. ఆర్థికవసతులు అంటే-వృత్తులు అన్నింటిని సవ్యంగాను సక్రమంగాను అభివృద్ధి కావడానికి వీలైనటువంటి మార్గాలను ప్రభుత్వం సాగించినట్లయితే దేశంలో వున్నటువంటి పేదవాళ్ళు ముష్టికి రావలసిన పరిస్థితి ఏర్పడదు. ముష్టి అడిగే దుస్థితి బస్తీలలో నికరమైన ఆదాయం సంపాదించుకోలేనివారు అడవలసిందే తప్ప గ్రామాలలో చాకిరి చేసుకునే ఏ వర్గం వాలూకు ప్రజలు కూడా మాకు ముష్టికి ధాన్యంయివ్వాలి అని అడిగేవారు లేరు. కనుక ప్రభుత్వం ఈ స్థితిని తొలగించేందుకు ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. మహాత్మాగాంధీ గారు కూడా చెప్పారు. గాంధీగారి పేరును, సిద్ధాంతాలను మనం ప్రజలలో ఉపయోగించుకుంటున్నాం. కాని ప్రజలకు సౌకర్యాలు చేయాలన్నప్పుడు మాత్రం గాంధీ గారి సిద్ధాంతాలు మనకు అవసరం లేకుండాపోయింది. గాంధీ గారు యంత్రాలు పెట్టవద్దని చెప్పలేదు. కాని యంత్రాలవల్ల ప్రజల జీవనోపాధి దెబ్బతిన కూడదని గాంధీగారు చెప్పారు. కాని మనం ఏమిచేస్తున్నాం? దేశం పారిశ్రామికంగా అభివృద్ధి కావాలని చెబుతున్నాం. దేశంలో ఎన్నో పరిశ్రమలు వున్నాయి. ఆధునిక అవసరాలకోసం అనేక పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవడానికి అవకాశాలు వున్నాయి. ఆధునిక పరిశ్రమలు అన్నీ, అభివృద్ధి చేయండి. విమానాలు సృష్టించండి; మోటారుకార్లు ఉత్పత్తి చేయండి; యినుము ఫ్యాక్టరీలు కట్టండి. లేకపోతే రైల్వే యింజన్లు ఉత్పత్తి చేయండి. అంతేగాని దేశంలో లక్షలాది, కోట్లాది జనాబాకు ప్రధానమైన వృత్తిగావున్న చేనేత పరిశ్రమను నాశనంచేసే యంత్రాలను మాత్రం పెంపుచేస్తున్నది ప్రభుత్వం అంటే ఏంచెప్పాలి? ఈ ప్రభుత్వానికి ఖచ్చితమైన విధానం అనేది వున్నదా అని అడుగుతున్నాను. ఇతర రాష్ట్రాలనుండి ఎక్సైజు సుంకం లేకుండా తుంపుల పేరుతో యిక్కడకు మిల్లుబట్ట వస్తూవుంటే స్వేచ్ఛగా వ్యాపారం సాగేదానికి ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. దానిపై అమ్మకంపన్ను వేయడానికి పూనుకోలేదు. అలాగే పవర్ మగ్గాలమీద తయారయ్యే బట్ట స్వేచ్ఛగా వస్తూవుంటే దానిపై Excise duty లేదు. చివరకు అమ్మకంపన్ను కూడ మన రాష్ట్రప్రభుత్వం వేయలేదు. నాలుగు మాసాలుగా నూలు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. 20 రూపాయలువుండే 10 పొన్ల 20 నెంబరు నూలు కట్ట 30 రూపాయలకు పెరిగింది. 36 రూపాయలు వుండే 40 వ నెంబరు నూలుకట్ట 47 రూపాయలకు పెరిగింది. 60 వ నెంబరు నూలుకట్ట 61 రూపాయల నుండి 72 రూపాయలకు పెరిగింది. 80 వ నెంబరు నూలుకట్ట 93 రూపాయల నుండి 105 రూపాయలకు పెరిగింది. నూరు నెంబరు నూలుకట్ట 93 రూపాయలవుంటే, 135 రూపాయలు అయింది. ఇవన్నీ పది పొన్ల నూలుకట్టల రేట్లు. ఈ విధంగా నూలు ధర విపరీతంగా పెరిగిపోతూవుంటే, ఈ రోజు అకస్మాత్తుగా నూలుమీద నూటికి అర్ధరూపాయిగా వున్న అమ్మకం పన్నును మూడు రూపాయలవరకూ పెంచారు. అంతటితో ఊరుకోలేదు, మన రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అంతా నూలుకోసం

మద్రాసు మీద ఆధారపడివుంది. నూటికి 75 వంతుల నూలు మనం మద్రాసు నుంచి తెచ్చుకోవాలి. మద్రాసులో నూలుమీద 2% అమ్మకంపన్ను వున్నది. Central Sales tax 2% వున్నది. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో చేనేత పారిశ్రామికులు వుపయోగించే నూలు మీద, అక్కడవుండే నాలుగుశాతం కాకుండా మన రాష్ట్ర ప్రభుత్వం యిక్కడ విధించే 3 శాతం కూడ కలుపుకుంటే మొత్తం 7 శాతం అమ్మకంపన్ను నూళ్ల మీద పడుతుంది. ఇవికాకుండా India Government వారు విధిస్తున్న excise సుంకాలు వున్నాయి. ఈ విధంగా రాష్ట్రంలో వుండే చేనేత పరిశ్రమ అంతా అడుగుజారిపోతున్నది. మొన్న లచ్చన్నగారు చెప్పారు—ఇచ్ఛాపురం నుండి విజయనగరం వరకూ అన్ని కేంద్రాలలో వున్న చేనేత పారిశ్రామికులంతా వలసపోయారు. గుంటూరు జిల్లా చూస్తే—ఒంగోలు, అయిలవరం, రేపల్లె, చీరాల, మంగళగిరి ప్రాంతాలనుండి కొన్నివందల మంది వలసపోయి మిరపకాయ కోతలు లాంటి పనులు చేసుకుంటున్నారు. ఎంతోమంది జబ్బుపడి అక్కడ చనిపోతున్న సంఘటనలు కూడా జరుగుతూ వుంటే ఈ ప్రభుత్వం కనికరించి ఒక్క మాటకూడా గవర్నరుగారి ప్రసంగంలో చెప్పడానికి నోరులేదంటే ఎంత దురదృష్టమో ఆలోచించండి. చేనేత పారిశ్రామికులకు 66 లక్షల రూపాయలు రిబేటు ప్రభుత్వం యివ్వవలసి వుంది—7 సంవత్సరాలుగా, పది రూపాయల శిస్తు గనుక ప్రభుత్వానికి రైతు బాకీ వుంటే గేదెల్నికూడా బయటకు లాగే ఈ ప్రభుత్వం, చేనేత పారిశ్రామికులకు ఏడు సంవత్సరాలుగా 66 లక్షల రూపాయలు రిబేటు యివ్వవలసి వుంటే పలకదేం? అడిగితే resources లేవంటున్నారు. Resources లేకపోతే 74 కోట్ల రూపాయలకు పెట్టిన ఈ బడ్జెట్టు సప్లిమెంటరీ డిమాండ్లతో 94 కోట్లకు ఏట్లా వచ్చిందని అడుగుతున్నాను. అవసరమైతే over draft తీసుకోవడం లేదా? నోరులేని పేదజనం అడిగితే మాత్రం resources వుండవు. Resourcesకాదు—This is a committed expenditure and this must be paid before 31st March. ప్రభుత్వం రు. 66 లక్షలు చేనేతసహకారసంఘాలకు యివ్వవలసివున్నందువల్ల, పెట్టుబడిలేక చేనేతసహకారసంఘాలు మూలపడిపోయి, అక్కడవున్న సభ్యులకుకూడా పనిచూపలేని దుస్థితిలో పడితే ప్రభుత్వం మౌనం వహించి వ్యవహరించడం చాలా అన్యాయమని నేను మనవి చేస్తున్నాను. ఇవ్వవలసిన రిబేటు యిప్పించండి. సేల్సుటాక్సు తొలగించండి. మిల్లు క్లాతుమీద, మిల్లు కట్‌పన్నులమీద సేల్సుటాక్సు విధించండి. మొత్తం భారతదేశంమీద ఈ రాష్ట్రంలోనే ఎక్కువ చేమగ్గాలు వున్నాయి. ఈ రాష్ట్రంలో 30 లక్షల మంది చేనేత పరిశ్రమపై ఆధారపడి వున్నారు. చేనేత కార్మికులు అంటే నేతలు నేసుకునే వారిని ప్రభుత్వంలో వుండే ప్రతినిధులు అభిప్రాయపడుతూ వుంటారు. కాని చేనేత పరిశ్రమ ఏదో ఒకటి రెండు కులాలకు సంబంధించింది లేదు. అన్ని మతాలకూ సంబంధించినవారు వున్నారు. కర్నూలులోగాని, గూడూరులోగాని, కోడుమూరులో గాని ఎంతోమంది మహమ్మదీయులు నేతాలు నేయడంలేదా? హైదరాబాదులోకూడా ఎంతోమంది మహమ్మదీయులు నేతాలు నేసుకుంటున్నారు. ఈ విధంగా అన్ని మతాలకూ, వర్గాలకూ, జాతులకు సంబంధించినవారు నేత కార్మికులుగా వున్నారు. అంతేకాకుండా నూలువ్యాపారం అంతా చేనేత పరిశ్రమమీద ఆధారపడి వుంది. బట్టల వ్యాపారస్తులుగాని, దుకాణాలలో వుండే గుమాస్తాలుగాని ఈ పరిశ్రమమీద ఆధారపడి వున్నారు. ఇంత మందికి సంబంధించిన ఈ ప్రజా పరిశ్రమకు తప్పనిసరిగా రక్షణ

ఇవ్వాలి. చీరలు, దోవతులు కేటాయింపు వున్నది మేము ఎంత కాలంగానో కోరుతున్నాం. ఈ పరిశ్రమయొక్క ప్రాధాన్యతను గుర్తించి, ఈ ప్రభుత్వం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి శాశ్వతమైన రక్షణ కలిగించడమే కాకుండా చేనేత పరిశ్రమయొక్క యిబ్బందులను తొలగించి చేనేత పారిశ్రామికులకు వృత్తి కల్పించ డానికి కోరుతూ, ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కె. రామనాధం (ముదునేపల్లి):—అధ్యక్షా, గౌరవనీయులైన గవర్నరుగారు చేసిన ప్రసంగం చాలా అసంతృప్తికరంగా వుంది. వారి ప్రసంగంలో ఎన్నికలు ఎంతో శాంతియుతంగా సమర్థవంతంగా జరిగాయన్న విషయం యదార్థం కాదు. వారు అధికారాన్ని ఎట్లా దుర్వినియోగం చేశారో, ఉద్యోగులు శకటాలను ఎట్లా ఉపయోగించు కున్నారో చూస్తే ఎన్నికలను పూర్వం పార్టీ ప్రభుత్వాలు రద్దయి గవర్నరు పరిపాలన రావాలన్న విషయం సరైనదనిపిస్తుంది. ఎన్నికల్లో కాంగ్రెసువారు పరిషత్తుల, సమితుల శకటాలను ఎట్లా వినియోగించుకున్నారో అందరికీ తెలుసు. అధికారంలో వున్న మంత్రులు ఎలెక్షన్ కాన్వాసింగుకు వచ్చి అనేకమైన వాగ్దానాలు చేయడం, ప్రజలల్లో ప్రలోభాలు కలుగచేయడం కూడా అందరికీ తెలుసు. కాంగ్రెసువారిని ఎన్నుకుంటేతప్ప ప్రభుత్వం దగ్గరనుండి ఏమీ పనులు జరగవు అని చెప్పి ప్రజలను భయపెట్టారు. కాంగ్రెసువారు తమ అధికారాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేయడం అందరికీ తెలిసిందే. అధికారంలో వున్న మంత్రులు కంట్రాక్టర్ల దగ్గరనుండి, మిల్లర్ల దగ్గరనుండి లక్షలాది రూపాయలు Election Fund వసూలు చేశారు. వారీవిధంగా కాంగ్రెసుకు fund యిచ్చారంటే, కోట్లాది ప్రజాధనాన్ని కాజేయడానికేననే, అటువంటి వాగ్దానాలు వారికి కాంగ్రెసువారు యిచ్చారని వేరే చెప్పనక్కరలేదు. ఇన్ని వాగ్దానాలు జరిగిన తరువాతకూడా ఎన్నికలు సవ్యంగా, శాంతియుతంగా జరిగాయని చెప్పడం నమ్మదగిన విషయం కాదు. ఎన్నో హింసాయుత చర్యలకుకూడా కాంగ్రెసువారు పూనుకొన్నారని మిత్రులు చెప్పారు. ఈ ఎన్నికల సమయంలో ప్రభుత్వంవారు దాక్షావంట నీరునుకూడా ఉపయోగించుకొన్నారు. దాక్షానీటిని అధికారులద్వారా కాకుండా, కాంగ్రెసు అభ్యర్థులద్వారా పంచిపెట్టి, పీటిని యిచ్చి ఓటును కొనుక్కోవడంకూడా ఈ ఎన్నికల్లో జరిగింది. ఇక పోతే 3 వ ప్రణాళికలో ప్రణాళికా విషయాలు సాధించలేదని గవర్నరుగారి ప్రసంగంలో ఒప్పు కున్నారు. దానికి కారణం ప్రణాళిక చాలా బృహత్తరమైనవని దానివల్ల ధరలు పెరగవని అని చెప్పడం అబద్ధం. ఇది ఆచరణలో ప్రభుత్వ లోపంగాని ప్రణాళికా లోపంకాదు. ప్రణాళిక బృహత్తరమైనంత మాత్రాన యిది fail అయిందని చెప్పడం నిజంకాదు. ప్రణాళికను రచించికొన్నప్పుడే యిది చాలా బృహత్తరమైనదని దానికి కావలసిన వనరులను సేకరించుకోవడం జరిగింది. ప్రణాళిక సరిగా వున్నట్లయితే దానికి కావలసిన వనరులను, అమలు జరపవలసిన విషయాలను planning లో ఏర్పరచు కోవడం జరుగుతుంది. ఎంత బృహత్తరమైన ప్రణాళిక అయినప్పటికి అది plan ప్రకారం జరిగినట్లయితే ఆ plan fail అవడానికి వీలులేదు. ధరలు పెరుగుదల planning జరుగుతుందని అందరికీ తెలిసిన విషయమే. Plan వల్ల ధరలు పెరగవని అనుకోవడం ప్రభుత్వంవారి మొదటి లోపం. ప్లానును నిర్వర్తించడానికి కావలసిన వనరులకు పన్నులువేసి plan సరిగ్గా నిర్వర్తించలేక పోవడం అనేది ప్రభుత్వంయొక్క

అసమర్థతను నిరూపిస్తున్నవి. అదిగాక గవర్నరుగారు వారి ప్రసంగంలో ప్రతిఫలం కాని విషయాలను వదలివేయడం జరుగుతుందని చెప్పాను. మనది Welfare State అవడంవల్ల ప్రజా అవసరాలను, ప్రజా క్షేమాలను మీరు పరిగణనలోకి తీసుకోవడం అవుసరం. ప్లాను అమలుపరచేటప్పుడు ప్రతిఫలంకంటే ప్రజా అవసరాలను, ప్రజా క్షేమాలను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుందని వారికి తమద్వారా మనవి చేస్తున్నాను. అధిక ఆహారోత్పత్తిగురించి వారు చేయవలసిన సహాయం చేయడం లేదని అందరికీ తెలిసిందే. ఎరువుకు, విత్తనాలు వాటి పంపిణీలో జరుగుతున్న అవకతవకలుగురించి ఈ సభలో అనేక మంది అనేక విషయాలు చెప్పారు. ఎవరి ద్వారా పంపిణీ జరుగుతున్నప్పటికి ఎరువులు సక్రమంగా పంపిణీ కావడంలేదని అవి బ్లాకుమార్కెట్లల్లో మాత్రమే దొరుకుతున్నవని యే రైతుకుకూడా సకాలంలో సరియైన ధరలకు అందడం లేదనే విషయం అందరికీ తెలిసిందే.

మిస్టర్ స్పీకర్:—అవన్నీ యితరులుకూడా చెప్పారు. ఎరువుల పంపిణీ Co-operative Societies ద్వారా చేసిన పంచాయితీ సమితులద్వారా చేసిన బ్లాకు మార్కెట్టు చేసి డబ్బు సంపాదిస్తున్నారు అంటున్నారు. అందుచేత ఏవిధంగా ఎరువుల పంపిణీచేస్తే బాగుంటుందో మీరుకూడా కొన్ని constructive suggestions యివ్వండి.

శ్రీ కె. రామనాథం:—ప్రతి గ్రామంలోను వున్నటువంటి రైతులతో గ్రామ కమిటీలను యేర్పాటుచేసి ఆ గ్రామానికి కావలసినటువంటి మొత్తం ఎరువులను ఆ గ్రామ కమిటీలకు యిచ్చి వాటిద్వారా ఎరువులు పంపిణీ జరిగినట్లయితే చాలా సక్రమంగా జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. ఇకపోతే అధిక ఆహారోత్పత్తి విషయంలో రైతులకు subsidy లాంటిదియిచ్చి వారికి గిట్టుబాటైన ధరను నిర్ణయించ నట్లయితే రైతులు చాలా శ్రద్ధతో ఉత్సాహంతో యింకా ముందుకువచ్చి ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి ముందుకు వస్తారని నేను మనవిచేస్తున్నాను. అంతే కాకుండా ఈ రోజున వాణిజ్య పంటలకు, ఆహార పంటలకు వున్నటువంటి తేడాను పరిగణనలోనికి తీసుకుని ఆహార ధాన్యాలు పండించే రైతులకు subsidy రూపంలో కొంత సహాయం చేసినట్లయితే అధిక ఆహారోత్పత్తికి ఎక్కువగా ఉపయోగ పడుతుం దని మనవిచేస్తున్నాను. ఇక procurement విషయంలో చాలాలోపంవుంది. ఎవరూ కూడా ఆహారధాన్యాలను కావాలనిచెప్పి వినియోగదార్లనుంచి దూరంగా వుంచడంలేదని సకాలంలో మిల్లర్లు డబ్బు యివ్వలేకపోవడంవల్ల వారు మిల్లర్లకు ధాన్యం యివ్వడం లేదని, procurement ద్వారా ఏదో ఒక మిల్లును ఉద్దేశించి రైతులు వారి ధాన్యాన్ని బలవంతంగా యిచ్చేటట్లు, వారు బియ్యం అమ్ముకున్న తరువాత డబ్బు యిచ్చేటట్లుచేసి వారికి నష్టాన్ని కలుగజేయడం సక్రమంగా లేదని మీరు procurement అనేవి లేకుండానే రైతులకు సరియైన ధర యిస్తే, రైతులంతా వారి ధాన్యాన్ని యివ్వడానికి సిద్ధంగా వున్నారని అటువంటి యేర్పాట్లను ప్రభుత్వం ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను. ధరలను అదుపులో పెట్టడమనే విషయం అందరమూ ఒప్పుకునేదే. కాని ఏదో co-operative storesద్వారా పట్టణాల్లో వున్నటువంటి ఒకటి రెండు సూపర్ మార్కెట్లద్వారా ధరలను అదుపులోపెట్టగలమనుకోవడం జరుగని పని. ఈ co-operative societies ద్వారా జరుగుతున్నటువంటి విషయాలు గమనించి నట్లయితే అది

బ్లాకుమార్కెట్టుకు అవినీతికి దోహదం చేస్తున్నాయేగాని అవి ధరలను అదుపులో పెట్టడానికి దోహదం చేయలేవనే విషయం ప్రభుత్వంవారికి, వారికి వున్నటువంటి అనుభవంతో తెలిసిందే. ఈ Co-operatives Super Markets కొన్ని రోజుల తరువాత మూత పడడం ప్రతిసారి జరుగుతున్నదే. సూపరుమార్కెట్లలో చౌకగా అమ్మినంత మాత్రాన ధరలు అదుపులోకి రావు. ధరలు చౌకగా వున్నట్లయితే వర్తకులు వాటిని కొని బయట ఎక్కువ ధరలకు అమ్ముకోవడం జరుగుతున్నదేగాని ధరలమీద వాటి ప్రభావం వుండదు. ధరలను అదుపులో పెట్టడానికి ముఖ్యంగా కావలసినటువంటి మైదా, శెనగపప్పు మొదలైన సరకులను బయటనుంచి ఎక్కువగా తెప్పించి మార్కెట్లలో పెట్టినట్లయితే ధరలు అదుపులోకి వస్తాయి. ధరలపై వాటి ప్రభావం చాలా వుంటుందని మనవిచేస్తున్నాను. ఇక భూమిశిస్తును రద్దుచేయడం చాలా అవసరమని, భూమిశిస్తును రద్దుచేసినట్లయితే రైతులు యింకా ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి ఉత్సాహం కలుగుతుందని, వారు ఎంతో శ్రద్ధతో పనిచేస్తారని నేను మనవిచేస్తాను. పరిశ్రమల విషయంలో కేంద్రప్రభుత్వం మనకు యిస్తున్నటువంటి ఏవో కొన్ని చిన్న పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని మనప్రభుత్వం సంతృప్తి పడుతున్నట్లు కన్పిస్తున్నది. కాని మనకు కావలసినటువంటి ఉక్కుఫ్యాక్టరీలాంటి చాలా పరిశ్రమలు మనకు రాలేదని వాటిని గురించి అందరూకూడా పార్టీ విభేదాలు లేకుండా కేంద్రప్రభుత్వంపై వత్తిడి అందుకు మన ప్రభుత్వంకూడా గట్టిగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తరువాత హరిజనులకు యిళ్ళస్థలాలు యివ్వడంలో చాలా ఆలస్యం జరుగుతున్నదని, వారు పోరంబోకు భూములలో వున్నప్పటికిని వారిని తొలగించడానికి ప్రయత్నం జరుగుతున్నదనే విషయాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా తరిచి ఆలోచించాలని అటువంటివి జరుగకుండా నిరోధిస్తారని ఆశిస్తున్నాను. హరిజనులు యిళ్లుకట్టుకోడానికి 50 రూ. యిస్తున్నారని గవర్నరుగారు తమ ప్రసంగంలో చెప్పారు. హరిజనులకు యిళ్లు కట్టి యివ్వడం అనేది ప్రభుత్వంవారి ధ్యేయం అయినట్లయితే వారికి చిన్న చిన్న హరిజనవాడలు కట్టి యిచ్చినట్లయితే చాలా సబబుగా వుంటుందని, ఆ విధంగా చేసినట్లయితే హరిజనుల యిళ్ళ సమస్యను తీర్చడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. కాని వారికి 50 రూపాయలు, 100 రూపాయలు యిచ్చేటట్లయితే వారు యిళ్లు కట్టుకోటానికిమారుగా యితరంగా వారు ఆ డబ్బును ఖర్చుపెట్టుకోడానికి ఉపయోగించే పరిస్థితులు వున్నాయని, అందుచేత హరిజనులకు హరిజనవాడలు కట్టియిచ్చే సహాయం చేయాలని నేను కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు (నర్సీపట్నం):— . అధ్యక్షా, ప్రజాస్వామ్యం వచ్చినతరువాత ఐదు సంవత్సరాలకు, మళ్లీ ఈరోజున మా ప్రజల దయవలన తమ దయావలన ఈ సభలో ఈవేళ ప్రసంగించే అవకాశం దొరికినందుకు తమకు ముందు నా కృతజ్ఞత మనవిచేసుకొంటూ, తమద్వారా మా ప్రజలకుకూడా నా కృతజ్ఞత మనవి చేసుకొంటున్నాను. ఈ గవర్నరుగారి ప్రసంగంమీద ఏ అభినందన తీర్మానాన్ని ఆయితే చలపతిరావుగారు ప్రతిపాదించారో దానిని నేను బలపరుస్తూ కొన్ని విషయాలు మాత్రం మనవిచేయదలచుకొన్నాను. చాలామంది పెద్దలు వారు చేసిన ప్రసంగములో ఈ elections చాలా సవ్యంగా నెమ్మదిగా జరిగాయని, ఏదో అక్కడక్కడ చిన్న చిన్న చిల్లరి అఘాయిత్యాలు జరిగినప్పటికీ, మొత్తానికి చాలా శాంతంగా జరిగాయనే. ఇందులో ప్రజాస్వామ్యం వుంటే ఇతరపార్టీలవారు చాలా విమర్శ చేస్తున్నారు. అయితే,

వారు చేసిన అల్లరులు, వారు చేసిన అన్యాయాలు, వారు చేసినటువంటి అప్రతిష్ట పనులు ఇక్కడ చెప్పుకోడానికి చాలా సిగ్గుపడుతున్నారేమో అనుకొంటాను. ఎందుకంటే, మా జిల్లాలో, నా నియోజకవర్గములో స్వతంత్రపార్టీవారు 1952 కు పూర్వము కమ్యూనిస్టులుకూడా దురన్యాయాలు చేయలేదేమో అనిపిస్తున్నది. అంత శాంతియుతంగా జరగడానికి పోలీసువారికిగాని, Election Officers కు గాని report లో వ్రాశారంటే, దానికి కారణం మా కాంగ్రెస్‌పార్టీతాలూకు శాంతమేనని మనవి చేస్తున్నాను. Elections అయిపోయినతర్వాతకూడా ఊరేగింపులమీద రాళ్లు రువ్వడం; అన్యాయంగా కాంగ్రెసుకు వోటు ఇచ్చాడని చెప్పి ఒక గ్రామంలో ఒకరికి సరిగా పిక్కదగ్గిర కాలు పూర్తిగా పడిపోయేలాగున నరికివేసిన అంశాలుకూడా మా నియోజకవర్గములో జరిగినాయి. అది పోలీసువారు enquiry చేస్తున్నారు. అదృష్టవశాత్తు అతనికి వెంటనే వైద్యసహాయం జరగడంచేత బ్రతికాడనిమాత్రం మనవిచేస్తున్నాను. అయితే మా జిల్లాలో ముఖ్యంగా మేము భయపడే అంశము ఏమిటంటే, తిండి, నీరు కొరకు, తిండి, నీరు యివి చాలా ఎక్కువ ప్రధానము. ఇప్పుడు ఎవరిమాటలు విన్నా, ఆహారం లేదని, అందరికి ఆహారం అందడంలేదని, అందరూ సెలవిస్తున్నారు. అయితే నేను మనవిచేసేది ఏమిటంటే మా జిల్లాలో ఈవేళ మా M. L. As. అన్ని పార్టీలవారు కలిసి మన Chief Minister గారికి మెమొరాండం దాఖలుచేసుకొన్నాము. ఇదివరకు మన కాకినాడ congress conference లో వారితో మనవిచేసినప్పుడు మూడుజిల్లాలు కలిపి ఒక జోన్ చేసారు. ఆ జోన్ చేసినపుడు ఇదివరకు ఉన్న కుంచము 5 రూపాయలు ఉన్నధర 3-8-0, 3-4-0 కు కూడా పడిపోయింది. అయితే ఇప్పుడు మళ్లీ కొన్ని restrictions పెట్టి కలెక్టరు అనుమతిప్రకారం అక్కడ తెచ్చుకోవాలి అనే టటువంటి orders చేస్తూ, వారి యిష్టమువచ్చినటువంటి మిల్లర్సుకు ఆ మిల్లులోనే కొనాలి అని వీరికి ఆదేశాలు ఇవ్వడంచేత వారు ఇష్టానుసారము ధరలుపెంచి, ఇప్పుడు 15, 20 రోజులుగా కుంచెము 5 రూపాయలుమించికూడా అమ్ముతున్నారు. అందుచేత ఈ విషయము నేను మనవిచేస్తున్నాము. ఇందాక చాలామంది పెద్దలు ఏమి చెప్పారంటే, ఉక్కుఫ్యాక్టరీ గాలేదని అన్నారు. Industries రాలేదని అన్నారు. దేశానికి కావలసింది ఉక్కు, కాని మా జిల్లాకు కావలసింది ఆహారము, నీరు. ఇప్పుడు గోస్తనిమీద ఒక ప్రాజెక్టు కట్టారు. గంభీరం గడ్డమీద ఒక ప్రాజెక్టు కట్టారు. రెండువాటిలోకూడా విశాఖపట్టణానికే నీరు తరలించారు. అయితే ఆ రెంటినుంచి నీరు తరలించినప్పటికీ, విశాఖపట్నంలో నీటికొరత ఇప్పటికీ వదలడం లేదు. రాత్రిచూచినా నీరు ఉండదు, పగలుచూచినా నీరు ఉండదు. ఏ time లో చూచినా నీరు లేదనేమాటే. అయితే ఈవేళ ఉక్కుఫ్యాక్టరీ మనము స్థాపిస్తామంటే ఆ శాంఢవా Reservoir తాలూకు నీరు అక్కడికి తరలిస్తాము అనేటటువంటి హామీ ఇవ్వబట్టే ఈ ఉక్కుఫ్యాక్టరీ పెట్టడానికి అవకాశము కలుగుతుందని మాత్రమే మనవి చేస్తున్నాను. అయినప్పుడు 40 వేల ఎకరాలు తప్పకుండా రైతులు పండించుకొని ఆ తాలూకాకే కాకుండా ఇంకొక తాలూకాకుకూడా సరఫరాచేసి పంట పండించేటటువంటి ఆశతో మేము ఉన్నప్పుడు, ఈ ఉక్కుఫ్యాక్టరీకొరకు ఆ నీరు పంపించివేసినట్లయితే మా గతి ఏమి అని అడుగుతున్నాను. జిల్లాలో 1, 2 నదులు ఉన్నాయి. ఆ నీరు [illegible] interests కోసం అక్కడికి తరలిస్తే ఇక 20 లక్షల ప్రజలు,

పల్లెటూళ్ళలో ఉన్నవారు ఏమవుతారుఅని ప్రభుత్వానికి తమద్వారా మనవిచేస్తున్నాను. కనుక ఈ సమస్య solve అయ్యేమార్గం ఏమిటని అడుగుతున్నాను. ఇది దీర్ఘంగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పుడైనా పోలవరందగ్గర barrage కట్టించి, ఇదివరకు రామపాదసాగర్ యొక్క investigation చేసిన కాలవలద్వారా అవతల పెద్దాపురం మొదలుకొని ఇవతల భీమునిపట్నంవరకు విజయనగరం వరకు పూర్తిగా కాలవలకు నీరు supply చేసి, వారికి పంటకు సరిపోయేటట్లు supply చేసి, విశాఖపట్నానికి సరిపోయేటటువంటినీరు, పూర్తిగా interests కు వదలిపెట్టినప్పటికీ, సరిపోయేటటువంటి పద్ధతిలో జరిపినప్పుడు మా ప్రాజెక్టునీరు మాకు ఇచ్చినప్పుడు మాకు ఈ కొరత వదులుతుందితప్ప ఎన్ని factories పెట్టినా మా కొరత మాత్రం తప్పదనిమాత్రం మనవిచేస్తున్నాను. అంతే ఉక్కు factory పెట్టవద్దని ఉద్దేశంకాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఉక్కు factory వద్దంటారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—నేను చెప్పుతున్నది నెమ్మదిగావిని ఆ తరువాత అడగండి. వారికి ప్రతిదానికి ఆత్రం ఎక్కువ నేనుమనవిచేసేది, గోదావరి కాల్వనీరుకూడ పూర్తిగా ప్రవహింపజేసి.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—ఇప్పుడు వారు చెప్పేది ఏఉద్దేశంతో చెప్పుతున్నారో తెలియడంలేదు. ఉక్కు factory కావాలి, దానికి కావలసి నీరు కూడా కావాలి అనడం సమంజసంగా ఉంటుందిగాని, ఆనీరు అంతా వచ్చేవరకు ఉక్కు factory సందేహంలో పెట్టండి అన్నట్లుగా స్ఫురిస్తుంది, వారి చెప్పేదాంట్లో, బహుశా ఆ ఉద్దేశం వారికి లేదనుకొంటాను. అది స్పష్టంచేయాలని కోరుతున్నాను. ఉక్కు factory కావాలి, దానికి కావలసిన ఆ Dam కూడా కావాలి అని అడగండి.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—అయ్యా నేను చెప్పేది అంతా వారు వినకుండా అధ్యక్షులైన తమరిని, నన్నుకూడా అడ్డుపెడితే ఏమి ప్రయోజనం చెప్పండి ఉక్కు factory కావాలి. దానికి 600 కోట్లు పడతాయి, కాని నేను చెప్పిన ప్రాజెక్టుకు మాత్రం 100 కోట్లకు లోపు అవుతుంది. మాకేకాకుండా, ఇవతల క్రిష్ణానదికి కూడా కలిపేవరకు ఆ మెరక భూములకు కూడా నీరు కావాలి. ఆ ప్రాజెక్టును ముందు తీసుకొమ్మని అంటున్నాను. ఉక్కు ఫ్యాక్టరీ వద్దనికాదు, అంతకంటె ముందు ఇది కావాలని మా కోరిక, కనుక అది తమరు దీర్ఘంగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఒక చిన్న విషయము. మొన్న 47 కోట్లు రూపాయలు నష్టం వచ్చింది రైల్వేస్‌లో కొత్తగా మనకు ఒక zone ఇచ్చారు, ఇచ్చిన వెంటనే వావిలాల గోపాలకృష్ణయ్య గారు, విశ్వనాధంగారి దయవలన జిల్లాలో 26 తారీఖున ఒక ఉద్యమం బయలుదేరి రేకెత్తించి వేసింది. పిల్లలందరికి, III Standard లో చదువుకునే students కు కూడా మీకు ఉద్యోగ సమస్య వదలిపోతుందని ఆపిపెట్టి వారిని రేకెత్తించడం వల్ల 32 మందిని చంపివేయవలసిన ప్రమాదం కూడా వచ్చింది అయితే ఈ 32 మందిని అన్యాయంగా చంపివేశారా, న్యాయంగా చంపివేశారా, ఎందుకు చంపివేశారు... ...

*Sri Vavilala Gopalakrishnaiah*:—I seriously take objection to this. ఆ meeting లో వారు ఉన్నారా? మేము ఏమి మాట్లాడినామో వారు విన్నారా?

వారేమో ఉక్కు వద్దని ఖచ్చితంగా చెప్పినటువంటి పెద్దమనిషి, మేము ఈవేళ ఉక్కు factory కావాలని చెప్పాము. దానివల్ల employment వస్తుందని చెప్పాము. కాని ప్రజలలో వచ్చినటువంటి ఆ చలనము మీచేతిలోగాని మాచేతిలోగాని లేదు. ప్రభుత్వము ఎప్పుడైతే తెలివితక్కువ పనిచేసిందో, అప్పుడు ఆవేశంతో దేశము ఉగ్రూతలూగుతూ పోయింది. దానిని ఆపడానికి ఎవరిచేత కాలేదు. ఈవేళ చివరకు మీరు అది వద్దనే స్థితికి మేము కావాలనే స్థితికి వచ్చాము.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు: — ఉక్కు factory వద్దని ఎవరూ అనలేదు. తమరు తప్పుగా interpret చేస్తున్నారు. తమరు చాలా దూరము ఆలోచించవలెనని కోరుతున్నాను. అక్కడ అమృతరావుగారు సత్యాగ్రహం చేసిన రోజులలో, విశ్వనాథంగారు అక్కడికి వచ్చినప్పుడు, అయ్యా ముందు మన జిల్లాకు కావలసింది ఉక్కు factory కాదు, గోదావరీ నీరు ప్రవహించడం కావాలి, దాని కోసం ఎందుకు ప్రయత్నించరు అని నేను అడిగితే, అందుకు వారు ఏమిటి అన్నారంటె వివాహం అయితే ఉపనయనం అవదాఅని అన్నారు. వివాహం అయిన తరువాత ఉపనయనం ఎట్లాగండి బాబూ, ఉపనయనం అయిన తరువాత వివాహం కావాలికదా అని వారికి సమాదానం చెప్పితే, దానికి వారేమి మాట్లాడలేదు. అందుచేత, ముందు ఉపనయనము ఆతరువాత వివాహము కావాలి అనేది బ్రాహ్మణికే తెలియకపోతే, ఇక మాలాంటి ప్రజలకు అసలు ఉపనయనమంటే ఏమిటో తెలియని పరిస్థితిలో మేము ఆలోచించవలసిన పరిస్థితి వస్తుంది. ( Sri Vavilala Gopalakrishniah rose to speak) అయ్యా, దయచేసి నా time waste చేయవద్దండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — అనవసరంగా మమ్ములను రంగములోకి తీసుకువచ్చారు. మాపేరు ఎప్పుడైతే చెప్పారో, మేము సమాధానం చెప్పడానికి సంపూర్ణమైన అధికారం వున్నది మాకు, ఒక wrong statement ఇచ్చినప్పుడు, వెంటనే దానిని contradict చేయకపోతే, parliamentary సిద్ధాంతానికి భంగము అవుతుంది, న్యాయానికి నష్టం అవుతుంది.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు: — నేను మనవిచేసేది అన్యాయంకాదండి. వారు బయలుదేరిన మరునాడే, strikes బయలుదేరినాయి, వారి ఉపన్యాసాల వల్లనే strikes బయలుదేరినాయని పిల్లల దగ్గరనుంచి ప్రతివారుకూడా నాతోటి చెప్పడం జరిగిందని నేను మనవిచేస్తున్నాను. అయితే నేను కోరేది, ముందు మనకు ఆహార సమస్య తీరాలి, ఆహార సమస్య తీరిన తరువాత ఉక్కు factory దేశానికి పనికివచ్చేది ఉక్కు factory దానివల్ల దేశంలో అందరికి ఉద్యోగాలు వస్తాయి. ఒక్క మా విశాఖపట్నం జిల్లాకుగాని, మన రాష్ట్రానికిగాని ప్రత్యేకంగా ఉద్యోగాలు వస్తాయి అను కొంటె అన్యాయం. Heavy vessels and plates company start చేస్తుంటే దానికోసం interviews ఢిల్లీలో తీసుకుంటే మన రాష్ట్రంలో ఎంత మందికి ఉద్యోగాలు వస్తాయో ఆలోచించండి. మన రాష్ట్రంలో విశాఖ పట్టణములో, స్టీల్ ప్లాంటు పెట్టినప్పుడు ఇక్కడ చదువుకొన్న వారికి — ఇంజనీర్సుకు గాని, ఇతర విద్యలవారికిగాని, కూలీలకుగాని ముందు ప్రాధాన్యం యిచ్చి ఇతర రాష్ట్రాలవారికి తరువాత ప్రాధాన్యం యివ్వాలి. మనకు అన్నిటికంటె ముందు ఆహారం కావాలి. విశాఖపట్టణములో 2,50,000, 3 లక్షల లోపు, పల్లెటూర్లలో 20 లక్షల జనాభా వున్నారు. అందరికి

సరిపోయే ఆహారం యిస్తున్నారా? అక్కడ 6 మాసాలకంటే ఎక్కువ సరిపోని ఆహారమే పండుతోందని ప్రభుత్వలెక్కలోనే వున్నది. ఇప్పుడు కుంచం రూ. 5 ల వరకు ధర పెరిగింది. మూడు జిల్లాలకు కలిపి ఒకే జోన్ అన్నారు. Restrictions పెట్టడం వల్ల బ్లాక్ మార్కెటీర్స్, ఉద్యోగస్థులు, మిల్లర్సు, వర్తకులు ధరలు హెచ్చించడానికి కారణమని మనవిచేస్తున్నాను. మా జిల్లాకు సరిపోయేందుకు పశ్చిమ గోదావరి జిల్లానుంచి అయినా నెలకు 10 వేల టన్నులు పంపించండి అక్కడ బాధ ఉండదు హెచ్చుధరలు వుండవు. పంపుటకు వీలులేకపోతే ఆ మూడు జిల్లాలు కలిపి ఎటువంటి restrictions లేకుండా చేయవలసినదని ప్రార్థిస్తున్నాను.

తాండవ ప్రాజెక్టు గురించి మనవిచేయాలి. మా రైతులు అక్కడ మునిగి పోతుందనే బాధతో ప్రభుత్వానికి చాలా మెమోరాండాలు దాఖలుచేశారు - అది కట్టడానికి వ్యతిరేకం కాదని, హెచ్చు తగ్గించాలని తరువాత హైకోర్టుకు వెళ్లారు హైకోర్టు తీర్పులేదు కాని ప్రభుత్వాన్ని ముందు సెటిల్‌చేయ మన్నారు. ఇట్లు మునిగిపోయేవారికి కాంపెన్సేషన్ పూర్తిగా యిచ్చిన తరువాత అక్కడ మునిగిపోయే 7,8 గ్రామాల వారిని ఇటు తీసుకువచ్చి ఉచితంగా స్థలములు యిచ్చి బంజరు భూములు, పల్లపుభూములు యిచ్చి, పట్టాలు యిచ్చి, తప్పకుండా ఆ ప్రాజెక్టు జూన్ నాటికి పూర్తిచేయించాలని కోరుతున్నాను. ఇవ్వాళ బడ్జెటులో 60 లక్షలు ఉన్నది. అక్కడ ఒకటే డివిజన్‌క్రింద పనిచేస్తోంది. అవతల అన్నవరం, యివతల కల్యాణప్రాజెక్టు ఉన్నవి. చాలావరకు పని పూర్తి అయినది. హడావిడిగా కోర్టుకు వెళ్లడంచేత పని ఆపుచేయడం చేత యీ ప్రాజెక్టు పూర్తికాలేదు. అది పూర్తి అయితే ఆనీరు విశాఖపట్టణం తరలిస్తామనే భావంతో స్టీల్‌ఫ్యాక్టరీని రికమెండ్ చేశారు. కనుక ఆ ప్రాజెక్టును జూలై నాటికైనా పూర్తిచేయాలి.

మనకు స్టీల్ ఫ్యాక్టరీ ఎందుకు యివ్వలేదని, ఇస్తామని ముందుగా ఆమాట ఎందుకు అనరని అన్నారు. సంజీవరెడ్డిగారు చెప్పారు —నేను ఎక్కడ ఉన్నప్పటికీ, 5వ స్టీల్ ఫ్యాక్టరీ పెట్టడానికి డబ్బువచ్చినప్పుడు విశాఖపట్టణంలోనే పెట్టడానికి కృషిచేస్తాను. అది అక్కడ స్థాపించకపోతే పదవినుంచి తొలగిపోతాము—అని అన్నారు. శ్రీమతి ఇందిరాగాంధిగారుకూడా 5వ స్టీల్‌ఫ్యాక్టరీ వచ్చినప్పుడు తప్పకుండ విశాఖపట్టణములో నెలకొల్పుతామని చెప్పారు.

శ్రీ టి. నాగిరెడ్డి :—అది మీకు చెవిలో చెప్పినట్లున్నది.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—వారు హైదరాబాదు వచ్చినప్పుడు యిక్కడ సెలవిచ్చారు. వారు పేపర్సులో చదివియుండరు. ఇప్పుడు, దేశం మొత్తం మీద నాలుగు ఫ్యాక్టరీలు ఉన్నవి. మన దేశానికి కావలసినది తయారు చేసుకొని, కంట్రోలు తీసివేయబడి యింకా పైకిపంపే స్థితిలో ఇనుం ఉత్పత్తి ఉన్నది. కాని అదివద్దని అనటం లేదు. ముందుమాకు కావలసినది నీరు ఆహారం; తరువాత స్టీల్ ప్లాంట్ అని మనవిచేస్తున్నాను.

పన్నులగురించి చెబుతూ భూమికి పన్నుతీసివేయాలని చెబుతున్నారు. అయితే పన్నులేని భూమి ఫలించదనేది మనకు ఉన్నది. మన పురాణాలలోకూడ పన్నుల గురించి చెప్పబడియున్నది. భరతుని రాజ్యంలో రైతులు పన్నుయివ్వక మోసగించి

బంగారం విలువచేస్తే శ్రీరాముడువచ్చిన తరువాత గుమ్మడికాయంత బంగారం నిలువ చేసినది వసూలు చేసినట్లు తెలుస్తున్నది. ఇప్పుడు గౌరవ సభ్యులు సెలవిచ్చారు— తగిన జీతాలు యివ్వడం లేదని, అప్పులుచేసి దేశాన్ని అమ్ముతున్నారు, పన్నులు కొట్టివేయాలని అంటారు. ఈ మూడు ఎట్లు అన్వయం అవుతుందని అడుగుతున్నాను— మద్రాసులో అన్నాదురై గారుకూడ నిన్న చెప్పారు—భూమిమీద పన్ను తీసివేయడం గురించి దూరం ఆలోచించాలన్నారు. మద్రాసు రాష్ట్రం అనేక విధాల అభివృద్ధి చెందింది. వారి అభివృద్ధి పాలసీలు వేరుగా జరిగాయి వారివలె మనం వెళ్లాలంటే పులినిచూసి నక్క వాత బెట్టుకున్నట్లవుతుంది. మన పరిస్థితులు ఏమిటి, మన రాబడి ఏమిటి, యివన్నీ చూచుకోవాలి. కనుక పన్నులు తీసివేయమని, జీతాలు చాలట లేదని, అప్పులు చేస్తున్నారని చెప్పటంలో యీ మూడింటికి సమన్వయం లేదని అర్థం లేదని వినయ పూర్వకంగా మనవిచేస్తున్నాను. వసూలుచేసిన పాత పన్నునుగురించి చెబుతూ రైతులు పన్నుకట్టేశారని, అటువంటివారు కొందరు భూములు అమ్ముకొని క్రయచీట్లు వ్రాసుకొన్నారు, వారిమాట ఏమిటని అన్నారు—అటువంటప్పుడు లాభం వచ్చినా, నష్టంవచ్చినా కొనుకొన్నవారికేగాని, అమ్మేసినవారికి వెనకటిది రావాలంటే ఎక్కడనుంచి వస్తుంది ? రాదు.

పంచదార ఫ్యాక్టరీలలో యించుమించు చాల ఫ్యాక్టరీలలో మూడు నాలుగు సంవత్సరాలనుంచి నష్టం వస్తోంది. ఎందువలన నష్టమో అనేక రకాల రిపోర్ట్సు వస్తున్నాయి. నేను ఏటికొప్పాక A.C.S. పంచదార ఫ్యాక్టరీ ప్రెసిడెంటుని ఈ సంవత్సరం బెల్లం ధర ఎక్కువైనవి ప్రతి రైతు యీ సంవత్సరం బెల్లం గానుగలు ఎత్తేశారు. టన్నుకు రూ. 100 లు బెల్లం మీద వస్తోంది. అందువలన నీతి మంతులు ఆడలేదుగాని చాలామంది ఆడేస్తున్నారు. ఫ్యాక్టరీకి నష్టం రావడానికి రెండుకారణాలున్నాయి. ఎలెక్ట్రిసిటీ, కూలీలు, ఉద్యోగస్థులు 1 నెల సమ్మె చేయడంలో చాల నష్టం వచ్చింది—కూలీలకు మరీ నష్టం వచ్చింది. ఇవ్వాళ్ళ ఆర్డర్సు యిచ్చి 1 వేయి టన్నులు చెరుకు కొట్టు మంచే పొలం మీదకు వెళ్లిన తరువాత ఆదిపోవలసివచ్చింది. ఫ్యాక్టరీకి వచ్చిన తరువాతకూడా ఆగిపోవలసి వచ్చింది. చాల నష్టం వచ్చింది. తరువాత మొలాసిస్ చాలా తక్కువ ధరకు యిస్తున్నారు. పొలాలకు పశువుల మేత కోసం ఆలిండియావారు యిస్తున్నారంటారు. కాని ఇది దొంగసార వండటానికి ఉపయోగిస్తున్నారు. ఫ్యాక్టరీలో 6¼ రూపాయలకు అమ్ముతుంటే అవతల దొంగసారాకు రూ. 100 లకు పైగా అమ్ముకొంటున్నారు. Foreign export కు కూడ రూ. 100 పైన వచ్చింది. మొలాసిస్ ఫారిన్ ఎక్స్‌పోర్టుకు పూర్తిగా అవకాశం యివ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :—అధ్యక్షా, నేను మన ఆంధ్రప్రదేశ్ ముఖద్వారంలో ఉన్న సత్యవేడు నియోజకవర్గం నుంచి వచ్చాను. సత్యవేడు మొన్న మొన్నటివరకు మద్రాసురాష్ట్రంలో ఉండినది. మద్రాసురాష్ట్రంలో అరవ వాళ్ళ దృష్టిలో నిరసింపబడి అన్ని రంగాలలో ప్రజలు అత్యంత అసంతృప్తి పొంది నటువంటి ప్రాంతం. ఆ అసంతృప్తి కారణంచేత వాళ్ళుచేసిన ఆందోళన ఫలితంగా ఆంధ్రరాష్ట్రంలో మొన్న మొన్ననే చేరింది. అరవలవద్ద అసంతృప్తిపొంది, ఆంధ్ర రాష్ట్రం తల్లివంటిది ఆ తల్లి ఒడిలో చేరినట్లయితే అన్నిరంగాలలో అభివృద్ధి

సాధిస్తాము అనే ఆశతో సత్యవీడు తాలూకా ఈనాడు మన ఆంధ్రరాష్ట్రంలో చేరింది. అది చాల దూరంలో, ఏ కారణం చేతనో ఆంధ్ర ప్రభుత్వం కూడ దాని అభివృద్ధిని ప్రణాళికలో చేర్చకుండా పోవడం చాల ఆశ్చర్యకరంగా ఉన్నది సత్యవీడు తాలుకాలో

[Sri V. Palavelli in the Chair]

100 కి 75 మంది చేనేత కార్మికులు. వాళ్ళకడగండ్లు ప్రగడకోటయ్యగారు చెప్పారు. చేనేత కార్మికవర్గంలో ఉండే కష్టనష్టాలు. నేను వాళ్ళలో ఉండి వాళ్ళ పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించాను. కాబట్టి ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. చేనేత కార్మికవర్గంయొక్క జీవితం చాల విచిత్రంగా ఉంటుంది. ఇంటిలో ఉన్న పసిబిడ్డలు మొదలు, చిట్టచివరకు వణికే ముసలివాడుకూడ ఆ చేనేత వర్గంలో పనిచేయకతప్పదు. ఇందరు పనిచేసినప్పటికీ వాళ్ళు ఒకరోటు భోజనానికి సంపాదించుకోడానికి మాత్రమే అవకాశంఉంటోంది. చిన్న బిడ్డలు నూలు వడుకుతారు. ముసలివాళ్ళు పడుగునేస్తారు. కుటుంబంలో ఉన్న సభ్యులందరికి పని కల్పించగలిగిన పరిశ్రమ చేనేత పరిశ్రమ. ఆ చేనేతవర్గానికి జరుగుతున్నటువంటి అన్యాయం ఏమిటంటే- యితరదేశాలకు పోగలిగిన business పడిపోయింది. ఒక్కొక్క గ్రామంలో ఉన్న వందలాది చేనేత కార్మికులు తినడానికి తిండిలేకుండా వలసవెళ్ళి పోతూ, నానా అగచాట్లుపడి బిచ్చగాళ్ళుగా తయారైపోయినారు. వీరి విషయమై గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావించకపోవడం నిజంగా విచారపడవలసిన విషయం. చిత్తూరుజిల్లాలో దాదాపు కొన్నివేలు విలువచేసే గుడ్డ అమ్ముడుపోకుండా ఉన్నది. దానిని ప్రభుత్వం వెంటనే పరిశీలించి ప్రభుత్వం కొంత security అయినాయిచ్చి తాత్కాలికమైన ధనసహాయము వాళ్ళ కుటుంబాలకు చేయవలెనని నేను మీద్వారా ప్రార్థిస్తున్నాను. ఈనాడు ప్రతిగ్రామంలో ఉన్న చేనేత కార్మికులు తిండికి నానా అవస్థలు పడుతూ వలసపోతూ ఉన్నారు. ఉన్నవాళ్ళు పస్తులుపడి చేతకానటువంటి పైరు కోతలు, మిరపకోతలకు వెళ్ళి చేతులు తెగగొట్టుకొని అనేకరకాలైన వింత వింత జబ్బులుపడి అవస్థపడుతూ ప్రాణాలుకూడ కోల్పోతున్నారు అనే విషయం అందరికీ తెలిసినదే. అందువల్ల ప్రభుత్వం శ్రద్ధతీసుకొని వెంటనే చేనేత కార్మిక ప్రజలు ఉన్న ప్రతిగ్రామంలో అధమపక్షం గంజి కేంద్రాలు అయినా ఏర్పాటుచేసి తాత్కాలిక సదుపాయం చేయవలెనని నేను కోరుతున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా మద్రాసురాష్ట్రంలో ఉండి అక్కడ జరిగిన అన్యాయాలను గుర్తించి ఆంధ్రరాష్ట్రం తల్లిలాంటిదని చేరిన ప్రాంతంలో ఉపాధ్యాయులకుకూడ అన్యాయం జరిగింది. మద్రాసు రాష్ట్రంలో ఉన్నంతవరకు వాళ్ళకు చదువుచెప్పారు. వాళ్ళను విజ్ఞానవంతులను చేశారు. ఆంధ్రరాష్ట్రంలోకి రావడంతోటే మద్రాసు స్టేటు ఉపాధ్యాయులకు జీతాలు పెంచుకున్నది. ఆంధ్రరాష్ట్రంకూడ జతాలు కొంత పెంచినది. కాని సత్యవేడు సమితి, పిచ్చాటూరు సమితిలో ఉన్న ఉపాధ్యాయులకు ఆంధ్రరాష్ట్రం పెంచినజీతాలు అందలేదు. మద్రాసురాష్ట్రం పెంచినజీతాలు అందలేదు, అందకపోగా మధ్యలో ఒకరకమైన పెంపకం జరిగితే అది అన్యాయంఅని అంటూ audit report ద్వారా 20 రూపాయలు token recovery ఈనాడు ప్రతి teacher దగ్గర చేస్తున్నారు. మద్రాసురాష్ట్రంలో ఉన్న గ్రామంలో పనిచేసే ఉపాధ్యాయుడు 140 రూపాయలవరకు తీసుకొని ఆనందిస్తూఉంటే యిటు ఆంధ్రరాష్ట్రంలో సత్యవేడు, పిచ్చాటూరు సమితిలో

ఉపాధ్యాయులు 20 రూపాయలు ప్రభుత్వానికి refund చేసి చాలీచాలని జీతాలతో అవస్థపడుతున్నారు. ఎన్ని మెమోరాండములు, అప్లికేషన్స్ యిచ్చినా, ఎన్ని ఆందోళనలు చేసినా యింతవరకు దానిని గుర్తించలేదు. గవర్నరుగారి ప్రసంగంలో వారికి అవకాశాలు కల్పించే సూచనలు కన్పించడంలేదు. ఇంతవరకు మాట్లాడిన సభ్యులందరు ఆహారపరిస్థితిమీద మాట్లాడినారు. అధికాహారోత్పత్తి లేదని, అధికాహారోత్పత్తి జరిగితేగాని సక్రమంగా పంపిణీ జరగదని ధరలు తగ్గడానికి అవకాశాలులేవని అంటున్నారు. దానికి నేను ఒప్పుకోను. దేశంలో ఆహారంలేదా? ఆహారం పుష్కలంగా ఉన్నది. కంట్రోళ్ళు రద్దుచేసినట్లయితే ధరలు పెంపుదల సమస్య కాదని నేను చెపుతున్నాను. ఈనాడు control rate కిలోబియ్యం 80 నయా పైసలు. Stock లేదంటున్నారు. బ్లాక్‌లో 125 పైసలు, 150 పైసలు యిచ్చినట్లయితే బస్తాలుబస్తాలు బియ్యం కావలసినవాళ్ళకు దొరుకుతున్నాయి, బస్తాలుబస్తాలు ఎగుమతిఅవుతున్నాయి. నిజంగా stock లేకుండా పోయినట్లయితే black market లో ఆ బియ్యం ఎలానుంచి దొరుకుతున్నాయి. అదేరకంగా ఎరువులవిషయం. ఎరువులు కూడ ఈనాడు control rate 30 రూపాయలు బస్తా ఉంటే stock లేదు అంటున్నారు. కాని 70 రూపాయలకు 80 రూపాయలకు బస్తాలకుబస్తాలు యిళ్ళముందు వాలుతూ ఉన్నాయి. అంటే stock ఉన్నది. పంపిణీవిధానం సక్రమంగా లేదు. సరైన administration లేదు అని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఎరువులపంపిణీ విధానంలో అనేకమంది గౌరవసభ్యులు సూచనలుయిచ్చారు. కమిటీలు పెట్టమని కమిటీలద్వారా సరఫరాచేయమని చెప్పారు. కమిటి అనడంతో సమస్యలు బైలుదేరుతున్నాయి. ఒక గ్రామంలోగాని ఒక సమితిలోగాని రాష్ట్రంలోగని కమిటీలు పెట్టడంఅంటే ఈనాడు party feelings వస్తున్నాయి. అధికారపక్షానికి సంబంధించిన వాళ్ళకు ఆ కమిటీలలో చోరవదొరుకుతుంది. దానినిబట్టి ఆ పంచాయితి బోర్డు election ద్వారా, సమితి election ద్వారా, జిల్లాపరిషత్ election ద్వారా General Election ద్వారా ఏర్పడిన వర్గాల గోడలు అలాగేఉండడంబట్టి ఎదురుగా ఉన్న ప్రతిపక్షానికి సరైనన్యాయం చేకూర్చడంలేదు. ఎరువులుగాని, ఆహారంగాని యితరులకు చేకూర్చడానికి అటువంటి కమిటీలు అడ్డుఅని నేను చెపుతున్నాను. స్వేచ్ఛావ్యాపారం జరిగితేగాని ఆహారంగాని ఎరువులుగాని సామాన్యప్రజలకు అందుబాటుగా ఉండదని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. సత్యవీడు తాలూకా నైసర్గికస్వరూపాన్ని అనుసరించి వ్యవసాయాత్మకంగా బాగుపడే అవకాశాలులేవు. అది కొండవాలు ప్రాంతం. అక్కడ ఎన్ని ప్రాజెక్టులుకట్టినా, natural గా చెరువులో ఉండే నీళ్ళుకూడ రెండుమాసాలకంటె ఎక్కువఉండవు. అందువల్ల అలాంటి ప్రాంతాలను రాష్ట్రవ్యాపితంగా గుర్తించి ఎక్కడెక్కడ వ్యవసాయాత్మకంగా అవకాశాలులేవో గుర్తించి అక్కడ పరిశ్రమలను వృద్ధిచేసి అక్కడఉన్న ప్రజలకు జీవనభృతిని కల్పించమని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. సత్యవీడుతాలూకా మద్రాసునుండి ఆంధ్రరాష్ట్రానికి వచ్చేటటువంటి ముఖద్వారం, కొన్ని వేలమంది ఆంధ్రరాష్ట్రానికి, అత్యంతవరుంబడి సంపాదించే తిరుపతి యాత్రాస్థలానికి వచ్చేమార్గం. ఆ ప్రాంతంలో రోడ్ల దుస్థితి, ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రి పుంగవులకు కూడ తెలిసేవుంటుంది. అక్కడ ఉరవడిగా ప్రవహించే చిన్న కాలవేరులు ఉన్నాయి. వాటికి వంతెనలులేవు. ఏ చిన్నపాటి

వర్షంవచ్చినా అవి ఉరవడిగా ప్రవహిస్తూఉంటాయి. ఈ మధ్యనే యిద్దరు మద్రాసు ప్రాంతంనుంచి వస్తున్న ఆడవాళ్లు slip అయిపోయి నీళ్ళల్లో కొట్టుకుపోయి చచ్చిపోయిన పరిస్థితిఉన్నది. అటువంటివి ముఖ్యంగా గుర్తించాల్సి ఉన్నది. వరదాయిపాలెంనుంచి వచ్చే పాములకాలవ అనేనదికి ఆనకట్ట కట్టడం విషయం పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రిగారు గుర్తించాలని మీద్వారాఅర్థిస్తున్నాను. ఈనాడు అన్ని పార్టీలవారికి పరిపాలనా సౌలభ్యాన్ని కల్పించడంలో మనభారతదేశప్రజలు ధన్యతవహించారు. ఈనాడు గౌరవసభ్యులందరు, కాంగ్రెసుపార్టీ ప్రభుత్వంలోకి వచ్చినదని అనేక రకాలుగా అభినందించుకున్నారు. ఆ అభినందనలు అలాఉంచి పార్టీదృష్టి ఎలాఉన్నా ఆంధ్రరాష్ట్ర పరిపాలన అన్ని రాష్ట్రాల కంటె ఆదర్శంగా ఉన్నదని పేరుతెచ్చుకోవాలని, పార్టీ విభిన్నం అయినప్పటికి. రాష్ట్ర శాసన సభ్యుడిగా నేను కూడ కోరుతున్నాను. Supreme Court నిర్ణయానుసారంగా, మొట్టమొదట మన ప్రభుత్వం యిస్తున్న హామిని గుర్తించి 10 రూపాయలలోపు శిస్తు రద్దు చేస్తామని యింతకు పూర్వం ప్రజలలో కలిగించిన ఆశలు తప్పకుండా నెరవేరుతాయి అని ప్రజలు ఆశిస్తున్నారు. చట్టాలు ఎలాఉన్నా మనవెనకాల ప్రజలు ఉన్నారు అనే విషయాన్ని గుర్తించి ప్రజా సౌకర్యం కోసం శిస్తులను రద్దు చేయవలసిందిగా నేను ప్రార్థిస్తున్నాను. అధ్యక్షా, యిక యన్. జి. ఒ. ల విషయం వున్నది. మన ప్రభుత్వానికి, మన రాష్ట్రానికి తమ పరిపాలనా సామర్థ్యంవలన మంచి పేరు తీసుకువచ్చేవారు యన్. జి. ఒ. లు అది వారి చేతుల్లో వుంది. వారికి చాలినంత జీతభత్యాలు యివ్వడం యితర సౌకర్యాలు కల్పించడం చాలా అవసరమని మనవి జేస్తున్నాను. తరువాత సూపర్ బజార్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అయిదు పది పర్సెంటు వరకు లాభదాయకంగా వున్నదన్నారు. కొంత లాభదాయకం కావచ్చు. అయితే ఇది కొంత నష్టదాయకం కూడానని చెబుతున్నాను. సూపర్ బజారులో వస్తువులు తక్కువ ధరకు కొనుక్కువెళ్లి బయట బ్లాకుమార్కెటులో ఎక్కువ ధరకు అమ్మడానికి అవకాశమున్నది. అందువలన ప్రతి వస్తువుపైనా సూపర్ బజార్ యొక్క ముద్ర వేయవలసి వున్నదని నేను సలహా యిస్తున్నాను.

శ్రీ టి. పాపారావు (నగరికటకం) :—అధ్యక్షా, గౌరవసభ్యులు చలపతిరావు గారు గవర్నరుగారి ప్రసంగమును అభినందిస్తూ ప్రవేశపెట్టిన తీర్మానమును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ యీ సందర్భములో కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకురావలయునని అనుకుంటున్నాను. గవర్నరుగారు తమ ప్రసంగంలో వంశధార యొక్క ప్రసక్తి పూర్తిగా లేకుండా చేశారు. తుంగభద్ర హైలెవెల్ చానెల్ వుంది. నాగార్జునసాగర్ వుంది, పోచంపాడు వుంది, సీలేరు, ఎగువ సీలేరు వుంది. కాని, నూరు సంవత్సరాలనుండి అక్కడ ప్రజలు ఆందోళన పడుతున్నటువంటి, తాత్రతయపడుయిన్నటువంటి వంశధార ప్రాజెక్టుకు సంబంధించిమాత్రం ఒక్క మాట కూడా యిందులో లేనందుకు మ విచారిస్తున్నాను. ప్రస్తుత కరువు పరిస్థితులలో ఏడు తాలుకాలలోనివే రైతాంగమునకు ఎంతో ఉపయోగపడేటటువంటిది వంశధార. రెండవ ప్రణాళికలో అప్పుడే చేస్తాం అన్నారు, తరువాత, మూడవ ప్రణాళికలో చేస్తున్నామన్నారు. ఒకప్పుడు అది శాంక్షన్ అయిపోయిందని, ఒరిస్సా గవర్నమెంటుతో ఎగ్రిమెంటు

అయిపోయిందని. పండిట్జీ వచ్చి ఫౌండేషన్ స్టోన్ వేస్తారని అనుకున్నటువంటిది యిది. మళ్లీ యీనాడు ఏదో అడ్డువచ్చి వెనక్కు వెళ్లి పోతున్నది. ఒకప్పుడు పోచంపాడు కావాలా, వంశధార కావాలా అని సెంట్రల్ గవర్నమెంటు మన ప్రభుత్వాన్ని కోరుకోమన్నప్పుడు అప్పటికి పోచంపాడు కావాలనడం వలన అప్పుడు వంశధార వెనుకబడినది. ఇప్పటికి దాని అతీగతీ చూడడం మాత్రం జరగడం లేదు. అక్కడి ప్రజలు చాలా బాధలుపడుతున్నారు. ఎంత సహనం ప్రదర్శించాలో అంత సహనాన్ని వారు ప్రదర్శిస్తున్నారు. ఇంకా యీ విషయంలో ప్రభుత్వం తాత్సారం వహిస్తే 20 లక్షల ప్రజలూ అగ్నిపర్వతం బ్రద్దలైనట్లు బ్రద్దలవుతారని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను.

గవర్నరుగారు తమ ప్రసంగంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినవంటే అందుకు మా జిల్లా స్వతంత్ర పార్టీ అధ్యక్షులు సిమ్మా జగన్నాధంగారు ఏదో పెద్ద ఆందోళనతో కాంగ్రెసువారు అక్కడ దౌర్జన్యాలు చేసినట్లుగా, లచ్చన్నగారి భార్యను కొట్టినట్లుగా చెబుతున్నారు. దాని తొలినాడు లచ్చన్నగారి మనుషులు దారువలో సురంగి రాజాగారిని, ఫిరంగి రాజాగారిని, ఇచ్ఛాపురంలోని కొంతమందిని రాళ్లతోను బరిసెలతోను వెళ్లి కొట్టిన సంగతి వారెందుకు మెన్షన్ చేయలేదో నాకు తెలియడంలేదు. అందుకు విచారిస్తున్నాను. తరువాత పోలీసు జులుం, ప్రభుత్వ జులుం అని చెప్పారు, స్వయంగా సోంపేట సర్కిల్ యినస్పెక్టర్‌గారు ఒక వాన్ తీసుకుని, పదిమంది, ఇరవైమంది పోలీసులను వెంటబెట్టుకొని ఎలక్షన్ కాంపెయిన్ రాత్రింబగళ్లు ఎంత ప్రశాంతంగా నడిపించారో సిమ్మా జగన్నాధంగారు చెప్పలేదు. శ్రీకాకుళం జిల్లాలో ఏవైనా దౌర్జన్యాలు జరిగితే అవి స్వతంత్రపార్టీవారివేగాని, కాంగ్రెసు పార్టీవారు చేసినవికావని, కాంగ్రెసు పార్టీవారు ఎంత సహనం చూపించాలో అంత సహనం చూపించారని, శాంతిభద్రతలు కాపాడడానికి ఎంతో సహకరించారని నేను మరోకసారి మనవిజేస్తున్నాను.

రైతులు తాము పండించిన పంటకు అధిక ధరలు లభించడం లేదని చాలామంది గౌరవసభ్యులు విమర్శించారు. అందుకు ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడంలేదని వారు సెలవిచ్చారు. ఒక విధంగా అది నిజమే. ఈనాడు యీ విషయంలో మన ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి బాగుండలేదు. ప్రగడ కోటయ్యగారు చెప్పినట్లుగా ఏ హైదరాబాదులోనో, కాకినాడలోనో, గుంటూరులోనో యిటువంటి ప్రదేశాలలో అక్కడక్కడ రేషన్ పెట్టి తక్కువప్రాంతాల, డ్రాట్ పరిస్థితులు వున్న ప్రాంతాలలోని ప్రజలకు ఏవిధంగా తిండిగింజలు సరఫరా చేస్తున్నారని నేను అడుగుతున్నాను. పంటలు పోయినవి. శ్రీకాకుళం జిల్లాలో మూడవవంతు మాత్రమే పండినది. పల్లెటూళ్లలో కూడా రేషన్‌పెట్టి, అక్కడి ప్రజలకు కూడా ధాన్యం అందుబాటులో వుండేట్లుచేస్తే, రైతుకు గిట్టుబాటైన ధరను ఏర్పాటు చేసినట్లయితే, రైతుకు అవసరమైన సౌకర్యాలను కలుగజేసినట్లయితే రైతు ఎటువంటి త్యాగాలను చేయడానికైనా వెనుదీయడని నేను హామీ యిస్తున్నాను' ఏ పరిస్థితులలోను రైతు ప్రొక్యూర్‌మెంటుకు సంబంధించిగాని, యితర విషయాలలోగాని త్యాగాలు చేయడానికి వెనుకంజ వేయడు. ఎటువంటి పరిస్థితులలోనూ యీ విషయాలకు సంబంధించి ఎప్పుడూ రైతు ముందువుంటాడని నేను మనవిజేస్తున్నాను. కాని, రైతుకు సంబంధించిన సౌకర్యాలు మాత్రం లేవు.

ఫెర్టిలైజర్స్ లేవు. నీటి సదుపాయం లేదు వంశధార వచ్చినట్లయితే శ్రీకాకుళం జిల్లాలోని ఏడు తాలూకాలకు నీటి సరఫరా అవిచ్ఛిన్నంగా జరుగుతుంది. అప్పుడు ఒక్క శ్రీకాకుళం జిల్లా మొత్తం ఆంధ్రదేశంలోని కొరతప్రాంతాలన్నింటికి ఆహారం సరఫరాచేయగల పరిస్థితులలో వుంటుందని మనవిజేస్తున్నాను. ఇంక, ఇదివరకువలె శ్రీకాకుళం, విశాఖపట్నం, యీస్టుగోదావరి ఒక జోన్‌గా ఫ్రీమూవ్‌మెంటు వున్నట్లయితే ధరలు కూడా తగ్గుతాయి. చెక్‌పోస్టులవద్ద బస్తాకు ఒక రూపాయి చొప్పున యిచ్చుకుంటూ వాడు పోతూ వుంటే ఇచ్ఛాపురం వచ్చేసరికి, బొబ్బిలి వచ్చేప్పటికి పది రూపాయిలకు పైగా ధర పెరిగిపోతుంది. విశాఖపట్నం వచ్చేప్పటికి 20, 30 రూపాయలు పెరిగిపోతుంది. ఇదిలేకుండా చేయాలంటే ఫ్రీమూవ్‌మెంటుకు అవకాశం కలుగజేస్తే ధరలు తగ్గుతాయి. ఆహారం సక్రమంగా కూడా సప్లయ్ అవుతుంది.

ప్రభుత్వం సభ్యులు ఏదో చెబుతున్నారనే విధంగా తీసుకోకుండా పట్టుదలతో నిర్ణయంచేసి మొత్తం రేషనింగు—పల్లె గ్రామాలకుకూడ పెట్టి, రైతాంగం అందరి నుంచి ప్రొక్యూర్ చేయడం గాని లేకపోతే పూర్తిగా లెవీ రద్దుచేసి ఫ్రీగా వదలడం గాని చేయాలి. ఫ్రీ ట్రేడ్ అయితే ధరలు అదుపులోకి వస్తాయి, సప్లయి జరుగుతుంది. బడ్జటు బావులకు బడ్జటులో ఎక్కువ డబ్బు కేటాయించారు. అది శుభ సూచకము. గొట్టపు బావులు వర్షాలు లేనప్పుడు కూడ ఉపయోగిస్తాయి. ఈమధ్య కరెంటు ఆగిపోవడం వర్షాలు లేకపోవడం వల్లనని అందరికి తెలిసింది. భూమిలో వున్న నీటిని తీయడానికి ప్రయత్నించినట్లయితే వర్షాలు వున్నా లేకపోయినా కూడ కరువురాదని మనవి చేస్తున్నాను. టెక్నికల్‌గా ఆలోచించి గొట్టపు బావుల స్కీము అధికంగా విస్తరింపజేసి ఇరిగేషను సౌకర్యాలు పెంచవలసిందని మనవిచేస్తున్నాను. నా ప్రాంతములో వంశధార ఓపెన్ ఛానల్ హెడ్ ఒకటిన్నర మైలు పొడవు—మోదుగ వలస దగ్గర ఛానెల్ మారిస్తే ఇంచుమించు 23 వేల ఎకరాలకు నీరు సప్లయి చేసే అవకాశం వుంటుంది. ప్రభుత్వం వెంటనే డిపార్టుమెంటుకు ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి యిన్వెస్టిగేషను చేయించాలని మనవి చేస్తున్నాను. అధిక దస్తుల గురించి కొంతమంది చెప్పారు, రైతులు మోయలేని దస్తులు వుండడం వాస్తవమే కాని ఇప్పుడే పెద్దలు చెప్పినట్లు పురాణకాలంలో, వేదకాలంలో ఎప్పుడుకూడ శిస్తులేకుండా లేదు, ఎల్లప్పుడూ శిస్తులు వున్నాయని గౌరవ సభ్యులు సూర్యనారాయణరాజుగారు చెప్పినదాంట్లో సత్యం వుంది. కాని, అది ఎంతవరకు అనేది ఆలోచించాలి. ఎక్కువభారం వుంటె రైతులు మోయలేరని మనవి చేస్తున్నాను. సర్ఛార్జి పెంచిగాని, సెస్సులు పెంచిగాని— ఓవర్ డ్రాఫ్టును సర్దుబాటు చేసుకోడానికి, సుప్రీం కోర్టు నిర్ణయంవల్ల వచ్చిన పరిస్థితిని బట్టి ఆర్థిక స్థితిని అదుపులో పెట్టుకోడానికి ప్రయత్నం చేయాలి. మా జిల్లాలోవున్న 24 సమితులలో 20 సమితులలో వర్క్స్ శాంక్షను చేయించుకొని, బి. డి. ఓ. ప్రెశిడెంట్లు మాల్ ప్రాక్టిసెస్ వల్ల చెక్ మెజర్‌మెంటు చేయించి డబ్బు తీసుకోవడం జరిగింది. ఈనాడు సమితులను తగ్గించినట్లయితే డబ్బు కలిసివస్తుందని మనవి చేస్తున్నాను. ప్రొహిబిషను—త్రాగుడును అదుపులో పెట్టేది లేదు. అది ఒక కాటేజి ఇండస్ట్రీవలె వుంది. ప్రొహిబిషను ఎత్తేసినట్లయితే కొన్ని కోట్ల రూపాయలు కలసివస్తాయి. సమితులలో—మైన్స్ గురించి, మొలాసెస్ గురించి — అధికంగా పెంచినట్లయితే పొదుపు చేసుకొని, డబ్బు సంపాదించుకోడానికి వీలుంటుంది. దానివల్ల, యీ లోటు

బడ్జెటు పూరించుకోడానికి ఆవకాశముంటుంది. ప్రభుత్వం వెంటనే యివన్నీ ఆలో చించి సరైన పద్ధతిలో నడిపిస్తారని ఆశిస్తూ, యీ అవకాశమిచ్చినందుకు మీకు అభి నందనలు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, నాలుగవ ఆంధ్ర ప్రదేశ శాసన సభ సమావేశం కావడం — ప్రజానీకం తమకు నచ్చిన సభ్యులను ఎన్నుకోవడం జరిగి మనమంతా యిక్కడ సమావేశం కావడం జరుగుతోంది. ఈ ఎన్నికలలో వచ్చిన శాసన సభ్యులందరికీ నా అభినందనలు. స్పీకరుగా తమరు అన్‌కంటెస్టెడ్‌గా ఎన్నిక కావడం ఇదివరకు జరిగిన గౌరవం — ఇకముందు జరుగబోయే గౌరవానికి చిహ్నంగా వుంటుందని విశ్వసిస్తున్నాను. కాని ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయనేది మాత్రం చాల అన్యాయం. ప్రశాంతంగా జరగలేదు. ఎవరికివారు గెలుస్తామనే ధైర్యం వుంటడంవల్ల యీ మాత్రం జరిగింది కాని లేకపోతే ఎన్ని హత్యలు జరిగేవో — జనం చచ్చిపోయే పరిస్థితి వచ్చేది. కులతత్వం యీ ఎన్నికలలో విజృంభించినంతగా మరెన్నడూ విజృం భించలేదని చెబుతున్నాను. నేను 22వ సంవత్సరం నుంచీ అనేక ఎన్నికలలో పాల్గొ న్నాను — కాంగ్రెసు తరపున కాండిడేట్లు వున్నారు. ఎన్నో రంగాలలో యుద్ధం జరిగింది కాని యీనాడు కులతత్వం బాగా విజృంభించింది. కులతత్వాన్ని ప్రతిఘటించిన బండారుపల్లి తిరుపతయ్యను వారి వాకిట్లో పట్టపగలు కాంగ్రెసువారు హత్య చేయడం జరిగింది అంటే — ఆ రోజు ఇండియాలో గాంధిగారు మత తత్వానికి ఎట్లా ఆహూతి అయినారో తిరుపతయ్యగారు యిక్కడ కమ్మ — వారు కమ్మవారు — కమ్మ కుల తత్వా నికి ఆహూతి అయిపోయారు. ఆయనకు నేను జోహారులర్పించకపోతే నేను శాసన సభ్యుడిగా యిక్కడ శాసనసభ్యుడిగా నిలబడడానికి కూడ అర్హతే లేదు.

Sri K. Prabhakara Rao (Bapatla) :— I think it is sub judice. He ought not to have made such observation. The matter is under investigation and any statement made by hon. Member casting aspersions on a party or anybody may lead to prejudice the minds of the Judiciary or the Investigating officers.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— వారి మనసులో ప్రెజుడీస్ అయునదేమో గాని నేను ఏమీ ప్రిజుడిస్ కాదని నా మనవి. కాంగ్రెసు అనేటప్పటికి వారికి తగి లిందేమో, వారు అందులో భాగస్వాములయితే బాధ పడతారు లేకపోతే బాధపడరు. పరిశోధనలో వున్నప్పుడు సబ్ జుడిస్ కాదు, కోర్టుకు వెడితే అప్పుడు సబ్ జుడిస్ అవుతుంది, ఆమాదిరిగా రూలింగ్స్ కూడ వున్నాయి. దానిమీద యిప్పుడు కాంగ్రెసువారు చేసేదేముంది న్యాయంకాదు. నేను ఆ సబ్జక్టు వదిలేస్తాను. ఎన్నికలు అనంతరం దాదాపు సగం రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు రావడం — యీనాడు ప్రజాస్వామికంలో వున్న ఓటర్లు తమశక్తిని ప్రదర్శించారని మరచిపోవదు. కాంగ్రెసు తప్పితే దేశాన్ని రక్షించేవారెవ్వరూ దేశంలో లేరనే అభిప్రాయం ఉండేది. దానికి ప్రజలు ఈవేళ జవాబు చెప్పారు. ఫెడరల్ స్ట్రక్చరుమీద కాన్‌స్టిట్యూషను తయారైనదానికి టెస్టుగా వచ్చినప్పుడు — కేరళలోను, బెంగాల్లోను వస్తే దానిని ప్రోత్సహించేయగలిగారుగాని ఈనాడు ప్రజలు తమశక్తిని ప్రదర్శించినతరువాత కాదనలేని స్థితిలో వున్నారు. ప్రజలు తమ ఎక్స్‌ప్రెషన్స్‌తో కాన్‌స్టిట్యూషనుయొక్క బేసిక్ ప్రిన్సిపుల్సును — ఫెడరేషను అమలు చేస్తున్నారని చెప్తున్నాను. దీనిని స్వాగతిస్తూ

కాధనదలచుకుంటే ప్రభుత్వం దెబ్బతింటుందని మనవిచేస్తున్నాను. అంతేకాదు, మన దేశంలో ప్రజాస్వామికం సమ్మెఅవుతుంది. కేరళలోను, ఒరిస్సాలోను ప్రజాస్వామిక ములను వమ్ముచేసి తమ పెత్తనం సాగించడానికి ప్రయత్నం చేశారు. ఈనాడు అది సాగదని ప్రజానీకం చెబుతున్నందుకు భారతప్రజలందరినీ నేను అభినందిస్తున్నాను. భారతదేశంలోని శాసన సభలలో రాష్ట్రములకు అధికారాలు కావాలని తీర్మానం చేసిన వాటిలో మన శాసన సభ ఒకటి. మన శాసనసభే సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కావాలని అడిగాము. అప్పుడు యితర స్టేట్సు అడగలేదు. కాని యీవేళ యితర స్టేట్సు తప్పకుండా అడుగుతాయి. మనం కూడ అడగాలి. ఈనాడు డిసెంట్రలైజేషన్ ఆఫ్ డెమొక్రసీలో ఇది నాంది కావాలని మనవిచేస్తున్నాను. కేంద్రం గట్టిదిగా ఉండాలనే పేరుతో ఇంత కాలంనుంచి భాషా సమస్యను అటూ యిటూ నెట్టారు. ఇకముందు అది సాధ్యంకాదు. అధికార భాష కావాలని శాసనం చేశాము. అది ఇంతవరకు అమలు జరపలేదు. యీ శాసన సభ తమ అధికారాన్ని ఎస్సర్ట్ చేసుకొని అధికారభాషా శాసనం అమలుచేసి, తెలుగుభాషను ఆంధ్రజాతిని ఉన్నతస్థితికి తీసుకువెళ్ళడానికి ప్రయత్నంచేయాలని ప్రప్రథమంగా మనవి చేస్తున్నాను. ఉక్కు ఫ్యాక్టరీగురించి చెప్పారు. శాసనసభలో క్రిందటి శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవంగా కోరాము అన్నారు. కేంద్రప్రభుత్వం నాటకం ఆడింది. ఆ నాటకం ఫలితంగా ప్రజలలో ఆవేశం హెచ్చు అయి పెడదారిన పట్టి బాధ్యత ప్రభుత్వంతీసుకుంది — దానివల్ల 88 మంది ఆహుతి అయిపోయారు. దాని ప్రభావం కాంగ్రెసువారు ఓడిపోవడానికి ఒక్క విశాఖపట్టణం లోనే సహాయపడిందని మనకుతెలుసు. అప్పుడూ ఇప్పుడూ ఒక్కరే ముఖ్యమంత్రిగా వున్నారు కనుక ఉక్కు ఫ్యాక్టరీ ఎప్పుడు వస్తుందనే సమస్య అట్లా వుంచి ఏర్పడి నప్పుడు విశాఖపట్టణంలోనే తప్పకుండా ఏర్పడుతుందని పట్టుదలతో ప్రభుత్వం పని చేయాలి. గవర్నరుగారి ఉపన్యాసంలో దానిని అట్లా అట్లా వదిలేశారు. ఉక్కు ఫ్యాక్టరీమాట చెప్పారు కాని విశాఖపట్టణంమాట చెప్పలేదు. విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీని పెడతారా లేదా అనేది ఖచ్చితంగా తేల్చవలసిన అవసరం ఉంది. అందుకు మనమందరం ప్రయత్నంచేయాలి. అందులో ఆహుతి అయినవారికి సానుభూతిగా మేము రాజీనామాలు ఇచ్చాము కనుక జోహార్లు సమర్పించే అవకాశం లేకపోయింది. వారికి జోహార్లు అర్పిస్తున్నాను. రాష్ట్ర రాజకీయాలలో ఆలోచిస్తే ఆహార సమస్య, ధరలు, అలజడి తీరని ఈ మూడు ప్రతిబింబిస్తున్నట్లున్నది. ఆహారం విషయమై ఒకసారి జోన్ అన్నాము. తరువాత procurement అన్నారు. ఒకదానికి మరొకదానికి సంబంధం లేకుండా ఉంది. Procurement చేయవలసిన పెద్దరైతులువున్న శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వంపై వత్తిడివస్తే procurement మానుకున్నారు. ధాన్యం లేకపోతే, తక్కినచోట్ల వసూలు చేయాలి అన్నారు. ఇతర రాష్ట్రాలకు పంపడానికి procurement చేస్తున్నారని అనుకుంటున్నాము. ఇప్పుడు ఫెడరల్ రాజ్యాంగం ఉనికి బయటకు వచ్చింది. ఇతర రాష్ట్రాల సమస్యలు తీవ్రంగా వస్తున్నాయి. కేరళ విషయం వచ్చింది. మద్రాసు స్వయంసమృద్ధంగా ఉన్నాము కనుక సీలింగ్ చేస్తున్నాము అన్నారు. మనంకూడా ఎందుకు సీలింగ్ చేయకూడదు? పంపకంలోని చిక్కులను చూడడానికి controls abeyance లో ఎందుకు పెట్టకూడదు? దీనిని ఆలోచించాలని కోరుతున్నాము. సంపిణీ సమస్య ఉత్పత్తికంటెకూడా ప్రధానమైనది; గవర్నరుగారి

ప్రసంగంలోకూడా ఉత్పత్తికంటె పంపిణీ ప్రధానమని అన్నారు. ఉత్పత్తి సమస్య కంటె పంపిణీలో జరిగిన అవకతవకలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం ఒక నిర్ణయం లేకుండా రకరకాలుగా ఉంటున్నవి. గ్రామాలకు పోతే ధాన్యం యెవరికి దొరకడం లేదు దొరికినా ఏ ధరకు దొరుకుతోంది. 76 పైసలు అని ఉపన్యాసములు చెప్పవచ్చును. బొంబాయిలో 220 పైసలు ఉంటున్నది. మరొకచోట 180 పైసలు ఉన్నదని చెప్పవచ్చును. మనరాష్ట్రం స్వయంసమృద్ధంగా ఉన్నది అన్నపుడు ఆహార ధాన్యాలకు ఇంత ధర ఎందుకు పెంచుతున్నారు? దీనికి కారణం maldistribution agency అంటున్నారు, సూపర్ బజారు అని అంటున్నారు. అది సూపర్ కాదు, బజారూ కాదు. చూడడానికి సరిపోతుంది. అక్కడఉండే ఉద్యోగులు నాకు తెలుసు. కోఆపరేటివ్ స్టోర్సు ఎత్తివేస్తే అక్కడ ఉండే ఉద్యోగులను rehabilitate చేసారు. ప్రతివాడు లంచం ఎట్లా సంపాదించాలో, ధరలు ఎట్లా పెంచాలో, తప్పుడు లెక్కలు ఎట్లా వ్రాయాలో బాగా తెలుసుకున్నారు. ఎక్కువ ధరకు అవతలివాడిదగ్గర లాబీచీ పడి కొనేది, ఎవడూ అడగడానికి వీల్లేదు. ఆ ధర తీసుకునేది. ఇదికాదు సూపర్ బజారు చేయవలసింది. మీకు ఎంతవరకు తక్కువ ధరకు రాగలుగుతుందో అది తీసుకువచ్చి ఇస్తేనే ప్రజానీకానికి అందించినట్లు అవుతుంది. కాని, హడావుడి అయి నంతమాత్రంచేత ప్రజలు సంతృప్తిపడతారా అంటే జనం చూచిపోవడానికి show క్రింద మాత్రం ఉంటుంది. దానివల్ల ఆర్థిక పరిష్కారం అవుతుంది అనుకునేందుకు లేదు. దానికయి పంపిణీ విధానంలో ఏ మార్పు రావాలో ఆలోచించండి. చాలా అధ్వాన్న మైన స్థితిలోఉన్నది. ఏదో advisory committee ఉండేది. దానిని ఎత్తివేసారు. ఆరునెలలే ఉన్నది. దాని ప్రాణమే ఆరునెలలున్నది. రెండునెలలు extend చేయాలి అన్నారు. అంతలో అయిపోయింది. అవి పోయాయి. ప్రజలను సంస్థలను వివిధ రాజకీయపార్టీలను సమన్వయించుకుని చేసే పరిస్థితిలో ఉండాలి. ఎక్కడైనా ధరలు పెరిగితే, వాలంటీర్లు అక్కడ ఏర్పడితే, వారిని వెళ్ళగొడుతున్నారు. బ్లాక్ మార్కెట్ యెక్కువ అవుతోంది, లూట్ చేసేవారికి అవకాశం వస్తోంది. వాలంటీర్లను ప్రోగుచేసి అందరూ కలిసి ఏ విధంగా చేయాలనేది ఆలోచించాలి. New orientation తీసుకురావాలి. వివిధ రాష్ట్రాలలో నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. All India policy గా food ఉంటుందా, లేక state policy గా food ఉంటుందా అనేది ఉన్నది. State policy గా food ఉండడం ఆనేది సాధ్యంకాదని తెలుసు. All India pool గా తీసుకుని రాష్ట్రాలు తమ ప్రాంతాలకు అన్వయించు కుని ఎక్కడ అదనంగా కావాలో అక్కడకు all India pool నుంచి పంపితే, ఇక్కడనుంచి పంపడం, మరల మరొకచోట నుంచి తెప్పించుకోవడం వంటి అవక తవకలు పోతాయి. Transport లో కాని మిగతా చిక్కులు కాని తగ్గిపోతాయి. మనం rice మరొకచోటకు పంపుతాము. గోధుమలు తెప్పించుకుంటాము మరొక చోటనుంచి, జొన్నలు తెప్పించుకుంటాము ఏపీచేరవు. Transport లో ఉంటాయి. స్వయంసమృద్ధంగా కావలసినంత ఇస్తే సరిపోతుంది, దానిని ఆలోచించాలని కోరు తున్నాను. ప్లానింగ్ గురించి ఆలోచిస్తున్నాము, నేను ప్లానింగ్‌కు వ్యతిరేకం కాదు, అమలు జరిపిన విధానం చూస్తే మాత్రం implementation ఏమి జరుగుతున్నదో తెలియకుండా expenditure orientation మీద ప్లానింగ్ ఉంటోంది, ఇన్ని కోట్ల రూపాయిలు ఖర్చు చేసామని తప్ప ఎంత return ఉంది ఆనేది ఇంతవరకు ఆలో

చించలేదు. సుబ్రహ్మణ్యం గారు Food Minister గా ఉండగా నాలుగవ ప్రణాళిక డిస్కషన్ వచ్చినపుడు ఆయనతో చెబితే నిజమే, ఇంతవరకు expenditure target ఉన్నదే కాని production target లేకుండా ఉంది. దానిని అర్థం చేసుకుని చూస్తామన్నారు. Expenditure target కాదు చూడవలసింది. చాలా అధికాముని అనుకుంటున్నాము. ప్లానింగ్‌లో ఇంత ఇబ్బంది ఎందుకు వచ్చింది? మనం ప్లానింగ్‌లో పెట్టిన డబ్బు reploughing కు వచ్చేసరికి వ్యక్తుల జేబులలోనికి పోయింది. పాలసీ తప్పులు అట్లా ఉన్నాయి అనుకోండి. మనం ఏమి expenditure చేసినా, అనుకున్నట్లుగా మొదట ప్రొడక్షన్ రాలేదు. అంతా unproductive expenditure చేశాము. Productive expenditure ఎక్కడైనా చేసినా ఆ ఆదాయం గవర్నమెంటువద్ద నుండి చేతులు మారుతుగా ఉన్నవారు కాజేస్తే అంతా deficit financing అవుతుంది; ఆ జేబులకు మాత్రం surplus financing అవుతుంది. దానిని serious గా ఆలోచించాలి. ప్లానింగ్ వచ్చిన తరువాత middle class section అని క్రొత్తగా వచ్చింది, exploiting section. Middle class లోని ఇబ్బందులు అట్లా ఉండగా, ప్రభుత్వ ఆమయాయులుగా ఉండేవారికి కావలసిన స్వార్థానికి ఉపయోగపడుతున్ని బాగా డబ్బు సంపాదించుకుని వారు బ్రతుకుతున్నారు. మహాలనోబిస్ కమిటీ, మొనాపలీస్ కమిటీ ఇదే చెప్పాయి. దానిని కంట్రోలు చేసి reploughing లో వచ్చే ఆదాయం మరల ప్లానింగ్‌లో పెట్టకపోతే ప్లానింగ్ డబ్బు అంతా దుర్వినియోగము అయిపోతుంది. భవనాలు కట్టేటపుడు ఇష్టం వచ్చినట్లు కట్టాము. దానికి ఎక్కడా ఆడిట్ లేదు. లెక్కలు సరిగా ఉన్నాయా లేదా అనే ఆడిట్ తప్ప expenditure సరిగా చేసారా లేదా అనేది లేదు. పి. డబ్ల్యు. శాఖ ఉంది. కోస్లా కమిటీ వేశారు. వారు చెప్పారు బాగాలేదని. నెహ్రూగారు Institute of Public Administration లో మాట్లాడుతూ expenditure లో 10% అనవసరంగా బిల్డింగ్‌లపై పెట్టామని అన్నారు. ఆ రోజునే మరొక ఉపన్యాసంలో 30% అనవసరంగా పోయిందని అన్నారు. ఈ expenditure వల్ల ఏమైనది? Inflation పెరుగుతోంది. దానికి తోడు devaluation వచ్చింది. ధరలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం తమకు ధరలు పెరిగాయని అంటున్నారు. ధరలు పెరిగాయని Ordinary man relief విషయం ఆలోచిస్తున్నారా? ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర కార్పొరేషన్ల ఉద్యోగులు వారేనా పీడితులు కావాలసింది? Ordinary Citizens కు devaluation వల్ల వచ్చిన కష్టాలను కాని economy ని కాని సరిచేసేది ఉందా, లేదా? Devaluation అయినప్పుడే Country కూడా devalue అయిపోయింది. ఇతర దేశాలమీద ఆధారపడుతున్నాము. వారు ఇచ్చే స్థితిలేదు. మనము నాగార్జునసాగర్ ప్రారంభించాము. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరమే డబ్బు ఇచ్చి ఇస్తున్నారు. అది డెవలప్ కాదు. ఇప్పటికి 125 కోట్లు ఖర్చుచేసాము. ప్రస్తుతానికి dead capital గా ఉంది. unproductive గా ఉంది. రేపు productive అవుతుంది అనుకోండి. కాని ఇప్పుడు మన నెత్తిన భారం పెడితే inflation పెరుగక ఏమి అవుతుంది? శ్రీశైలం, పోచంపాడు అట్లాగే ఉన్నాయి. పేదరికం వస్తువులు పోయాయి; ఆగాము. క్రొత్తగూడెం కంటికి కాస్త కనిపిస్తోంది. ఈ ప్లానింగ్ అంతా కేంద్ర ప్రభుత్వం చేతులలో ఉన్నది. General system మారితే ప్లానింగ్ కేంద్ర ప్రభుత్వం చేతులలో ఉండాలి. Implementation, expenditure అన్నీ రాష్ట్ర

లకే ఉండాలి. ఈ ప్లానింగ్ cent ralised planning అవుతుంది. దానికై పోట్లాడాలి.

Mr. Chairman :—The hon. Member's time is over.

శ్రీ టి. నాగిరెడ్డి :— సర్వసాధారణంగా మీరు బెల్లు కొట్టిన తరువాత గౌ. సభ్యుడు రెండు నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది.

Mr. Chairman :—Please complete in two Minutes.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మనం యిక్కడ ప్రాజెక్టులు కడతాం అనుకుంటున్నాము. కాని మరొక సమస్య వచ్చింది. 1951 లో కృష్ణా, గోదావరి నదీజలాలకు సంబంధించి ఒక అగ్రిమెంటు జరిగింది. మైసూరు గవర్నరు అసమన్నా మని వారు చెప్పారు. కృష్ణా గోదావరి నదీతీరాలలో ఉన్న మూడు రాష్ట్రాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలే ఉన్నవి. కాని గవర్నర్లు పోట్లాడుకుంటున్నారు. నేను ప్రభుత్వానికే ఒక హెచ్చరిక చేస్తున్నాను. 1951వ సంవత్సరపు అగ్రిమెంటుమీ సవ్యంగా అమలు జరపకపోతే ప్రజలు సహించరు అందువల్ల వచ్చే పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవలసి ఉంటుంది. తరువాత retrenchment గురించి గట్టిగా చెప్పారు. Retrenchment చేయక తప్పదని చెబుతున్నారు. దీనిలో రెండు problems ఉన్నాయి. ఒకటి human problem. రెండవది social problem. నేను మొదటినుంచి మనవిచేశాను, ఇది ఒక monster గా తయారు చేస్తున్నారని. ప్లానింగు కోసమని expansion చేస్తూపోతే ఏమి జరిగింది. 10% cut అన్నారు. ఉద్యోగాలను create చేస్తున్నారు. వాటిని rationlize చేస్తారా అని అడిగాను. Retrench చేయడంవల్ల unemployment create అవుతుంది. ఇది ఒక serious circle. మొట్టమొదట శక్రటరీ డిప్యూటీ సెక్రటరీ అసిస్టెంటుశక్రటరీఅడిషనల్ శక్రటరీ అని వరుసగా వేస్తారు. ఇప్పుడు retrenchment చేస్తే వారిని rehabilitation చేయడం ఎట్లా? వారి కుటుంబాల గతి ఏమిటని positive గా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఆడిట్ రిపోర్టు లేవు అంటే యింతవరకు తేలలేదు ఏ expenditure ఎంతవుతుందో assessment చేసుకోవాలి. Estimates Committee చెప్పింది. Public Accounts Committee చెప్పింది. ఖర్చులు తగ్గడానికి అవకాశం ఉంది. Loop-holes ను plug చేస్తే expenditure తగ్గుతుంది. మంత్రులు మెంబర్లు అందరు కూడా జీతాలు తగ్గించుకొనడానికి పూనుకోవాలి. నేను నా జీతంలో 10% voluntary cut చేసి తీసుకుంటాను. Third Class T. A. తీసుకోదలుచుకున్నాను. ఇదివరకు తీసుకున్నాను. క్రొత్తగా మళ్ళీ వచ్చిన సందర్భంలో మనవి చేస్తున్నాను. మనం ఆదర్శం చూపించవలసి ఉంది. ఏవయినా తప్పు జరిగినప్పుడు ఉద్యోగస్థులను రక్షించే పద్ధతి వస్తే ఎక్కడికి పోతామో తెలియదు. పంచాయతీలలో fertilizer పంపకాన్ని కంట్రోలు చేయడానికి చేతకాలేదు. ఎందుచేతనంటే ఆఫీసర్లతో మెంబర్లు లాలూచీ అయిపోతున్నారు. బస్సు రేట్లను పెంచేశారు. మంత్రిగారు announce చేయలేదు. Act కాలేదు. Notification కి సంబంధం లేకుండా stages మార్చి వేశారు. దానికి rationale అర్థం కావటంలేదు [illegible] మైలేజి ఎంత? తిరుపతి హైదరాబాదు mileage ఎంత? Arbitrary గా ధరలు పెట్టారు. సత్తెనపల్లి నుండి గుంటూరుకి యిదివరకు యూపాయి ఉంటే యిప్పుడు

1-10 పైసలు చేశారు. గుంటూరునుంచి తెనాలికి 70 పైసలుండేది 80 పైసలుకు పెంచారు. ఈ విధముగా చేస్తే తిరుపతినుంచి గుంటూరునుంచి హైదరాబాదుకి దాదాపు distance అంతే. అక్కడ 5 పైసలు వేస్తున్నారు. Same bus కి ఎందుకు తేడాగా వేస్తున్నారంటే మాకు సర్వ అధికారం ఉంది అంటున్నారు. ఇంకా అడిగితే అవునండీ ఖర్చు ఎక్కువ అయిపోయిందని అన్నారు. Rationale లేకుండా పోయింది. ఎన్నికలు జరిగాయి ప్రజల కడగండ్లు పోతాయని ఆశించిన ప్రజల కష్టాలు తీర్చే విధానం అవలంబిస్తే ప్రజలు సంతోషిస్తారు. లేకపోతే నష్టం వస్తుంది. ముఖ్యమంత్రిగారు, మన గవర్నమెంటు రాష్ట్రానికి ఎక్కువ అధికారాలకోసం ప్రయత్నించాలి. Finances సెంట్రల్ గవర్నమెంటు చేతిలో పెట్టుకుంటే రాష్ట్రాలు ఏమి పని చేయగలుగుతాయి. శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు సేల్సుటాక్సు బాగా సంపాదించవచ్చుననుకుంటే సెంట్రలు గవర్నమెంటు సేల్సుటాక్సు తీసుకోవాలనుకుంటున్నారు. Income Tax లో మనకు రావలసిన భాగం 70%, మనకు కార్పొరేషను టాక్సు లేకుండా పోయింది. కార్పొరేషను టాక్సు డబుల్ అవుతుంది. దానిలో share మనకు వచ్చేటట్లు ప్రయత్నం చేయాలి. Centre-State relationship లో రాష్ట్రానికి రావలసిన అధికారాలు పెంచడానికి ప్రయత్నం చేయాలి. రాష్ట్రానికి finance లో భాగం హెచ్చుగా వచ్చేటట్లు federal structure లో ప్రయత్నం చేయాలి. తమరు నాకు అవకాశం యిచ్చినందుకు thanks చెప్పి ముగిస్తున్నాను.

Mr. Chairman:-- If the hon. Members do not cooperate with me in keeping the time, it is very difficult for me to proceed.

శ్రీ వి. పి. కేశవరావు (సంతనూతల పాడు): — గవర్నరుగారి ప్రసంగానికి చలపతిరావుగారు ప్రవేశపెట్టిన అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. గవర్నరు గారి ప్రసంగంలో నీటి పారుదల వ్యవసాయమునకుగాను 207 కోట్ల రూపాయలు కేటాయించినట్లుగా చెప్పారు. ఈ మొత్తాన్ని వారు చూపించారు కాని ఏ ఏ ప్రాజెక్టులు చేపట్టేది చెప్పలేదు. గవర్నరు ప్రసంగంలో రాబోయే సంవత్సరంలో ఫలానా ఫలానా పనులు చేబడుతున్నాము యింత ఖర్చవుతుందని చెప్పవలసిఉంది. మన రాష్ట్రం ముఖ్యంగా వ్యవసాయక రాష్ట్రం. కనుక ఎక్కువగా వ్యవసాయం క్రింద ఖర్చు పెట్టవలసి ఉంది. అటువంటప్పుడు ముందుగానే చిన్ననీటి వనరులకుగాను ప్రాజెక్టులకు గాను యింత ఖర్చు పెడతామని ఒక స్కీము వేసుకుని తద్వారా చెప్పవలసి ఉన్నది. మనకు పెద్ద ప్రాజెక్టు నాగార్జున సాగర్. దానికి వచ్చే నాలుగు సంవత్సరాలలోగా 50 కోట్లు వరకు కేటాయించాలని అది అయిన తరువాత మొత్తంమీద 160 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. మనం నాగార్జున సాగర్ వచ్చిన తరువాత కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి తీసుకువస్తామని ధాన్యం పండించి యితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తామని చెబుతున్నా, ఇప్పటికే మనరాష్ట్రం మనకు సరిపోయిన దానికంటె ఎక్కువ పండిస్తున్నాము, మన ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లినప్పుడల్లా అన్నదాత అన్నదాత అంటూ వారిని పొగిడి మన దగ్గర ధాన్యం తీసుకోవడం తక్కిన రాష్ట్రాలకు అలవాటయిపోయింది.

మనము మద్రాసు, కేరళకేకాదు. నెల్లూరులో పండిన సన్నబియ్యము మైసూరుకు బొంబాయికీ పంపుతున్నాము. బొంబాయి పట్టణానికి మన సన్నబియ్యమును ఎక్కువగా తీసుకొంటున్నారు. బెంగుళూరులోకూడ జనాభా ఎక్కువగా వుంది కనుక

నెల్లూరు మొలకొలకులు ఏధర అయినా పెట్టి కొనడానికి సిద్ధముగావున్నారు. మైసూరువారు మన బియ్యము కావాలని ఒకవైపు అంటూ నాగార్జునసాగర్ రెండవదశకు అడ్డుపడుతున్నారు. అది రావడానికి వీలులేదు అని చెబుతున్నారు. అటు బొంబాయివారు కూడా అదే చెబుతున్నారు. మన బియ్యము కావాలి కాని మనము పండిస్తాము అంటే అడ్డుపెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వమువారు నీటి పంపణీ విషయములో కొంత శ్రద్ధచూపించారు. ఆ పంపిణీవారి యిష్టము వచ్చినట్లు చేయనివ్వము. మా యిష్టమువచ్చినట్లే చేయనిస్తాము అని వీరిద్దరూ అడ్డు పెడుతున్నారు. వారి objections ఏమిటో పరిశీలించి కేంద్రముద్వారా రెండవదశ విషయము చూడవలసిన అవసరంవుంది.

మైనరు ఇర్రిగేషన్ క్రింద 1.75 కోట్లు రాబోయే 4 సంవత్సరాలలో ఖర్చు పెట్టడానికి స్కీము వేసుకొంటున్నాము. వెనుకపడిన ప్రాంతాలు, వర్షాలు లేనపుడు పంటలు ఏమాత్రము పండని ప్రాంతాలు కొన్నివున్నవి. ఒంగోలు తాలూకా గురించి చెప్పదలచుకొన్నాను. రాష్ట్రములో ఇతర ప్రాంతాలు ఇటువంటివి లేవనికాదు. కాని పోయిన సంవత్సరం, ఈ సంవత్సరము వర్షాభావం వల్ల పంటలు ఏమీ పండలేదు. పోగాను రైతులు ఒకటికి రెండుసార్లు, మూడుసార్లు విత్తనాలు వేసుకోవలసిన పరిస్థితి వచ్చింది సకాలములో వర్షాలు లేకపోవడంవల్ల జొన్నలుగాని, వరిగలుగాని పండలేదు ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలలో బియ్యము సరఫరా సక్రమముగా చేయలేకపోతున్నాము. అక్కడ జొన్నలు, వరిగలు పండితే బియ్యానికి ఇంత వత్తిడి వుండేదికాదు. ఆ వత్తిడి తగ్గించడానికి పండిన ఇతర ప్రాంతాల నుంచి తెచ్చుకోడానికి అవకాశము కల్పించాలి Check posts పెట్టి రేపల్లె, తెనాలి తాలూకాల నుంచి బియ్యము తెచ్చుకోడానికి వీలులేకుండా చేశారు Inter-district movement గాని, within the dist ict movement గాని లేకుండాపోయింది. వాణిజ్య పంటలు పండించే ప్రాంతాల ప్రజలు బియ్యానికి చాల అవస్థపడుతున్నారు. నెల్లూరు నుంచి బియ్యము మేము తెచ్చుకోడానికి పెర్మిషన్ ఇప్పించండి ఆ జిల్లాలో మాకు భూములున్నవి. అక్కడ నుంచి బియ్యము తెచ్చుకోడానికి పెర్మిషన్ ఇప్పించండని అక్కడున్న రైతాంగము కోరుతున్నారు లేకపోతే ప్రభుత్వమే సప్లై చేయాలని అడుగుతున్నారు గ్రామాలలో సరియైన ధరలకు ఆహార ధాన్యాలను పంపిణీ చేయాలి.

Grow more food campaign అని రెండవ ప్రపంచ యుద్ధకాలము నుంచి చెబుతున్నాము గత 2 సంవత్సరాల నుంచి వర్షాలులేవు అని ఇప్పుడే చెప్పాము. వర్షాలువున్నా, లేకపోయినా - మా తాలూకా ప్రక్కనుంచి ఉప్పినది ప్రవహిస్తూ వుంటుంది. ఆనదికి లక్ష్మీకపాలెం దగ్గర ఆనకట్ట కడితే పెళ్లూరు, వల్లూరు, వాసేపల్లి పాడు, అల్లూరు గ్రామాలలోవున్న చెరువులకు నీరు వస్తుంది. ఈ చెరువులు ఒకప్పుడు వెంకటగిరి రాజాగారి క్రిందవుండేవి. కాని మన రాష్ట్రము ఏర్పడ తరువాత ఆ చెరువులను బాగుచేయిస్తామని అనేకమంది ముఖ్యమంత్రులు చెప్పారు. ప్రకాశం పంతులుగారికి, గోపాలరెడ్డిగారికి, సంజీవయ్య, సంజీవరెడ్డి, అప్పుడు ఆర్థికమంత్రిగా వున్న బ్రహ్మానందరెడ్డిగారికి మెమోరాండములు ఇవ్వడం జరిగింది. ఆ చెఱువుల క్రింద 2 వేల ఎకరాలపైన సాగు అవడానికి అవకాశమువుంది. ఇది మైనరు ఇర్రిగేషన్

స్కీము. 4 చెఱువులు వున్నవి కనుక medium scheme గా convert చేసి, మైనరు ఇర్రిగేషన్ స్కీము క్రింద ఇవ్వడానికి వీలులేదని ఆఫీసర్సు ఒక సాకు చూపించారు. మైనరు ఇర్రిగేషన్‌కు కేంద్ర ప్రభుత్వమువారు డబ్బు ఇస్తున్నారు. ఎంత డబ్బు అయినప్పటికి మైనరు ఇర్రిగేషన్ వర్కుస్సును తీసుకుని వీలైతే ఇంకొక సంవత్సరమో extend చేసి తక్కిన గ్రామాలకుకూడ ఈ స్కీము ఉపయోగపడేటట్లు చేస్తే ఆ గ్రామాలకు మేలుచేసిన వారమవుతాము. Electricity కొరతగా వున్నందువల్ల గత సంవత్సరములో స్కీమ్సు ఎక్కువగా చేపట్టలేక పోయాము. ఒక గ్రామము మీదుగా line పోతున్నప్పటికి పైనవున్న గ్రామాలకు సప్లై ఇస్తారుకాని ఈ గ్రామాలకు ఇవ్వడంలేదు. కొన్ని గ్రామాలలో బావులు సమృద్ధిగావున్నవి. వ్యవసాయము చేయడానికి వీలుగావుంది. అటువంటి బావులకు electricity ని ఇస్తాము. అర్జీలు పెట్టుకోమని అన్నారు. ఇంతవరకు కరెంటును ఇవ్వలేదు. అటువంటి గ్రామాలకు విద్యుచ్ఛక్తి నిస్తే ఎక్కువగా పండించి, ఇతర రాష్ట్రాలకు పంపించడానికి వీలు అవుతుంది.

సాంఘిక సంక్షేమానికి ఎక్కువ ఖర్చుపెడుతున్నారు. 3వ ప్రణాళికలో ఖర్చు 90% పైన అయినదని అంటున్నారు. సాంఘిక సంక్షేమము ఒక్కరోజుతో ఆగిపోయేదికాదు రోజు రోజుకు పెరిగిపోతోందని గవర్నరు గారి ప్రసంగములోచెప్పారు. ఎడతెగకుండా సాగే కార్యక్రమము ఇది అని అంటున్నాము. సాంఘిక సంక్షేమానికి మామూలుగా షెడ్యూల్ కేస్టు, షెడ్యూల్ట్రైబ్స్ కాకుండా ఇతర కులాలవారిని కలిపారు. డబ్బు మాత్రము పెరగలేదు. Economic backwardness అని చెప్పి. ఇతర కులాలవారిని కలిపి ఆదే డబ్బును వీలైనంతవరకు అందరికి ఇవ్వాలనే ప్రయత్నము చేస్తున్నారు. గవర్నరుగారి ప్రసంగములో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలవారికి విద్యా సౌకర్యాలు ఏర్పాటుచేయడానికి రూ. 17.88 లక్షలు రూ. 8.90 లక్షలు మధ్యాహ్న భోజనానికి, బోర్డింగ్ గ్రాంట్ క్రింద 139.40 లక్షలు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. ఈ మధ్య మన ప్రభుత్వము వారిచ్చిన ఆర్డరో, లేక మంత్రిగారిచ్చిన ఆర్డరో నాకు తెలియదు కాని సబ్సిడీ యిచ్చిన ఇన్‌స్టిట్యూట్స్ అన్నింటికి గ్రాంటు ఇచ్చారు. గ్రాంట్సు 6 నెలలు యిచ్చిన తరువాత దానిని cut చేశామని అంటూ జులై నుంచి రికవరీ ఇవ్వాలని అంటున్నారు సబ్సిడీ హాస్టల్సులో విద్యార్థులున్నారు. 6 నెలల వరకు భోజనము పెట్టారు ఇప్పుడు ఆడబ్బు అంతా తిరిగి ఇవ్వాలని ప్రభుత్వము అంటున్నది ప్రభుత్వము వారు 10% retrenchment అని చెబుతున్నారు. కాని ఖర్చుపెట్టిన దానిని తిరిగి ఇవ్వాలని అనడములో అర్థములేదు ఈ విషయము ప్రభుత్వము ఆలోచించాలని. 10% retrenchment సాంఘిక సంక్షేమానికి వర్తింపచేయవద్దు అని, రోజు రోజుకు పెరిగి పోతున్న జనాభాలో హరిజనులు, వెనుక పడిన జాతులవారికి అన్ని సౌకర్యాలు కల్పించడములో ప్రభుత్వము వెనుదీయదని ఆశిస్తూ శెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ముదిలిబాల షణ్ముఖం (ఉనుకూరు):— అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగము శ్రద్ధగా చదివాను, కాని ఆ ఉపన్యాసంలో రాష్ట్రప్రజల ప్రధాన సమస్యల పరిష్కారానికి ఎట్టి సూచనలు కనిపించలేదు. ప్రణాళికలలో వ్యవసాయానికి, చిన్న పరిశ్రమల పోషణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడిందని వారి ఉపన్యాసంలో పేర్కొ-

న్నారు. కాని శ్రీకాకుళం జిల్లాలోని నాగావళి నదిపై పనసనందివాడ ప్రాజెక్టుకు 5 సంవత్సరాల క్రిందట శంకుస్థాపన జరిగి కూడా దాని నిర్మాణం గురించి వారి ప్రసంగంలో ఏమీ లేకపోవడం విచారకరం. శ్రీకాకుళము జిల్లాలో ఆహారపరిస్థితిని మెరుగుపర్చటానికి, ఆ జిల్లాను సర్‌ప్లస్ జిల్లాగా మార్చటానికి ఏనాటి నుండో ప్రజలు కోరుతున్న వంశధార గురించి కూడ పేర్కొనకపోవడం వల్ల ప్రభుత్వం ఆ జిల్లాను నిర్లక్ష్యం చేస్తున్నదన్న భావం ప్రజలలో కలుగుతున్నది. క్రొత్తగా నిర్మించిన నాగావళి కుడి కాలువకు నీరు సప్లయి కాకపోవడం వల్ల ప్రతి సంవత్సరం వందల ఎకరాల పంట పాడౌతున్నది. మా ప్రాంతంలో సాయన్న ఛానల్, చేపరాపల్లి ఛానల్, రేగిడి ఛానల్ పాలమట్టి ఛానల్ మొదలైనవి ఎన్నో వున్నాయి. వీటి నన్నిటని తగు విధంగా బాగుచేయిస్తే వేలకొలది ఎకరాలు సాగులోనికి వచ్చి అధికాహారోత్పత్తి జరగటానికి అవకాశముంది; వీటికి 50, 60 వేలు ఖర్చుపెడితే చాలును. కాని ప్రభుత్వం వేటి విషయంలోనూ శ్రద్ధ తీసుకొనకపోవడం వల్ల ఉత్పత్తి దెబ్బతింటున్నది. అంతేకాక ఒకటిన్నర కిలో అమ్మోనియాసల్ఫేటు ఎరువు సప్లయి చేసినంతమాత్రాన అధికాహారోత్పత్తి జరుగుతుందనుకోవడం నగుబాటు కావడం తప్ప మరొకటి కాదు. ఎకరానికి 50 కె.జి.లకు తగ్గకుండా సప్లయిచేయక పోతే పంట పండించడం కష్టం. కనుక ఇకనైనా, ప్రాజెక్టు ఏరియాలో ఎకరానికి 50 కె.జీ.లకు తక్కువకాకుండా ఎరువు సప్లయి చేయాలని కోరుతున్నాను. ఆహార విషయంలో రాష్ట్రం అంతటా కూడా ప్రభుత్వం అవకతవకలతో కూడిన విధానాన్నే అవలంభిస్తున్నది. ప్రభుత్వం రైతులనుండి సేకరించిన ధాన్యంలో కొంత శాతం మిల్లర్స్ దగ్గర వదలి తీసుకొంటున్నది. ఆ శాతం ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క మాదిరిగా వుంది. ప్రభుత్వమే అంతా నేరుగా కొని తరుగు ప్రాంతాలకు ఎందుకు సప్లయి చేయకూడదని అడుగుతున్నాను. రాష్ట్రంలో లక్షజనాభా కల్గిన పట్టణాలలో మాత్రమే రేషనింగ్ అమలు పరుస్తూ కొరత ప్రాంతాలకు ఆహారధాన్యాలు సప్లయి చేస్తున్నామని ప్రభుత్వం సంతృప్తి పడుతున్నది. దీనిని బట్టి అయితే శ్రీకాకుళం జిల్లాకు రేషనింగ్ అవసరంలేదు. కాని ఉత్పత్తిదారులు కాని కూలివారు అనేక మంది గ్రామాలలో, పట్టణాలలో వున్నారు. వారికి బియ్యం సప్లయి చేయించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఆహారధాన్యాలకు సంబంధించినంతవరకు రాష్ట్రం అంతా ఒకే మండలంగా చేయబడిందని చెబుతూ శ్రీకాకుళం జిల్లాలో పాలకొండ, శ్రీకాకుళం, మానాపురంలను తనిఖీ కేంద్రాలుగా పెట్టి జిల్లాలో స్వేచ్ఛా రవాణాను అరికట్టి అధికధరలను, లంచగొండితనాన్ని ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రం అంతటా స్వేచ్ఛారవాణాకు ఎట్టి ఆటంకమూ లేకుండా చేయాలని కోరుతున్నాను. ధరలను అదుపులో పెట్టడానికి హైదరాబాదులో సూపర్‌బజారు పెట్టినంతమాత్రాన లేక విశాఖ పట్టణంలోనూ, సికింద్రాబాదులోనూ నెలకొల్పినంతమాత్రాన రాష్ట్రంలోని సామాన్య ప్రజల అవసరాల్లు తీరతాయని భావించడం పొరబాటని మనవిచేస్తున్నాను. అదనపు భూమిశిస్తు చట్టం రాజ్యాంగచట్టంలోని 14 (19) (ఎఫ్) (1) అనుచ్ఛేదాలకు భిన్నంగా వున్నాయనే కారణంతో హైకోర్టు కొట్టివేసిన దానిని ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలు చేయగా ఆ అప్పీలును సుప్రీంకోర్టు కొట్టివేసింది. 1960 సెటిల్ మెంట్ విధానం ప్రకారం పల్లపు భూములు మూడు రకాలుగా వున్నాయి. సుప్రీంకోర్టు చెల్లదని నిర్ణయించిన ఈ అదనపు భూమిశిస్తు చట్టంలో రెండు రకాలైన పల్లపు

భూములకు మాత్రమే ప్రభుత్వం రేట్లు నిర్ణయించింది. మన భూములు మూడు రకాలుగా వుంటే శిస్తువిధానం మాత్రం రెండు రకాలైన భూములకే వేసి కాంపౌండ్ డబుల్ క్రాప్స్ అనే పల్లపు భూములకు శిస్తువేయటం లేదు. అది ఈ నాటికి గుర్తించకపోవడం దురదృష్టకరం. చట్టంలో ఎంతో న్యాయం చేశామని ప్రభుత్వం అంటున్నది.

The House then adjourned till Half past Eight of the clock. on Sunday, the 26th March, 1967.